ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 23, పేజీలు : 10+4 వెల : 6.50

ఉక్రెయిన్, రష్యా యుద్ధం ముగింపులో భారత్ సాయం కోరిన ఫ్రాన్స్ 5లో
కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే: ఖర్గే

ఢిల్లీ మేయర్ పీఠం
# 'ఆప్'దే
## 34 ఓట్ల మెజార్టీతో షెల్లీ ఓబెరాయ్ ఎన్నిక



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశ రాజధాని ఢిల్లీలో హోరా హోరీగా జరిగిన మేయర్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన షెల్లీ ఒబెరాయ్ బిజెపి అభ్యర్థి రేఖాగుప్తాపై 34 ఓట్ల తేడాతో గెలుపొందారు. షెల్లీ ఒబెరాయ్‌కు 150 ఓట్లు రాగా రేఖాగుప్తాకు 116 ఓట్లు వచ్చాయి. దీంతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆప్ శ్రేణులు సంబరాల్లో మునిగితేలాయి. కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించిన ఈ ఎన్నికల్లో కొత్త మేయర్‌గా ఎన్నికైన షెల్లీ ఒబెరాయ్‌కు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా అభినందనలు తెలిపారు. ప్రజలు గెలిచారు. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్‌ను గెలిచింపిన కార్యకర్తలు, ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆప్ తొలి మేయర్ షెల్లీ ఒబెరాయ్‌కు హృదయ పూర్వ అభినందనలు అని ట్వీట్ చేశారు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ ఘన విజయం సాధించిందిన విషయం తెలిసిందే. మొత్తం 250 వార్డుల్లో మెజార్టిమార్క్‌దాటి ఏకంగా134 స్థానాలు కైవసం చేసుకుంది. మెజారిటీ ప్రకారం మేయర్ పదవి ఆప్‌కే దక్కే అవకాశాఉలు ఉంటాయి. కానీ, లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్లతో ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి దారి తీసింది. అయితే దీన్ని ఆప్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ క్రమంలోనే ఆప్, బిజెపిమధ్య వాగ్వాదం జరిగి ఈ ఎన్నిక ప్రక్రియ మూడుసార్లు వాయిదా పడింది. దీంతో మేయర్ ఎన్నికను బిజెపి అడ్డుకుంటోందని ఆరోపిస్తూ ఆప్ మేయర్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికలో నామినేటెడ్ సభ్యులు ఓటు వేయరాదని తేల్చి చెప్పింది. అంతేగాక ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశానికి 24 గంటల్లో నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. దీంతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం బుధవారం నిర్వహించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతించడంతో తొలి సమావేశంలోనే మేయర్ ఎన్నిక నిర్వహించగా ఆప్ విజయం సాధించడంతో 15 ఏళ్లతర్వాత తొలిసారిబిజెపినుంచి మేయర్ పీఠం చేజారినట్లయింది.

# లాయర్ల సంక్షేమానికి 100 కోట్లతో నిధి
## బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ
## మూడున్నరేళ్లలో 4248 మందికి లబ్ధి
## లా నేస్తం కార్యక్రమంలో సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాద వృత్తి అత్యంత భాద్యతగా,అంకిత భావంతో నిర్వర్తించ వలసిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. న్యాయవాదుల సంక్షేమం కోసం మరో గొప్ప అడుగు ముందుకు వేసి, రూ.100కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసామన్నారు. న్యాయవాద వృత్తి ఎంచుకుని, మన రాజ్యాంగాన్ని, చట్టాన్ని అధ్యయనంచేసి లాయర్స్‌గా స్థిరపడటానికి ముందుకు వచ్చిన యువతీ,యువకులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. న్యాయవాద వృత్తిని ఎంచుకున్న పేదవర్గాలకు చెందిన యువతకు "లా నేస్తం" పథకం ద్వారా ప్రభుత్వం వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. చట్టాన్ని చదువుకుని న్యాయవాదులుగా స్థిరపడడానికి సిద్ధమైన యువతకు మూడు సంవత్సరాలు ఈ పథకం ఆసరాగా ఉంటుందన్నారు.

తనపాదయాత్రలో చాలాసందర్భాల్లో యువన్యాయవాదులు తమ ఇబ్బందులు తన దృష్టికి తీసుకుని వచ్చారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,011 మందిఅర్హులైన జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో 'లా నేస్తం' నాలుగువవిడత కార్యక్రమంలో భాగంగా రూ.1,00,55,000లను క్యాంపు కార్యాలయంలో కంప్యూటర్‌బటన్ నొక్కి జమ చేసారు. ఇందుకు సంబంధించిన భారీ మొత్తానికి సంబంధించి నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల మంత్రులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు, లబ్ధిదారులతో మాట్లాడుతూ దేవుడి దయతో మంచి కార్యక్రమాన్ని గత మూడు సంవత్సరాలుగా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా న్యాయవాదులకు తోడుగా ప్రభుత్వం ఉందన్న సంకేతాన్ని గట్టిగా చెప్పడం కోసం తానీ రోజున లానేస్తంలో పాలు పంచుకుంటున్నా అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటి వరకు 4,248 మంది లాయర్లుకు లబ్ధి కల్పించామన్నారు. వారిని ప్రతి నెలా ఆదుకున్నామన్నారు. రూ.35.40 కోట్లు సహాయంగా అందించామన్నారు. ఇప్పటికి 2011 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులు ఈ పథకంలో కొనసాగుతున్నారన్నారు. వీరికి ఇవాళ దాదాపు రూ.1కోటికి పైగా జమ చేస్తున్నామన్నారు. వీళ్ల మీద మరింత దృష్టి పెట్టడంతో పాటుగా ప్రభుత్వం తోడుగా ఉందన్న భావన వారిలో రావాలన్న ఉద్దేశంతో ఈ పథకంలో కొన్ని మార్పులు తీసుకుని వచ్చామన్నారు. ఆరునెలలకు ఒక సారి, సంవత్సరానికి రెండు సార్లుగా ఇచ్చేటట్లుగా లా నేస్తం సహాయం అందిస్తున్నామన్నారు. ఒకే సారి పెద్ద మొత్తం ఇస్తే వాళ్ళ అవసరాలకు కుడా ఉపయోగపడుతుందన్నారు. ఆ ఉద్దేశంతోనే ఈ ఆలోచనల్లో మార్పు తీసుకుని వచ్చామన్నారు.

లా నేస్తం ద్వారా వాళ్లకాళ్ల మీద వాళ్లు నిలబడే ఒక గొప్ప వ్యవస్థ అన్నారు. వీళ్లు బాగా ఉండి, మంచి న్యాయవాదులుగా స్థిర పడితే లాయర్ వృతిలో వీళ్లకు మంచి జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేసిన ఈ మంచి ద్వారా వాళ్ల మనస్సుల్లో ఒక స్థానం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం తోడుగా నిలబడ్డంవల్ల డబ్బులేని పేదవాడికి సహాయం చేయగలుగుతారనే విశ్వాసం ఉందన్నారు. ప్రభుత్వం కుడా మనకి ఈ మాదిరిగానే తోడుగా నిలబడిందికదా, మనంకుడా అలా పేద వాడికి సాయం చేయాలన్న తలంపు మన ≫2




నూతన గవర్నర్ అబ్దుల్ నసీర్‌కు స్వాగతం చెబుతున్న సిఎం జగన్

## కొత్త గవర్నర్ నసీర్‌కు సాదరస్వాగతం
### రాజ్‌భవన్‌కు చేరుకున్న గవర్నర్ దంపతులు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నసీర్‌కు విజయవాడ విమానాశ్రయంలో బుధవారం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఘన స్వాగతం పలికారు. సంప్రదాయక రీతిలో గవర్నర్‌గా నూతనంగా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు ప్రభుత్వ సంప్రదాయక పద్ధతుల్లో స్వాగతం లభించింది. పోలీసులు గౌరవవందనం చేసారు. గవర్నర్‌గా నూతనంగా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నశీర్ రాకపట్ల సిఎం జగన్ అమితానందాన్ని వ్యక్తం చేసారు. విమానం దిగినవెంటనే గవర్నర్‌గా నూతనంగా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు శాలువాకప్పి సిఎం జగన్ రాష్ట్రా ≫2

# కొండెక్కుతున్న దివ్యదర్శనం?
## లాక్‌డౌన్ తరువాత టోకెన్ల ఊసేలేదు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రియ భక్తులు సమర్పించే మొక్కుబడుల్లో నిలువుదోపిడీ తరువాత కాలినడకన వచ్చే భక్తులపై మెండైన ఆశీస్సులుంటాయనేది పూర్వకాలంనుంచి భక్తుల విశ్వాసం. అదే విశ్వాసంతో దేశవిదేశాలనుండి భక్తులు ప్రతిరోజూ తమ కోర్కెలు ఫలించాయనో, తమకు కలిగిన కష్టాలనుంచి గట్టెక్కించాడనో, ఈతి బాధల నుంచి విముక్తికలిగిందనే మొక్కుబడుల్లో ఆపదమొక్కులవాడుకి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్న వేలాదిమంది భక్తులు నేటికీ యధావిధిగా వస్తున్నారు. వీరికోసం ప్రత్యేకంగా కొండకు చేరుకున్న రెండు మూడు గంటల్లోపే కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం జరిగేలా దశాబ్ధకాలం క్రిందట 'దివ్య దర్శనం' పేరుతో మెట్ల మార్గంలో కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేక టోకెన్లు జారీచేశారు. అప్పటి పాలకమండలి ఛైర్మన్ కనుమూరి బాపిరాజు, టిటిడి అధికారులు దివ్య దర్శనం టోకెన్లను ప్రారంభించారు. తిరుపతి అలిపిరినుంచి కాలినడకన గాలిగోపురం మెట్ల మార్గంలో వచ్చే భక్తులతో బాటు చంద్రగిరి శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్లు మార్గంలో నడకదారి భక్తులకు ఈ టోకెన్లు జారీచేసేవారు. దాదాపు 9కిలోమీటర్లు దూరం ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో గాలిగోపురంవద్ద, 2కిలోమీటర్లు దూరం ఉన్న శ్రీవారిమెట్ల మార్గంలో 1300 మెట్లవద్ద ఈ దివ్యదర్శనం ఉచిత టోకెన్లు జారీచేసేవారు. ఈ టోకెన్లు అందుకున్న భక్తులకు ఒక ఉచిత లడ్డూతో బాటు సబ్సిడీ క్రింద 20 రూపాయలకు 2 లడ్డూలు, 70 రూపాయలు 4లడ్డూలు అందుకునే వెసలుబాటు ఉండేది. దీనివల్ల మొక్కు బడుల్లో భాగంగా నడచివచ్చే భక్తులేగాక అధికశాతంమంది భక్తులు ఉచిత లడ్డూతోబాటు సబ్సిడీ లడ్డూలకోసమే కొండపైకి వస్తున్నట్లు అప్పట్లో టిటిడి వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి.

అయితే భక్తులు మాత్రం టిటిడి వాదనలు, ఆరోపణలను తోసిపుచ్చేవారు. సరాసరి 20వేల మందికి తగ్గకుండా రోజు వారీగా భక్తులు రెండు మార్గాల్లో కాలినడకన మెట్లమార్గంలో తిరుమలకు చేరుకునేవారు. ఈ విధానంలో వేకువ జామున 4గంటల నుంచి అర్ధరాత్రి వరకు భక్తులు 20వేలమందికిపైగానే చేరుకునేవారని టిటిడి వర్గాల గణాంకాలు. వారాంతంలో నడక మార్గాల్లో భక్తుల రద్దీ పెరిగినా టోకెన్లు లేకున్నా కొండకు చేరుకుని దాదాపు పదిగంటల వరకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో వేచిఉండి ఇష్టదైవమ్ దర్శనం చేసుకుని వెళ్లేవారు.

**లాక్‌డౌన్‌తో 'దివ్యదర్శనానికి"మంగళం!**

2019వ సంవత్సరం ఆఖరులో కోవిడ్19 లాక్‌డౌన్‌తో దాదాపు నాలుగు నెలలపైగా అన్ని రకాల దర్శనాలను టిటిడి రద్దుచేసి, భక్తులను తిరుమలకు నిలుపుదలచేశారు. ఆ తరువాత మెట్లమార్గంలో పూర్తిగా 2021 వరకు భక్తులను అనుమతించలేదు. మూడేళ్ల క్రిందటే మెల్లగా పరిస్థితులు అనుకూలించినా దివ్యదర్శనం టోకెన్లు జారీ నిలుపు ≫2

## పట్టాభి సహా అందరినీ రాజమండ్రి జైలుకు
# తరలింపు

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** గన్నవరం టిడిపి కార్యాలయంపై వంశీ అనుచరులు దాడులు చేసిన ఘటనలో పోలీసులు అరెస్ట్ చేసిన టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభికి గన్నవరం కోర్టు 14రోజుల రిమాండ్ విధించింది. గన్నవరం సిఐ కనకరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టాభితోపాటు మరో 10మందిపై హత్యాయత్నం, పోలీసుల విధులను అడ్డుకోవటం, కులం పేరుతో దూషించటం తదితర సెక్షన్‌ల ప్రకారం గన్నవరం పోలీసులు కేసులు నమోదు చేసారు. ఈ11మందిని మంగళవారం సాయంత్రం గన్నవరం జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ప్రవేశపెట్టగా పట్టాభి తనను పోలీసులు కొట్టారని న్యాయమూర్తికి ఫిర్యాదు చేసారు. దీంతో నిందితులందరికి 14రోజుల రిమాండ్ విధించిన న్యాయమూర్తి పట్టాభికి వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టుతోపాటు కోర్టులో ప్రవేశపెట్టాలని ఆదేశించారు. దీంతో బుధవారం ఉదయం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో పట్టాభికి వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యపరీక్షల నివేదికలతోపాటు ఆయనను కోర్టులో ప్రవేశపెట్టారు. పట్టాభి వంటిపై గాయాలు లేవని, కేవలం మణికట్టు వద్ద వాపు మాత్రమే ఉందని వైద్యులు నివేదిక ఇవ్వటంతో న్యాయమూర్తి ఆయనను రిమండ్‌కు తరలించాలని ఆదేశించారు. దీంతో గన్నవరం సబ్‌జైల్‌కు తరలించారు. గన్నవరం సబ్‌జైల్‌లో ఉంటే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని భావించిన పోలీసులు ఇదే విషయాన్ని న్యాయమూర్తికివివరించి రాజమండ్రి కేంద్ర కారాగారానికి తరలించేందుకు అనుమతించాలని కోరారు. పోలీసులు విజ్ఞప్తిపై నిందితులకు రాజమండ్రి సెంట్రల్‌జైల్‌కు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈమేరకు బుధవారం సాయంత్రం మొత్తం 11మంది నిందితులను ప్రత్యేక వాహనంలో రాజమండ్రి తరలించారు.

**టిడిపి కార్యాలయంపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : మాజీ యంపి కొనకళ్ల డిమాండ్**

టిడిపి కార్యాలయంపై దాడులకు పాల్పడిన వంశీ అనుచరులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు టిడిపి నాయకులు బుధవారం సాయంత్రం గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేసారు. టిడిపి కార్యాలయంపై విధ్వంసానికి పాల్పడిన వంశీ అనుచరుల పేర్లతో సహా మొత్తం 5 ఫిర్యాదులు చేసారు. వీటిని బుధవారం రాత్రి బందరు మాజీ యంపి ≫2



బుధవారం పాపానాయుడు పేట సభలో మీసం తిప్పుతున్న లోకేష్

# మీసం తిప్పిన లోకేష్
## పాదయాత్రపై రాళ్లురువ్వడంతో ఆగ్రహం

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులుగా సాఫీగా సాగిన నారాలోకేష్ పాదయాత్రలో బుధవారం సాయంత్రం మర్రిమంద పంచాయతీ సమీపంలో ఉద్రిక్తతకు దారి తీసింది. ఆయన పాదయాత్రను అడ్డుకోవటానికి ప్రయత్నం జరిగింది. దాంతో ఆగ్రహావేశుడైన నారాలోకేష్, మీసం రువ్వుతూ, తోడకొడుతూ 'నేనూ రాయలసీమ బిడ్డనే, రండి ఎంత మంది వస్తారో రండి తేల్చుకుందాం. అన్నింటికి సిద్ధపడే పాదయాత్ర చేస్తున్నాను. పిరికి పందలుగా వ్యవహారించటం కాదు. రోషం పౌరుషం ఉంటే బాహాబాహికి నేను సిద్ధం మీకు రోషంపౌరుషం ఉంటే రండి తెల్చుకుందామని ఛాలెంజ్ విసిరారు. అయితే ఆకతాయిల ఆగడాలను పసికట్టిన 'యువదళం'కార్యకర్తలు సమర్థవంతంగా ఆకతాయిల ఆగడాలను ఎదుర్కొన్నారు. లోకేష్ స్టూల్ ఎక్కితే కేసు, తమపై దాడికి వైఎస్సార్సీ కిరాయి గుండాలు దాడి చేయటానికి సిద్ధపడితే పోలీసులు మద్దతు ఇస్తున్నారు. డివైయస్‌పి పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సాండ్ బాక్స్ నటసౌరభౌమ నటరత్న అందించారు. అగదు. మైకు ఇవ్వటానికి సిఎం భయపడుతున్నాడు. ఎంత పిరికి వాడో చూడండి. రాయలసీమ బిడ్డఅయితే ఎంత మాట్లాడుతావో మాట్లాడు సమాధానం చెబుతాను అనాలి. ఈ నియోజకవర్గ బడాచోర్ కథ తెల్చుతాను. చట్టాలు కొంత మంది చుట్టాలుగా మారుతున్నాయి. లోకేష్ స్టూల్ ఎక్కితే కేసు, కానీ ఈ నియోజక ≫2

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మరో భారతీయుడు
# వివేక్ రామస్వామి



**వాషింగ్టన్, ఫిబ్రవరి22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ సంతతికి చెందిన మరో వ్యక్తి పోటీకి సై అంటున్నారు. భారత సంతతికి చెందిన రిపబ్లిక్ నేత, ప్రముఖ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రామస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో తన పోటీ గురించి అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే భారత సంతతి మహిళ, రిపబ్లికన్ పార్టీ నిక్కీ హేలీ ఎన్నికల్లో పోటీపై తన మనసులో మాటను బయటపెట్టారు. ఆమె తర్వాత ఈ ప్రకటన చేసిన రెండో భారత సంతతి నేత వివేక్. అమెరికా ఆదర్శాలను పునరుద్ధరించేందుకు అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ ప్రకటన చేయడం పట్ల గర్వంగా ఉంది. ఇది కేవలం రాజకీయ ప్రచారం మాత్రమే కాదు. తర్వాతి తరం అమెరికన్లకు కొత్త కలలను సృష్టించేందుకు చేస్తున్న సాంస్కృతిక ఉద్యమం. నేను అమెరికాకు మొదటి స్థానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. అయితే అంతకంటే ముందు అమెరికా అంటే ఏమిటో తిరిగి తెలుసుకోవాలి. అలాగే చైనా నుంచి ఎదురవుతోన్న ముప్పును ఎదుర్కొనడంతో పాటు ఆ దేశంపై ఆధారపడటాన్ని తగ్గిస్తాను అని వెల్లడించారు. మనం జాతీయ గుర్తింపు సంక్షోభం మధ్యలో ఉన్నాం. ఇక్కడ మనం చాలా కాలంనుంచి విభేదాలతో గడుపుతున్నాం. 250 సంవత్సరాల కిందట సాధారణ ఆదర్శాలకు కట్టుబడి ఉన్న అమెరికన్ల సిద్ధాంతాలను, మార్గాలను మరచిపోయాం. జాతివివక్షత దేశానికే ముప్పు. నేను ఈ దేశంలో ఆ ఆదర్శాలను పునరుద్ధరించడానికి అమెరికా అధ్యక్ష పదవికి పోటీ ≫2

## ఢిల్లీ, చెన్నై, యుపి, నేపాల్‌లలో భూప్రకంపనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలోని పలు చోట్ల భూప్రకంపనలు ఆందోళన కలిగిస్తున్నాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీతోపాటు చెన్నై, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, నేపాల్‌లలో భూకంపం సంభవించింది. ఢిల్లీలో సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.4గా నమోదైంది. హరిద్వార్‌లో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. చెన్నైలోనూ భూప్రకంపనలు సంభవించాయి. మౌంట్ రోడ్, వైట్స్ రోడ్‌లో భూమి కంపించింది. దీంతో భయభ్రాంతులకు గురైన జనాలు పరుగులు పెట్టారు. మరోవైపు నేపాల్‌లోని బజూరాలో 5.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భూప్రకంపనలు ఏర్పడినట్లు అక్కడి అధికారులు తెలిపారు. అయితే ఈ భూకంపాల కారణంగా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని సమాచారం. కాగా టర్కీ, సిరియాలో ఇటీవల సంభ వించిన భూకంపం సృష్టించిన విలయం ప్రపంచవ్యాప్తంగా ≫2



## విజయసాయి రెడ్డికి సన్సద్ రత్న అవార్డు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత సారధ్యం వహిస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్‌కమిటీ (రవాణా), పర్యాటకం, సాంస్కృతిక వ్యవహారాలు)కు ప్రతిష్టాత్మక సన్సద్ రత్న (పార్లమెంట్‌రత్న)- 2023 అవార్డు విజయసాయిరెడ్డికి వరించింది. సన్సద్ అవార్డుకు ఎంపికైన వారిలో 8 మంది లోక్‌సభ సభ్యులు, 5 మంది రాజ్యసభ సభ్యులు, 2 పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు, ఒక లైఫ్ టైం అవార్డు గ్రహీత ఉన్నారు. ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అవార్డును ఎంపికైన సహచర పార్లమెంటేరియన్లకు అభినందనలు తెలుపుతూ బుధవారం ప్రకటనలు విడుదల చేశారు. ఎంపికైన సభ్యులు, కమిటీలు పార్లమెంట్ ప్రొసీడింగ్స్ మరింత అర్థవంతంగా, సుజావుగా సాగేలా సహకరిస్తారని భావిస్తున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డికి ప్రతిష్టాత్మక సన్సద్ రత్న అవార్డు రావడం పట్ల ప్రధాని మోదీకి విజయసాయిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



లా నేస్తం నిధులకు సంబంధించి భారీ నకలు చెక్కు ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# లాయర్ల సంక్షేమానికి 100 కోట్లతో నిధి

≫ స్సులో రావాలన్నదే తమ ఆరాటమన్నారు.చదువు పూర్తి చేసుకుని న్యాయవాద వృత్తిలోకి వచ్చిన తరువాత తొలి మూడు సంవత్సరాలు,వారు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తోడుగా ఉందనే భరోసా ఇవ్వడం కోసం లానేస్తం అనే పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఇది వాళ్ల వృత్తిలో ఊతమివ్వడంతో పాటు స్థిరపడడానికి కూడా సహకరిస్తోందన్నారు.కోవిడ్ సమయంలో కూడా కార్పస్ ఫండ్ అందుబాటులో ఉన్న సందర్భంలో దాదాపు రూ.25 కోట్ల మేరకు మంచి చేయగలిగామన్నారు.ఇందులో అడ్వొకేట్ జనరల్ ఆధ్వర్యంలో లా సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ సభ్యులుగా ఉంటూ అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్టీని నిర్వహిస్తున్నామన్నారు. దీని కోసం లా సెక్రటరీకి నేరుగా దరఖాస్తు చేసుకోవడంతో పాటు ఆన్‌లైన్ లా సెక్రటరీ మెయిల్ ఐడికి కూడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆన్లైన్‌లో ఎస్‌ఏ.ఎల్ఎడబ్ల్యు ఎటదా రేట్ ఆఫ్ఏపి..జీఓవి.ఇఎన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అదే విధంగా లా నేస్తం పథకానికి ఎవ్వరైతే దరఖాస్తు చేసుకోవాలను కుంటున్నారో,దానికి కోసం కూడా పారదర్శకంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. పేదవాడి పట్ల యువ న్యాయవాదులు అంకిత భావం చూపాలన్నారు.

## వివేకా రాజకీయాలు అవినాష్, భాస్కర్‌రెడ్డిలకు నచ్చలేదు

### సునీల్ ఇతర నిందితులతో కలిసి వివేకాను హత్య చేశాడు

### బెయిల్ పిటీషన్‌పై హైకోర్టులో కౌంటరు దాఖలు చేసిన సిబిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి22:** వివేకా హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్ బెయిల్ పిటీషన్‌పై సిబిఐ తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. వివేకాను సునీల్ యాదవ్ ఇతర నిందితులతో కలిసి హత్య చేశాడని, హత్య జరిగిన రాత్రి సునీల్,వైఎస్ అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఇంటికి వెళ్లాడని సిబిఐ పేర్కొంది. అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్ రెడ్డితో వివేకాకు రాజకీయ వైరుధ్యం పెరిగిందన్న సిబిఐ.... ఎంపీటికెట్ అవినాష్‌కుబదులుగా తనకు ఇవ్వాలని వివేకాకోరుకున్నారని వివరించింది. ఎంపీ టిక్కెట్ షర్మిల లేదా విజయమ్మ లేదా తనకివ్వాలని వివేకా కోరినట్లు సిబిఐ వెల్లడించింది. వివేకా రాజకీయ వ్యూహాలు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డికి నచ్చలేదని... శవిశంకర్‌రెడ్డితో కలిసి అవినాష్, భాస్కర్‌రెడ్డి కుట్రపన్నినట్లు కనిపిస్తోందని దర్యాప్తులో సిబిఐ తేల్చింది. వివేకా రాజకీయ ప్రణాళికలు అవినాష్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డికి నచ్చలేదని ప్రస్తావించిన సిబిఐ... సాక్ష్యాల ప్రకారం శివశంకర్ రెడ్డితో కలిసి అవినాశ్, భాస్కర్ కుట్ర పన్నినట్లు కనిపిస్తోందని పేర్కొంది. ఐదుగురితో కలిసి అవినాష్‌రెడ్డి హత్యా స్థలానికి వెళ్లారన్న సిబిఐ... వివేకా గుండెపోటుతో మరణించినట్లు అవినాష్‌రెడ్డి స్థానిక సిఐకి సమాచారం ఇచ్చారని తెలిపింది. అవినాష్‌రెడ్డి 9000266234కు ఫోన్‌చేసి కాసేపు మాట్లాడినట్లు తేల్చింది.అవినాష్‌రెడ్డి ఉద్దేశ పూర్వకంగా వివేకాను హత్యను దాచిపెట్టేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోందని సిబిఐ పేర్కొంది. కుట్రలో భాగంగానే గుండె,రక్తవిరేచనాల కథ అల్లినట్లు కనిపిస్తోందని పేర్కొంది. నిందితులు వివేకా హత్య జరిగిన స్థలాన్ని శుభ్రం చేశారన్న సిబిఐ, వివేకా శరీరంపై గాయాలు కనిపించకుండా బ్యాండేజ్ కట్టారని కోర్టుకు సమర్పించిన కౌంటర్‌లో సిబిఐ పేర్కొంది. తేల్చింది.

## తరలింపు

≫ కొనకళ్ల నారాయణ, టిడిపి నాయకులు కె.హెచ్.కోటేశ్వరరావు, కోనేరు పెద్దబాబు తదితరులు గన్నవరం స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదులు అందించారు. ఈసందర్భంగా కొనకళ్ల మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే గన్నవరంలో ఇటువంటి అరాచకాలు చూడటం ఇదే తొలిసారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజకీయ విమర్శలకు సమాధాలు చెప్పలేక ఈవిధంగా వ్యక్తిగత ఆరోపణలు, పార్టీ కార్యాలయాలపై దాడులకు వై.కాంగ్రెస్ నేతలు పాల్పడుతుండటం దారుణమన్నారు. ఈఘటనల్లో పాల్గొన్నవారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. టిడిపి నాయకుల ఫిర్యాదులు తీసుకునేందుకు పోలీసులు తటపటాయించారు. దాదాపు గంటసేపు నాయకులను వేచి చూసిన తరువాత ఫిర్యాదులు తీసుకున్నారు. ఈసందర్భంగా గన్నవరం టౌన్ ఎస్ఐ శ్రీనివాస రావు టిడిపి నాయకులపట్ల దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా పోలీసు స్టేషన్ ఆవరణలో టిడిపి నాయకులను ఫోటోలు తీస్తున్న ఓ దినపత్రిక విలేఖరి ఫోన్‌ను ఎస్ఐ శ్రీనివాస్ లాక్కున్నారు. స్టేషన్‌లోకి రావాలంటేనే తన అనుమతి తీసుకోవాలని, అలాంటిది ఇక్కడ ఫోటోలు తీస్తారాఅంటూ గదమాయించారు. పలువురు పాత్రికేయులుసైతం స్టేషన్ బయట ఉండాలంటూ హుంకరించారు. దీంతో పాత్రికేయులు అందోళన చేసేందుకు సిద్ధం కాగా విషయం తెలుసుకున్న సిఐ నరసింహమూర్తి ఫోన్‌లో పాత్రికేయులకు సర్ది చెప్పి లాక్కున్న ఫోన్‌ను తిరిగి ఇప్పించారు.

## మీసం తిప్పిన లోకేష్

≫ వర్గ బడా చోర్ ఇసుకను యంత్రాలతో తరలిస్తున్నారు. మా పార్టీ కార్యాలయంపై దాడి చేస్తే కానీ నో కేస్ అని వ్యాఖ్యానించారు. మాపై దాడి చేసిన వారిని ఊరికే వదలిపెడతానా? అధికారంలోకి వచ్చాక వారిని కటే డ్రాయర్లపై ఊరేగిస్తానని హెచ్చరించారు.

**మద్రిమండ వద్ద రాళ్లు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులుగా తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామాల్లో జనం జేజేలు పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఆయన ఏర్పేడు మండలంలోని పలు గ్రామాల్లో పాదయాత్ర సాగింది. అయితే సాయంత్రం మరో వర్గంతో సమావేశం అయి విడిదికి చేరుకోవాల్సి ఉండగా మద్రిమండ పంచాయితీ వద్దకు సర్పంచ్ కుమారుడు రాళ్ళు కుప్ప వేసుకుని కొందరుయువకులతో పాటూలు వద్ద కూర్చొన్నారు. యువదళం పాదయాత్ర అక్కడకు రాగానే వారు రాళ్ళు రువ్వటానికి సమాయత్తమై ఓ రాయి విసిరినట్లు చెర్పించుకుంటున్నారు. నారాలోకేష్ గోబ్యాక్ అంటూ రాసి విసిరారు.అయితే వారిని సూళ్లలో పెట్టి తలుపులు బిగించారు. దాంతో ఆగ్రహావేశపడిన లోకేష్ తాను రాయలసీమ బిడ్డనని సవాల్ విసురుతూ మీసం తిప్పారు. తొడ కొట్టారు.ఐయతకు రండి తేల్చుకుందామని ఛాలెంజ్ విసిరి కార్యకర్తల్లో జోష్ పెంచారు. దాడులకు పాల్పడిన వారెవరో వారికి మద్దతు ఇస్తున్న పోలీసు అధికారులు బయటకు రండి ఇక్కడే ఉంటానని లోకేష్ సవాలు విసిరారు.దాంతో కొంత సేపు ఉద్రిక్తత పరిస్థితి చోటు చేసుకుంది. అక్కడే ఉన్న పోలీసు అధికారికి సవాల్ విసురుతూ నేను చట్టాన్ని ఉల్లంఘించాననుకుంటే కేసు పెట్టుకో నన్ను మాట్లాడవద్దటానికి నువ్వెవరు డివైయస్‌పి అంటూ నిలదీశారు.పోలీసులు అధికార పార్టీ నాయకులకు మాట విని తెలుగుదేశం కార్యకర్తలపై నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తే రాబోయేది మా ప్రభుత్వం తరువాత పని చేయాలనే అంశాన్ని మరచిపోవద్దని హెచ్చరించారు.

## భూప్రకంపనలు

≫ కలకలం రేపింది. 40వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోగా మరెంతో మంది క్షతగాత్రులయ్యారు. టర్కీ, సిరియా తరహాలోనే భారత్‌లో భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎన్‌జిఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ డా.పూర్ణ చంద్రరావు హెచ్చరించిన విషయం విదితమే. భూమి పొరలలోఉండేప్లేట్లు నిరంతరంకదులుతూ ఉంటాయి. ఈ క్రమంలో భారత్ భూభాగంలో కింద దాగి ఉన్న ప్లేట్ ప్రతియేడాది ఐదు సెంటీమీటర్లవేగంతో కదులుతోంది. దీంతో హిమాలయాలపై ఒత్తిడిపెరిగి హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో త్వరలో భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.



నామినేషన్ అందిస్తున్న మురళి

# నామినేషన్ దాఖలు చేసిన మేరుగ మురళి

**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వైసిపి అభ్యర్థి మేరుగ మురళి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి,తిరుపతి ఎంపీ గురుమూర్తి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి నెల్లూరు లోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన మేరుగ మురళి రిటర్నింగ్ అధికారి అయిన జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కు మూడు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మేరుగ మురళి విజయం లాంఛనమేనన్నారు.

## సాదరస్వాగతం

≫ నికి అప్పగించారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆయనను సంప్రదాయక పద్ధతిలో ఆలింగనం చేసుకున్నారు. అక్కడి నుంచి గవర్నర్ దంపతులురాజ్‌భవన్‌కు చేరుకున్నారు. రాజ్‌భవన్ దర్బారులో సిఎం జగన్, జస్టిస్ అబ్దుల్ నజీర్ మార్గనిర్దేశనం, సమన్వయంలో రాష్ట్రం మరింత అభివృద్ధిని సాధిస్తుందనే ఆకాంక్షను వ్యక్తం చేసారు.జస్టిస్ అబ్దుల్ నజీర్ శుక్రవారం అధికార లాంఛనాలతో పదవి బాధ్యతలను స్వీకరిస్తారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించే అవకాశాలున్నాయి.జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతంపలికినవారిలో మంత్రులు. ప్రజాప్రతినిధులు, పలువురు అధికార,అనాధికారిక ప్రముఖులు పాల్గొన్నారు.



గవర్నర్‌బిశ్వభూషణ్ హరిచందన్‌కు వీడ్కోలు పలుకుతున్న సిఎం జగన్

# గవర్నర్ బిశ్వభూషణ్‌కు ఘనంగా వీడ్కోలు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్‌గాపనిచేసి బదిలీపై ఛతీస్‌గడ్‌కు వెళ్తున్న బిశ్వభూషణ్ హరిచందన్‌కు సిఎం జగన్ స్వయంగా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ గౌరవవందనం స్వీకరించారు. మూడున్నర ఏళ్లకుపైగా గవర్నర్‌గా బిశ్వభూషణ్ హరిచందన్ బాధ్యతలు నిర్వహించారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు వీడ్కోలు చెప్పే సందర్భంలో సిఎం జగన్ భావోద్వేగానికి లోనయ్యారు.ఆప్యాయంగా బిశ్వభూషణ్ హరిచందన్‌కు సిఎం జగన్ పాదాభివందనం చేసారు.ఆయనను ఆలింగనం చేసుకుని తన ప్రేమను వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా పూర్వానుభవం లేకుండా నేరుగా ముఖ్యమంత్రి బాధ్యతలను స్వీకరించిన తనకు మూడున్నర ఏళ్ల కాలంలో ఒక తండ్రి మాదిరిగా మార్గనిర్దేశనం చేసిన బిశ్వభూషణ్ హరిచందన్ తమ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వ్యాఖ్యానించారు.బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకోసం సిఎం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుండటం సంతోషదాయకమని పునరుద్ఘాటించారు.

సమాజంలో ఏ వర్గాన్ని విస్మరించకుండా సంక్షేమ పథకాలను అందిస్తుండటంతో నిజంగా ఆశ్చర్యమన్నారు.ఈ పథకాలపై అమలు అనేక పర్యాయాలు చర్చించుకున్నామన్నారు.ఇన్ని సంక్షేమ పథకాలన సక్రమంగా అమలు చేసేందుకు అన్ని నిధులు ఎలా సమకూరిస్తున్నారని ముఖ్యమంత్రి జగన్‌ను అడిగితే అంతా దేవుడి ఆశీర్వాదమని వినమ్రంగా బదులిచ్చారని బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.ఆయన చిత్తశుద్ధితో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు వీడ్కోలు అనంతరం సిఎం జగన్ నేరుగా తాడేపల్లి నివాసగృహానికి చేరుకున్నారు.

## రేపు నూతన గవర్నర్‌గా జస్టిస్ నసీర్ బాధ్యతలు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త గవర్నర్‌గా నియమితులైన సుప్రీం కోర్టు పూర్వపు న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నసీర్ ఈ నెల 24వ తేదిన బాధ్యతలను స్వీకరించనున్నారు.ఎపీ గవర్నర్‌గా ఇప్పటికి వరకు పనిచేసిన విశ్వభూషణ్ హారిచందన్ ఛతీస్‌గఢ్‌కు బదిలీ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు బుధవారం ఘనంగా వీడ్కోలు ఏర్పాటు చేసింది.సిఎం జగన్ స్వయంగా విశ్వభూషణ్ హారిచందన్ విజయవాడ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. నసీర్ ఒక్కరోజు గడువు తీసుకుని శుక్రవారం నూతన గవర్నర్‌గా బాధ్యతలను స్వీకరిస్తారు. ఆయన చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

**23-2-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
తదియ ఉ.07-33; త.చవితి తె.06-10
ఉత్తరాభాద్ర ఉ.08-56
వర్జ్యం రా.08-35 ల 10-08
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

# వివేక్ రామస్వామి

≫ పడుతున్నానని ఈ రాత్రి చెప్పడానికి గర్వపడుతున్నాను అని అన్నారు. భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి ఒహాయోలో 1985లో ఆగస్టు 9న జన్మించారు. ఆయన వయసు 37 ఏళ్లు. రామస్వామి తల్లిదండ్రులు కేరళకు చెందినవారు. సోషల్‌మీడియాలో తనను తాను క్యాపిటలిస్ట్, సిటిజెన్‌గా రామస్వామి అభివర్ణించుకుంటారు. హార్వర్డ్, యేల్ యూనివర్సిటీల్లో విద్యాభ్యాసం చేశారు. 2014లో రోవాంట్‌సైన్సెస్ బయోటెక్ సంస్థను స్థాపించి రామస్వామి పలు వ్యాధులకు ఔషధాలను రూపొందించారు. ఎఫ్‌డిఎ అనుమతితో క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి అందుబాటులోకి తెచ్చారు. లింక్డిన్ ప్రొఫైల్ ప్రకారం గత ఏడాది ఆయన స్ట్రైవ్ అసెట్ మేనేజ్‌మెంట్‌ను స్థాపించారు. దీని ద్వారా అమెరికన్ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తోన్న కీలక సంస్థల్లోని పౌరుల గొంతుకను వినిపించేందుకు కృషి చేస్తున్నారు. 2016లో ఫోర్బ్స్ గణాంకాల ప్రకారం ఆయన ఆస్తుల విలువ 600 మిలియన్ డాలర్లు. దీంతో 40 ఏళ్లలోపు వయసున్న సంపన్నుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. నిక్కీహేలీ, ట్రంప్‌తో పాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డెసాంటిస్, ట్రంప్ హయాంలో ఉపాధ్యక్షుడిగా పనిచేసిన మైక్‌పెన్స్ తదితరులు రిపబ్లిక్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి రేసులో ఉండనున్నారు. తాజాగా ఆ జాబితాలో వివేక్ రామస్వామి చేరారు.

# కొండెక్కుతున్న దివ్యదర్శనం?

≫ దలచేశారు. ఇప్పటికీ ఈ ప్రత్యేక దర్శన టోకెన్లను సామాన్యభక్తులకు పునరుద్ధరించలేదు. ఇదే నేపథ్యంలో 2019లో రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వంతో టిటిడి పాలకమండలి కూడా కొత్తగా కొలువుదీరింది. పాత విధానాలను సమీక్షించి కొన్ని రకాల దర్శన విధానాలను రద్దుచేసింది.

2020 జనవరి 20న అప్పటి, ప్రస్తుత టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలోని సభ్యులు లడ్డూ జారీ విధానంలో పూర్తిగా మార్పులుచేసింది. దివ్యదర్శనం, సర్వదర్శనం టైమ్‌స్లాట్, ఆర్జితసేవల భక్తులకు ఒక్కో దర్శనం భక్తులకు ఒక్కోరకమైన లడ్డూప్రసాదాల జారీపై కన్నెర్రజేశారు. అన్ని దర్శనాలకు, తిరుమలకు వచ్చి గోవిందుని దర్శించుకునే భక్తులకు అందరికీ సమానంగా ఒక ఉచిత లడ్డూ జారీ చేసేలా నిర్ణయించారు. ప్రస్తుతం తిరుమలలో భక్తులకు అందరికీ ఒకే ఉచిత లడ్డూ అందజేస్తున్నారు. అదనంగా లడ్డూలు కావాలన్న భక్తులు ఒక్కోలడ్డూ 50 రూపాయలు చెల్లించి కొనుగోలుచేస్తున్నారు. కల్యాణోత్సవసేవకు గృహస్థభక్తులకు ఇచ్చే స్వామివారి ప్రసాదాలకు తిలోదకాలిచ్చేశారు. ప్రస్తుతం సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు వారంలో మూడురోజులు 15వేలు, మిగతా నాలుగురోజులు 25వేలు కేటాయిస్తున్నారు. ఇంకా కాలినడకన కూడా సరాసరి 20వేలమంది భక్తులుపైగానే తిరుమలకు వస్తున్నారనేది టిటిడి వర్గాల సమాచారం. ఇప్పటికే దివ్యదర్శనం టోకెన్లు పునరుద్ధరణపై పలువురు భక్తులు "డయల్ యువర్ ఇఒ"కు ఫోన్‌చేసి విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటున్న ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగానే స్పందిస్తూ ఆ దిశగా కార్యరూపంలో అమలుచేస్తున్నారు. దివ్యదర్శనం టోకెన్లు పునరుద్ధరణపై కూడా భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటారనే పలువురు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల కొండకు వచ్చిన రెండుమూడు గంటల్లో వెంకన్న దర్శనమ్ చేసుకునే వెసలుబాటు కలుగుతుందనేది భక్తుల కోరిక.

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**వృషభం:** సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు. సమస్యలు పరిష్కారం.

**మిథునం:** భోజన సౌఖ్యం. ధన లాభం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కర్కాటకం:** వ్యాపారంలో సామాన్య ధన లాభం. పుణ్యకార్యం చేస్తారు.

**సింహం:** ఆదాయం బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. పై అధికారులను కలుస్తారు.

**తుల:** ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో మనస్పర్థలు వచ్చే అవకాశం.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి రుణాలు మంజూరు.

**ధనుస్సు:** సమస్యలు పరిష్కరించుకుంటారు. రుణాలు తీరుస్తారు.

**మకరం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. అరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** పనులు పూర్తవుతాయి. సామాన్య ధన లాభాలుంటాయి.

**మీనం:** దుర్వ్యసనాలకు ఖర్చు చేస్తారు. రుణాలు తీరుస్తారు.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 168657
2nd Prize Rs.7000/- 96380
3rd Prize Rs.3500/-
01605 05656 17133 18501 26486
33291 68324 69256 85752 99635
4th Prize Rs.200/-
2173 2228 2741 4678 5426 5654 6322
6666 8217 8373
5th Prize Rs.100/-
0095 0567 1501 4025 4466 5295 6263
6424 7497 9003
6th Prize Rs.50/-
0041 1692 2742 4157 5497 7747 9186
0215 1781 2938 4303 5530 7969 9279
0384 1944 3156 4458 5554 8116 9321
0403 1960 3189 4559 5828 8194 9338
0449 1993 3318 4834 5993 8203 9622
0534 2004 3353 4872 6010 8206 9800
0541 2084 3411 4889 6197 8229 9871
0687 2137 3518 5189 6310 8392 9888
0698 2298 3532 5252 7082 8440 9896
0742 2353 3929 5265 7199 8500 9910
0753 2390 3930 5283 7232 8554
1021 2465 3958 5296 7284 8700
1340 2468 3981 5362 7420 8959
1504 2509 4092 5444 7491 9115
1570 2626 4151 5467 7709 9178

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 321994
2nd Prize Rs.7000/- 36467
3rd Prize Rs.3500/-
07289 26267 46777 48429 50859
57879 84898 90057 93289 98037
4th Prize Rs.200/-
0803 1061 1164 2447 5359 6500 6591
6872 7513 8009
5th Prize Rs.100/-
0240 0894 1772 3772 4331 4727 5332
7446 7583 9257
6th Prize Rs.50/-
0113 1711 3207 4668 6484 7894 8878
0125 1722 3414 4698 6543 8032 9180
0132 1917 3469 4819 6611 8213 9201
0421 1980 3514 4826 6685 8242 9323
0556 2080 3707 4975 6739 8270 9439
0654 2178 3775 4995 6844 8300 9705
0934 2454 3839 5173 6943 8351 9726
0957 2464 3965 5222 7159 8386 9769
1118 2543 4038 5245 7179 8407 9858
1197 2561 4100 5904 7447 8408 9910
1374 2591 4187 5920 7475 8453
1384 2645 4271 6112 7612 8508
1390 3098 4373 6187 7693 8590
1420 3173 4462 6239 7720 8597
1652 3181 4586 6393 7756 8606

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 498738
2nd Prize Rs.7000/- 01131
3rd Prize Rs.3500/-
00255 08519 41684 47867 64736
68004 69466 72294 90692 97660
4th Prize Rs.200/-
0252 0370 1507 1888 2043 3501 5265
5474 6406 6541
5th Prize Rs.100/-
0545 1035 1513 3533 4043 6041 6574
6606 7079 9542
6th Prize Rs.50/-
0228 1318 2922 4191 5236 7204 8874
0248 1454 2925 4211 5351 7221 8889
0266 1547 3024 4252 5409 7609 8938
0273 1562 3041 4310 5495 7613 8967
0475 1795 3257 4336 5872 7658 9019
0483 2035 3516 4379 5918 7661 9170
0569 2036 3588 4594 6096 7667 9230
0620 2153 3666 4630 6137 7768 9289
0762 2241 3723 4712 6447 8179 9521
0855 2429 3806 4840 6564 8278 9668
0945 2450 3904 4846 6634 8307
1103 2529 3964 4979 6786 8388
1157 2654 3970 5065 7094 8428
1207 2848 4084 5096 7117 8482
1263 2889 4184 5127 7186 8756

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 937286
2nd Prize Rs.7000/- 52593
3rd Prize Rs.3500/-
04456 13561 20470 23007 38291
59274 61498 67139 69894 72791
4th Prize Rs.200/-
1497 1904 3301 6346 7205 7266 7493
8184 9438 9716
5th Prize Rs.100/-
0320 1765 1912 3846 5472 5628 6822
6880 9532 9928
6th Prize Rs.50/-
0251 1884 3820 5107 6614 7787 8867
0273 1956 3898 5238 6641 7865 9013
0487 2003 3912 5248 6667 8045 9149
0592 2152 4001 5638 6705 8204 9251
0691 2248 4046 5762 6807 8288 9300
0707 2359 4073 5895 6914 8298 9329
0941 2405 4441 5916 6916 8455 9563
0952 2709 4492 5945 6973 8562 9642
1003 2734 4495 6289 7055 8601 9821
1216 3038 4663 6318 7114 8669 9846
1232 3164 4722 6362 7296 8671
1334 3255 4801 6391 7302 8728
1463 3496 4928 6417 7412 8813
1525 3601 4937 6422 7554 8825
1678 3731 4984 6483 7594 8830

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 564129
2nd Prize Rs.7000/- 46202
3rd Prize Rs.3500/-
11818 35561 42956 53504 62516
70972 73278 79657 80670 84873
4th Prize Rs.200/-
0116 0383 1984 3497 3861 3981 7729
8132 9153 9512
5th Prize Rs.100/-
0627 2206 3508 5152 5311 5668 5673
6663 8957 9664
6th Prize Rs.50/-
0227 1584 3106 4085 5805 7129 8999
0289 2084 3138 4101 5902 7222 9216
0308 2090 3313 4167 5952 7475 9242
0345 2116 3371 4340 6162 7533 9297
0482 2223 3437 4419 6350 7707 9460
0618 2344 3568 4619 6354 7726 9534
0867 2362 3576 4903 6417 7882 9709
0872 2472 3617 4952 6424 7892 9804
0920 2494 3752 4958 6460 8078 9872
1027 2519 3788 5005 6489 8126 9991
1118 2573 3805 5204 6755 8322
1258 2763 3856 5255 6863 8557
1357 2789 3866 5386 6980 8562
1435 2872 3931 5556 6992 8911
1551 3003 4079 5592 7055 8980

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 826543
2nd Prize Rs.7000/- 38961
3rd Prize Rs.3500/-
00866 23147 37879 45372 50669
60220 67726 83411 95185 95258
4th Prize Rs.200/-
0191 0198 0999 2528 5327 5857 6189
8619 8745 9462
5th Prize Rs.100/-
2128 2294 3282 5422 5712 7022 8038
8642 9603 9636
6th Prize Rs.50/-
0029 1324 2605 3991 5485 7489 9052
0097 1365 2608 4026 5567 7548 9109
0439 1377 2753 4088 5663 7552 9388
0509 1379 2836 4128 5781 7662 9444
0680 1479 2855 4158 6005 7780 9467
0750 1518 2976 4189 6054 7781 9512
0806 1520 2992 4279 6063 7974 9749
0831 1607 3039 4363 6590 8115 9832
1103 1685 3126 4504 7017 8391 9881
1122 1790 3169 4863 7311 8509 9918
1180 1988 3303 4988 7354 8542
1195 2188 3424 5259 7376 8578
1232 2341 3642 5328 7400 8664
1266 2493 3734 5332 7418 8717
1286 2598 3947 5351 7427 8921

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 142763
2nd Prize Rs.7000/- 69392
3rd Prize Rs.3500/-
04130 06780 22054 30608 42713
51176 52984 57369 89758 96361
4th Prize Rs.200/-
0502 0777 0870 1155 2841 4022 5879
6629 8490 9441
5th Prize Rs.100/-
1135 1385 3472 4086 4833 5146 5459
7478 9609 9734
6th Prize Rs.50/-
0020 1494 3610 5116 6517 7578 8668
0108 1576 3667 5149 6518 7604 8740
0306 1755 3803 5152 6520 7679 8765
0736 2271 3981 5235 6531 7701 8922
0749 2281 4056 5415 6777 7705 9327
0892 2348 4065 5531 6842 7804 9548
0906 2607 4090 5641 6900 7808 9799
0978 2627 4100 5662 7155 7812 9877
1270 2774 4104 5818 7171 7957 9924
1288 2857 4306 5921 7240 8171 9930
1318 2939 4378 6200 7342 8302
1323 3061 4741 6260 7379 8306
1394 3179 4744 6279 7434 8424
1399 3245 4761 6403 7459 8489
1449 3384 4765 6495 7545 8537

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 751469
2nd Prize Rs.7000/- 68815
3rd Prize Rs.3500/-
10034 21031 26421 26708 36016
42717 48880 92917 94772 98549
4th Prize Rs.200/-
0316 0516 3223 4168 4329 5371 5385
6156 6701 9539
5th Prize Rs.100/-
1621 3174 3716 5303 5676 6177 7205
7836 8382 9368
6th Prize Rs.50/-
0060 1368 2760 4111 5463 6932 8934
0262 1420 2864 4112 5626 7103 8984
0320 1442 2924 4299 5680 7120 9300
0347 1747 3062 4448 5762 7126 9326
0505 1826 3094 4546 5989 7304 9550
0614 1848 3199 4560 6117 7395 9603
0792 2111 3216 4561 6131 7491 9609
0807 2256 3235 4632 6294 7818 9688
0819 2296 3352 4682 6309 7930 9747
0909 2381 3508 4897 6317 7939 9921
0999 2441 3565 5033 6486 8127
1024 2480 3690 5085 6530 8178
1096 2512 3787 5197 6580 8233
1284 2520 3865 5290 6584 8281
1306 2695 3969 5384 6641 8346

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 738442
2nd Prize Rs.7000/- 58555
3rd Prize Rs.3500/-
07929 13989 14822 44211 49491
63661 68780 75872 78408 95610
4th Prize Rs.200/-
1019 1045 3365 3990 4341 6679 7428
7717 8046 9840
5th Prize Rs.100/-
0165 0547 3183 4395 6201 6739 8348
8773 9234 9830
6th Prize Rs.50/-
0028 1159 3531 4428 6385 7962 9121
0183 1205 3545 4446 6797 7983 9147
0280 1288 3671 4528 6804 8144 9248
0288 1397 3689 4686 6939 8167 9424
0401 1429 3697 4907 6994 8203 9508
0424 1516 3825 4930 7021 8233 9711
0426 1560 3879 5003 7060 8237 9743
0610 1634 3916 5137 7090 8388 9778
0670 2217 3969 5497 7331 8420 9802
0680 2234 4045 5821 7441 8522 9964
0877 2327 4131 6181 7648 8645
0925 2594 4144 6194 7737 8693
0930 2764 4292 6213 7750 8849
0992 2844 4352 6331 7867 8927
1070 3529 4403 6357 7944 9068

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 536127
2nd Prize Rs.7000/- 46352
3rd Prize Rs.3500/-
03869 05519 17585 22499 34224
43673 52924 61292 76301 87533
4th Prize Rs.200/-
1470 3379 3776 5515 6581 6670 8063
8880 9262 9773
5th Prize Rs.100/-
1127 1322 6274 6853 7445 8342 8933
8980 9202 9389
6th Prize Rs.50/-
0035 1517 2938 4244 6360 8147 8950
0092 1563 2995 4415 6368 8224 9064
0234 1596 3135 4567 6506 8261 9218
0264 1687 3251 5006 6543 8353 9276
0353 1819 3382 5044 6728 8363 9278
0446 1999 3458 5075 7089 8443 9392
0667 2138 3559 5076 7109 8481 9454
0735 2156 3597 5326 7193 8550 9510
0810 2189 3717 5366 7332 8582 9737
0833 2195 3875 5506 7397 8680 9935
0868 2293 3990 5859 7717 8681
1040 2393 4119 5982 7723 8755
1079 2435 4152 6118 7731 8842
1203 2666 4205 6305 7848 8874
1504 2855 4236 6329 8138 8926

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 831608
2nd Prize Rs.7000/- 97721
3rd Prize Rs.3500/-
18301 18911 29612 31223 31417
42530 53809 64294 75400 86931
4th Prize Rs.200/-
0081 1464 1757 1764 2046 4864 6162
6858 8952 9259
5th Prize Rs.100/-
0993 3803 5999 6405 6596 6794 6850
8439 9159 9342
6th Prize Rs.50/-
0098 1850 3354 4967 6605 7994 9471
0110 1863 3562 4986 6743 8107 9528
0197 1954 3589 5147 6751 8244 9540
0225 2026 3731 5410 6840 8253 9565
0416 2315 3864 5550 6912 8338 9571
0447 2361 3936 5773 6914 8390 9584
0519 2429 3960 5812 7123 8506 9654
0718 2731 4048 5865 7146 8597 9734
0813 2783 4184 5933 7315 8998 9973
0973 2806 4666 5944 7358 9029 9990
0980 2822 4691 5961 7464 9042
1345 3008 4712 6189 7471 9133
1381 3042 4787 6468 7611 9172
1546 3117 4847 6490 7862 9306
1617 3281 4882 6501 7975 9349

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 241414
2nd Prize Rs.7000/- 63204
3rd Prize Rs.3500/-
17100 28331 39556 41830 52783
63992 74377 74896 85222 85905
4th Prize Rs.200/-
1110 1238 2439 3735 4340 4977 8290
8429 9220 9963
5th Prize Rs.100/-
0293 1992 2017 2676 2993 5539 5615
7217 7376 9216
6th Prize Rs.50/-
0100 1538 2531 4318 5760 7200 8667
0126 1544 2582 4341 5910 7270 8720
0374 1730 2628 4389 5918 7319 9026
0726 1803 2631 4448 5934 7374 9114
0815 1866 2667 4475 5952 7383 9447
0830 1867 3302 4497 6025 7395 9476
0855 1932 3436 4556 6091 7422 9632
0871 1951 3486 4617 6173 7808 9683
0973 1960 3551 4635 6190 7842 9817
1043 2022 3617 4645 6561 8070 9865
1204 2066 3738 5297 6648 8193
1231 2217 3845 5309 6764 8423
1322 2254 3886 5366 6912 8579
1473 2433 3957 5460 7043 8596
1494 2520 4152 5639 7124 8648

# కైలాసగిరిప్రదక్షిణలో ఆదిదంపతులు

## శివనామస్మరణతో ప్రతిధ్వనించిన దక్షిణ కైలాస పర్వత శ్రేణులు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలకు భక్త జనం నుంచి విశేష స్పందన వచ్చింది. బుధవారం జరిగిన గిరి ప్రదక్షిణకు జనం తండోపతండాలుగా కదలివచ్చారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వి కె సాగర్‌బాబు, ఎఇఒ సతీష్‌మాలిక్ వారి సిబ్బంది వెంట రాగా 22 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణ ఎంతో ఆనందంగా సాగింది.

దక్షిణ కైలాసనాధుడు, భూతనాధుడు, కరిచర్మం భాధారి, స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుడు కైలాస పర్వత శ్రేణుల్లో విహరిస్తూ భక్త జనాన్ని కరుణా కటాక్షాలతో అనుగ్రహించాడు. ఆదిదంపతులు నవ వధువులుగా కళ్యాణోత్సవం అనంతరం కైలాసగిరి పర్వతాల్లో గిరిప్రదిక్షణ చేస్తూ గంధర్వకిన్నెర పురుషార్థ మునిమహర్షులతో పాటు సామాన్య పామర్లకు స్వయంగా తరలివచ్చి దర్శన భాగ్యం కల్పించారు. భక్తజన బాంధవుడిగా బాసిల్లుతున్న సర్వేశ్వరుడు తన భక్తుల కోసం స్వయంగా తరలివచ్చి దివ్యఅనుగ్రహాన్ని అందించడం గమనిస్తే భక్తుల పట్ల సర్వేశ్వరునికి వున్న ప్రేమ, కరుణాతత్వం ఏపాటిదో చాటిచెబుతుంది. మూగజీవాలకు మోక్షం ఇచ్చి వాటి పేరుతోనే వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ప్రతి ఉత్సవం భక్తునికే అగ్రపీఠం వేయడం విశేషం. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఋషిరాత్రిగా పేర్కొంటూ మంగళవారం విశిష్టమైన కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామిఅమ్మవార్లకు విశేష అలంకారాలుచేసి సప్పరాల్లో వుంచి బోయిలు మోస్తూ గిరిప్రదక్షిణకు తీసుకొని వెళ్లారు. స్వయంగా శ్రీకాళహస్తీశ్వరుడే గిరిప్రదక్షిణకు బయలుదేరడంతో స్వామిఅమ్మవార్ల వెంట అశేష భక్త జనం శివనామ స్మరణలు చేస్తూ గిరిప్రదక్షిణకు తరలివెళ్లారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను పట్టణ పురవీధుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన దేవుని బాట మీదుగా గిరిప్రదక్షిణ సాగింది. ఆయా మండపాల్లో సాంప్రదాయ పద్దతుల్లో స్వామి అమ్మవార్లను కొలువుదీర్చి విశేష పూజలను నిర్వహించారు. దారిపొడవునా గిరిప్రదక్షిణకు విచ్చేసే భక్త జనాలకు అటు దేవస్థానం, ఇటు స్వచ్ఛంద సంస్థలు మరో వైపు ఆయా గృహస్తులు మంచినీరు, మజ్జిగ, పండ్లు, ప్రసాదాలు, అన్నదానాలు విరివిగా అందించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి గిరిప్రదక్షిణకు అశేషంగా భక్తజనం తరలివచ్చారు.

**ఆకట్టుకున్న సంప్రదాయ కళలు:**

శ్రీకాళహస్తిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గ్రామోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు ఉత్సవాలోతో పాటు కోలాటాలు, చెక్క భజనలు, తప్పెట్లు మోతతో, కేరళ పంచవాయిద్యాలు, భజంత్రీలతో సాగుతున్నాయి. ఇక బాణ సంచా కన్నులు మిరుమిట్లు కొల్పుతుంది. ఇలా సాగే ఉత్సవాల్లో బుధవారం స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. కళ్యాణం రోజు ప్రజాప్రతినిధులు అనందోత్సాహాలతో నాట్యాలు చేస్తే సాగగా, గిరిప్రదిక్షణ రోజు ఉభయదారులు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు ఎంతో ఉత్సాహంగా కోలాటాలు అడుతూ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవాన్ని సాగించారు. ఈ ఉత్సవ సంబరం చూసిన వారు పాలకులు ఉత్సహంతో పాటు పాలు పంచుకున్నారు.

**సహపంక్తి భోజనాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం గిరి ప్రదక్షిణం జరిగింది. ఈ సందర్భంగా అంజూరు వారి మండపం వద్ద ప్రతి ఏడాది మాతయ్య భక్తులకు బోయిలకు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమాల్ని ఇఒ వికె సాగర్‌బాబు, శాసనసభ్యుని తనయ బియ్యపు పవిత్రారెడ్డి, ఆకర్షరెడ్డి సేవలందిస్తూ పంపిణి ప్రారంభించారు. స్వామి అమ్మవార్లను మోసే బోయిల గురించి మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాకముందే బోయి లకు సంబంధించి ఇఒ పలుసూచనలు తమ సిబ్బం దికి చేశారు. అందులోభాగంగా మొదట సుమారు 22 కిలో మీటర్లు స్వామి అమ్మవార్లను మోసే బోయిలకు 'పంచభక్ష పరమాన్నాలు' పెట్టాలని ఆదేశించారు.

**నేడు త్రిశూల స్నానం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం స్వామి అమ్మవార్ల ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ధ్వజారోహణంలాగే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మొదట త్రిశూలాన్ని, పంచమూర్తుల్ని పట్టణంలో ఊరేగిస్తారు. దీనిని దేవరాత్రి అంటారు. ఉదయం కేడిగం వాహనంలో స్వామి అమ్మవార్లు దర్శనమిస్తారు. రాత్రి సింహాసనం, కామధేను వాహనాల్లో స్వామి అమ్మవార్ల దర్శనమిస్తారు. సన్నిధివీధిలోని జలవినాయక ఆలయం వద్ద వెలసిన వసంత మండపం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక్కడ స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహిస్తారు. ఆలయంలో ధ్వజవరోహణకార్యక్రమాలు జరుగుతాయి.



మాతృభాషా దినోత్సవ సభలో మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్, పక్కన ఎంఎల్ఎ డాక్టర్ అరుణ్‌కుమార్

# మాతృభాషను విస్మరిస్తే చరిత్ర హీనులవుతాం

## మండలి బుద్ధ ప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషను విస్మరిస్తే చరిత్ర హీనులవుతామని ఏపీ అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు అన్నారు. నందిగామలో బళ్ళారి రాఘవా కళాసమితి అధ్యక్షులు బబ్బెళ్ళపాటి శ్రీగోపాలకృష్ణసాయి, రంగం ప్రజాసాంస్కృతిక సంస్ద సంయుక్త మాతృభాషా దినోత్సవం రాత్రి ఘనంగా నిర్వహించారు. తెలుగు ఆటపాట పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలి మాట్లాడుతే మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయ్యదేవర కాళేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు, కొమర్రాజు లక్ష్మణరావు, రావూరి భరద్వాజ వంటి సాహితీ మూర్తుల, స్వాతంత్రసమరయోధులకు జన్మస్థలం అన్నారు. వారిపేరటి స్దానిక ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ వారి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇది చారిత్రకంశం అన్నారు. తెలుగు భాషాభ్యున్నతికి రాజకీయాలకతీతంగా భాషాభిమానులు పరిశ్రమించారు. శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషావికాసానికి అన్ని విధాలు చర్యలు తీసుకుంటామన్నారు. భాషోద్యమకారులను వారి విగ్రహాలు ప్రతిష్టించి. కీలకరోడ్లకు వారి పేర్లు పెట్టి గౌరవిస్తామన్నారు. ఎఐసీసీ సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ తులసీరెడ్డి మాట్లాడుతూ మాతృభాషకు అందరు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో తెలుగుకు ప్రాధాన్యత లేకుండా చేయడంసరికాదన్నారు. ప్రాథమిక విద్యలో తెలుగుకే ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.

నందిగామలో లిమ్కా బుక్ రికార్డు స్థాయిలో 30 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తామని అరుణ్ ముందుకు రావడం పట్ల వక్తలు సంతో షాన్ని వ్యక్తం చేసారు. ఇందుకు రాజకీయాలకతీత కృషి జరగాలన్నారు. ఉప్పుటూరి వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన సభలోరంగం రాజేష్, తెలుగు కోకిల భూదేవి, బుర్రకథాకళారిణి మాగాపు హేమకుమారి తమ పాటలు, ఆటలతో ప్రజలను అలరించారు.



# గోఆధారిత ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సాహం

## బారామతి కృషి విజ్ఞాన కేంద్రంలో టిటిడి అధికారులు

**తిరుమల, ఫిబ్రవరి 22ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులకు మెళకువలు, సాంకేతికను జోడించి సంప్రదాయ వ్యవసాయం చేయడంపై ప్రోత్స హించే దిశగాతిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఇప్పటికే గోఆధారిత ప్రకృతి వ్యవసాయం చేయడంపై రైతులను ప్రోత్సహిస్తూ, వారికి శిక్షణా కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తోంది. ఇందుకు దేశీయ గోజాతుల అభివృద్ధి, డెయిరీల నిర్వహణపై మహారాష్ట్రలో క్షేత్రస్థాయి అధ్యయనం టిటిడి జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, ఎస్వీ పశువైద్యవిశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకుడు డాక్టర్ వెంకటనాయుడు బృందం బుధవారం పర్యటించింది. బారామతిలోని కృషి విజ్ఞానకేంద్రంలో క్షేత్ర స్థాయి అధ్యయనం చేసింది. జన్యుప్రక్రియ ద్వారా దేశీయ గోజాతులను పెద్దఎత్తున అభివృద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించింది.

దేశీయ గోజాతుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాజమాన్య పద్దతులు, స్వచ్ఛమైన పాల దిగుబడికి అనుస రిస్తున్న విధానాలను అధ్యయనం చేసింది. టిటిడి గోశాలలో రోజుకు 4వేల లీటర్ల స్వచ్ఛమైన దేశవాళీ ఆవు పాలను దిగుబడి చేసుకోవడానికి అనుసరించాల్సిన విధానంపై శాస్త్రవేత్తలతో, అధికారులతో చర్చించారు. రైతులను సంప్రదాయ వ్యవసాయంపై ప్రోత్సహించ డానికి బారామతిలో పాటిస్తున్న మెళకువలను తెలుసుకున్నారు.

# తెలుగు భాషాభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## విద్యామంత్రి బొత్స సత్యనారాయణ



భాషా శిరోమణి అవార్డులు అందిస్తున్న విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, పక్కన అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాషాభ్యున్నతి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పాలనా వినియోగంలో మాతృభాషకే ప్రాధాన్యతను ఇస్తున్నామని విద్యామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. అన్ని స్దాయిల పాలనా వినియోగంలో తెలుగును అమలు చేస్తున్నామన్నారు. కవులు, కళాకారులు, సాహితీ వేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మాతృభాషా పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. సిఎం జగన్ పాలనా వ్యవస్థను తెలుగులో అమలు చేయాలని కీలకాదేశాలు జారీచేసారన్నారు. తెలుగుకు ప్రాధాన్యతను ఇస్తునే అన్ని భాషలను అధ్యయనం చేసే అవసరాన్ని గుర్తించారన్నారు. ఆంగ్లం నేర్చుకున్నంత మాత్రన తెలుగు విస్మరించాలన్న అభిప్రాయం ముఖ్యమంత్రికి లేదని వివరించారు. తెలుగువారు ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తలెత్తుకుని తిరిగేలా విద్యావిధానంలో సమూలమార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. తమ ప్రభుత్వం తెలుగుభాష పట్ల చూపిస్తున్న ఆదరణకు ఇలాంటి కార్యక్రమాలు ఉదాహరణలన్నారు. గత ప్రభుత్వం ఆటకెక్కించిన అధికార భాషాసంఘాన్ని పునరుద్దరించి తెలుగు భాషకు ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని రాష్ట్ర అధికార భాషా సంఘం. ఎపి ఎడిటర్ అసోషియేషన్ సహకారంతో విజయవాడ మంగళవారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, మరాఠీ, పంజాబి, ఒరియా, తమిళం, మలయాళం తదితర భాషా రంగాలకు చెందిన ప్రముఖులకు అధికార భాషా సంఘం 30మందికి మాతృభాషా శిరోమణి అవార్డులను ఇచ్చి సత్కరించారు. వారిలో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత వెంపల్లి షరీఫ్, మల్లెతీగసంపాదకుడు కలిమిశ్రీ తదితరులున్నారు.

ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ విద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమం ఉన్నా సమాంతరంగా తెలుగును ప్రోత్సహిస్తూ ద్విభాషలో పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు మాట్లాడుతూ తెలుగు ఇంకా విస్తృతంగా ప్రచారంలోకి వెళ్లాలంటే కొన్ని సంస్కరణలు అవసరమన్నారు. తెలుగు మృతభాష అవుతుందనే అంశాన్ని ఆయన ఖండించారు. బహుభాషావాదానికి మద్దతు ఇవ్వడం ద్వారా కనుమరుగవుతున్న భాషలను పునరిద్దరించ వచ్చునన్నారు.

# శ్రీవాణి బ్రేక్ కరెంట్ బుకింగ్ పునఃపారంభం

## ఆఫ్‌లైన్‌లో రోజుకు 150 టిక్కెట్లు జారీ

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** పలు కారణాలతో శ్రీవాణి ట్రస్ట్ దాతల భక్తులకు తిరుమలలో జారీఅవుతూ నిలుపుదల చేసిన శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్ల కౌంటర్‌ను ఎట్టకేలకు బుధవారం ఉదయం పున:ప్రారంభించారు. తిరుమలలో అదనపు ఇఒ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్లలో రోజుకు 150 టిక్కెట్లు కేటాయిస్తారు. తొలిరోజు పున:ప్రారంభమైన కౌంటర్‌నుంచి రాత్రి వరకు 70టిక్కెట్లు భక్తులు అందుకున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ భక్తుల నుంచి స్పందన ఉండటంతో మార్చి 1వతేదీ నుంచి 400 టిక్కెట్లు రోజువారీగా శ్రీవాణి బ్రేక్ దర్శనమ్ జారీకి చర్యలు తీసుకుంటారు. శ్రీవాణి బ్రేక్ దర్శనమ్ టిక్కెట్ల విషయంలో (10వేల రూపాయలు విరాళం),500 రూపాయలు టిక్కెట్‌కు చెల్లిస్తారు. గతంలో ఆఫ్‌లైన్ విధానంలోనే రోజుకు 2,500 టిక్కెట్లు కొండపైనే జారీచేసేవారు. ఆతరువాత గదుల కొరతతో ఈ టిక్కెట్లు తిరుపతిలోని మాధవం విశ్రాంతి భవనంకు కౌంటర్లు మార్పుచేశారు. ఇక్కడా రోజుకు 2,500వరకు టిక్కెట్లు జారీచేశారు. అయితే గతంలో బ్లాక్‌మార్కెటింగ్ చేస్తున్నారనే ఆరోపణలతో 2022 డిసెంబర్ 29న ఆఫ్‌లైన్‌లో కరెంట్ బుకింగ్ కౌంటర్‌ను మూసివేశారు. ఏకంగా టిక్కెట్ల కోటాను తగ్గిస్తూ తిరుపతి విమానాశ్రయంలో ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ల కౌంటర్‌ను ప్రారంభించారు. 500 ఆన్‌లైన్‌లో, 250 ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్నారు. ఇందులో విమానాశ్రయంకు కేటాయించిన టిక్కెట్లు మిగిలిపోతుండటం, చాలావరకు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి పలురకాలుగా తిరుమలకు చేరుకున్న భక్తులు ఆఫ్‌లైన్‌లో శ్రీవాణిబ్రేక్‌పై సుముఖత చూపుతుండటం, టిటిడికి భక్తుల నుంచి విజ్ఞప్తులు పెరగడంతో కరెంట్ బుకింగ్‌ను బుధవారం పునరుద్దరించారు. 28వతేదీ వరకు రోజుకు 150 టిక్కెట్లు లెక్కన తిరుమలలో, రేణిగుంట విమానాశ్రయంలో 100 టిక్కెట్లు కేటాయిస్తారు.




గుంతకల్లు రైల్వే డివిజన్లో జరిగిన అంతర్జాతీయ ఆలోచన దినోత్సవ కార్యక్రమం

# ఆలోచన ఒక మానసిక ప్రక్రియ

## సానుకూల ఆలోచనలు అభివృద్ధికి సోపానాలు

### రైల్వేలో ఘనంగా 166వ అంతర్జాతీయ ఆలోచన దినోత్సవం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మానవ జీవితంలో సానుకూల ఆలోచనల పాత్ర విశిష్టమైందని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ 166వ ఆలోచన దినత్సవ వేడుకలు బుధవారం స్థానిక రైల్వే డివిజనల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆడంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే జిల్లా కమిషనర్ కె. సూర్యనారాయణ (ఎడిఆర్ఎం), రైల్వే జిల్లా క ఆర్ధయర్శి జయశంకర్ చౌహాన్( సీనియర్ డిపిఒ), దక్షిణ మధ్య రైల్వే జోనల్ గైడ్స్ విభాగం ఎస్‌టిసి కమిషనర్ విజయకళ, స్కౌట్స్ విభాగం డివిజనల్ డిఓసి ఎడ్వర్డ్ తదితరులు స్కౌట్స్ గైడ్స్ వ్యవస్తాపకులు బడెన్ నాదెళ్ల చిత్రపటాలకు పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. పతాకాన్ని ఆవిష్కరించి, మాట్లాడుతూ.. సాధారణంగా సమస్యలు ఏర్పడినప్పుడు ఆలోచనలు ప్రారంభమవుతాయని, ఆలోచన అనేది మానసిక అంతర్గత సోపానంలో జరిగే ప్రక్రియ అని అన్నారు. ఆలోచనల్లోమానసిక అన్వేషణ ప్రధాన పాత్ర పోషిస్తుందని, బయటకు వినిపించని సంభాషణ అని, ఆలోచనలలో తరచుగా మార్పులు ఉంటాయని, జీవితాన్ని మలిచేది, సమయాన్ని మార్చేది, కష్టాలను తుంచేది, కన్నీళ్లను తుడిచేది ఓ మంచి ఆలోచన అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇటీవల జరిగిన జాతీయ, అంతర్జాతీయ జాంభూరీలలో పాల్గొన్న వారికి అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, సీనియర్ డిపిఒ జయశంకర్ చౌహాన్‌లు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో భారత స్కౌట్స్, గైడ్స్‌కు చెందిన సీనియర్లు బాబు, మారెప్ప, కమల, షాహిదా, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సుధాకర్, రైల్వే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, దాదాపు ఆరు వందల మందికిపైగా స్కౌట్స్, గైడ్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల గుర్తింపులో వలంటీర్ల పాత్రపై స్పష్టత

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల గుర్తింపులో వాలంటీర్ల పాత్రపై స్పష్టత ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఇందుకుగాను గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ(సెర్ప్) సీఈవో ఈనెల 28న తమ ముందు విచారణకు హాజరు కావాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్దానం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్ఆర్ చేయూత పథకం కింద గతంలో లబ్ధిపొందిన తమను రాజకీయ కారణాలతో అర్హుల జాబితా నుంచి తొలగించారంటూ పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం గారపాడు గ్రామానికి చెందిన వసంతలక్ష్మి, మరో 26 మంది హైకోర్టును ఆశ్రయించారు. ఇందుకు సంబంధించి జరిగిన విచారణలో ఫిర్యాదు తరపు న్యాయవాది జి. అరుణ్‌శౌరి న్యాయస్దానంలో వాదన విన్పించారు.

గ్రామ స్థాయి లబ్దిదారులను గతంలో పంచా యతీ కార్యదర్శి గుర్తించే వారని వివరించారు. ప్రస్తుతం వాలంటీర్లు రాజకీయ కారణాలతో అన ర్హులను చేస్తున్నారని తెలిపారు. ఆయన వాదనలకు న్యాయమూర్తి బట్టు దేవానంద్ స్పందిస్తూ అసలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల గుర్తించే, అర్హతను నిర్ణయం నిర్ణయించే అధికారం వాలంటీర్లకు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. ఇందుకు చట్టబద్దత ఏమిటో కోర్టులో స్పష్టీకరించాలని కోరారు.

# మార్చి 2 నుంచి పిఠాపురం శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా కాకినాడజిల్లా పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 2వతేదీ నుండి 8వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు మార్చి 2వతేదీ గురువారం సాయంత్రం 6గంటలకు మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. మార్చి 3వతేదీ ఉదయం 8గంటల నుంచి 8.45గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 6గంటలనుంచి రాత్రి 9గంటలవరకు శ్రీవారి కల్యాణోత్సవంనిర్వహిస్తారు. 4న సాయంత్రం 6.30గంటల నుంచి రాత్రి 8.30గంటల వరకు గరుడసేవ, 5,6 తేదీల్లో సాయంత్రం 6.30నుంచి 7.30గంటల వరకు ఊంజల్‌సేవ చేపడతారు. మార్చి 7న ఉదయం 10.30నుంచి 11.15గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 5గంటల నుంచి ధ్వజావరోహణం నిర్వహిస్తారు. చివరగా 8వతేదీ సాయంత్రం 6గంటల నుంచి పుష్పయాగం జరుగుతుంది.

# పయ్యావుల కేశవ్‌కు భద్రత కల్పించండి:హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్, ఉరవకొండ శాసన సభ్యుడు పయ్యావుల కేశవ్‌కు భద్రత కల్పించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. భద్రతకు సంబంధించి పయ్యావుల కేశవ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. గతంలో ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంలో కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో వాయిదా అనంతరం బుధవారం విచారణకు వచ్చిన ఈ కేసులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదు. ఉరవకొండలో పరిస్దితులు ఏమిటో తెలుసనని, అయినప్పటికి కౌంటర్ దాఖలు చేయకపోవడమేమిటనీ న్యాయస్దానం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేశవ్‌కు వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని ఆదేశించింది.

ఇందుకు గాను ఆరుగురు భద్రతా సిబ్బందిపేర్లు ఇవ్వాలని ధర్మాసనం సూచిం చింది. అందులో ఇద్దరిని సెక్యూరిటీగా నియమిం చేందుకు తగిన ఆదేశాలు ఇస్తామని న్యాయస్థానం వెల్లడించింది. గతంలో కేశవ్‌కు టు ప్లస్ టు సెక్యూ రిటీ సిబ్బంది ఉండేది. ఇటీవల వివిధ కారణాల రీత్యా ప్రభుత్వం కేశవ్‌కు భద్రతను తొలిగించింది.

# బాబు రావాలి! రైతు బాధలు తీరాలి!!

## రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే బాధ్యత మాది!: నారాలోకేష్



రైతు సమావేశంలో మాట్లాడుతున్న నారాలోకేష్

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** 'రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కులేదు. రైతు భరోసా కేంద్రాలు నామమాత్రంగా మారాయి. రైతులకు ఇచ్చేది పది రూపాయలు ప్రభుత్వం దొబ్బేది వంద రూపాయలని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధన కార్యదర్శి నారాలోకేష్ శివమెత్తారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రైతులతో ఆయన బుధవారం ముఖాముఖి కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఈప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా నారాలోకేష్ పలు ప్రాంతాల రైతులు విన్నవించిన బాధలను విన్నారు. ఏర్పేడు మండలం మడిబాక గ్రామ పొలిమేరల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు.

**బాబు అంటే భరోసా:**

తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసామని లోకేష్ రైతులకు వివరించారు. అయితే ఒక్క అవకాశం కోరిన జగన్‌కు పట్టం కట్టారని అయితే ఆయన నేడు 'కొత్త పథకం ప్రారంభించు! అందినంత దోచుకో' అన్నట్లు మారారు. రాష్ట్ర ప్రజలు నారాచంద్రబాబునాయుడు అంటే జవాబుదారి తనంతో పని చేసే నాయకుడని భరోసా అని వివరించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల బాధలు తొలగాలంటే మళ్లీ బాబు రాజ్యం రావాలని పిలుపు నిచ్చారు. తాను 24 రోజులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని ఒక్క 'రైతు భరోసా కేంద్రం' వద్దనైనా రైతులు కనబడలేదని వివరించారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన సరకుల మీద కూడా 'జియస్‌టి' విధించి వసూలు చేసుకుంటున్నారని తమ బాధలనువివరించారు. అలాగే పండించే సమయంలో ఒక ధర చివరకు అమ్ముకునే సమయానికి మరో ధర ఉంటుందని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది కానీ ఏ ఒక్కరు అమ్ముకునే స్థితిలో లేదన్నారు. రైతు నుంచి దళారులు పండించే పంటలను తీసుకొని చివరకు సొమ్ములు చెల్లించక అప్పుల బాధ భరించలేక, వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని లోకేష్ దృష్టికి తీసుకురాగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నపుడు ఎప్పుడైనా ఇలా జరిగిందా? అని ప్రశ్నించారు.

**ఆయన పాదయాత్రలో అందలం: ఆచరణలో పాతాళం**

నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నాడు ప్రతి పక్షనాయకుని హోదాలో పాదయాత్ర చేసినపుడు రైతులకు ఎన్నో ఆకర్షణలతో కూడిన హామీలు ఇచ్చారని వాటిని అమలు చేసారా? అని లోకేష్ ప్రశ్నించినపుడు రైతులు లేదులేదు అని సమాధానం చెప్పారు. ఆయన ప్రతిఏడాది జనవరి 1న రైతులకు అందించే వెసులుబాట్ల క్యాలండర్ విడుదల చేస్తామన్నారు. విడుదల చేసారా? రైతులను ఆదుకొనుటకు రైతు సంక్షేమ నిధిగా రూ.3500 కోట్లు కేటాయిస్తామన్నారు. ఒక్క పంటకైనా ఇచ్చారా? చివరకు కేంద్రం రైతులకు అందిస్తున్న పథకాలనుకూడా తన సొంత పథకాలకు వాడుకునే దుస్థితి చోటు చేసుకుంది. ప్రతి ఒక్క ధర పెరిగింది. కారణమేమిటో తెలుసా? డీజిల్ పెట్రోల్ ధరలు పెంచటంతో మిగిలిన అన్ని నిత్యావసరసరకుల ధరలు పెరిగాయని లోకేష్ రైతులకు వివరించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు తలసరి అప్పు 70వేలు నేడు అది కాస్త మూడేళ్లలో రూ. 2.5లక్షలకు పెరిగింది. ఇది కేవలం ప్రభుత్వం చేత కాని తనానికి నిదర్శనం అన్నారు.

**చక్కెర ఫ్యాక్టరీల మనుగడను మంట కలిపారు:**

మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో రైతుల జీవితాలను అస్తవ్యస్తంగా చేసిన ఘనతను జగన్‌రెడ్డి ప్రభుత్వం దక్కించుకుందని లోకేష్ శివమెత్తారు. నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు చక్కెర ఫ్యాక్టరీలు అప్పుల పాలైతే ఆదుకున్నారు. పెట్టుబడులు తగ్గించుకొనుటకు చంద్రబాబునాయుడు నాడు సేంద్రీయ వ్యవసాయం అమలు చేసారని కానీ నేడు పరిస్థితి ఆగయ్యగోచరంగా మారిందని ధ్వజమెత్తారు. రైతు బాధల గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. 'స్కీం పెట్టు కోట్లు కొట్టు'అన్నట్లు ప్రభుత్వం తీరు మారిందన్నారు.

**మీటర్లు పెడితే పగుల గొట్టండి**

అసలే రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక, పెట్టుబడులు పెట్టలేక వ్యవసాయంమానుకోలేక రైతన్నలు తల్లడిల్లుతుంటే ఇప్పటికే విద్యుత్ చార్జీలతో సతమతమౌతున్న రైతులకు వ్యవసాయ మోటార్లకు సంబంధించి 'మీటర్లు పెడతారట' అదే జరిగితే వ్యవసాయానికి ఉరి బిగించినట్లే అన్నారు. ఎక్కడైనా మీటర్లు పెడితే రైతులు పగుల గొట్టండి. మీకు అండగా తెలుగుదేశం ఉంటుంది. తిరగబడనిదే ఈ ప్రభుత్వానికి పాలకులకు బుద్ధిరాదని లోకేష్ పిలుపు నిచ్చారు.

వార్త

పోరాడి సాధించిన విజయాలే అత్యంత ప్రీతిపాత్రమైనవి.

-హెచ్.డబ్ల్యు. బీచర్

# ప్రాణాలు తీస్తున్న వీధికుక్కలు!

పట్టపగలు జనారణ్యంలో కుక్కల గుంపు దాడిలో నాలుగేళ్ల బాలుడు మృత్యువాతపడ్డాడు.ఇదెక్కడో అడవుల్లోనో, నిర్జన ప్రదేశంలోనో జరిగిందికాదు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో ఆదివారం మధ్యాహ్నం జరిగింది ఈ ఘోర సంఘటన. రెక్కాడితే డొక్కాడని దంపతులు నిజామాబాద్ జిల్లా నుంచి కడుపుచేతపట్టుకొని భాగ్యనగరానికి వచ్చి పని చేసుకుంటున్నారు. వారి నాలుగేళ్ల కుమారుడిపై గుంపులుగా వచ్చిన వీధికుక్కలు చుట్టుముట్టాయి. జంతువును వేటాడినట్లు ఒక్కసారిగా విరుచుకుపడ్డాయి. ఎక్కడపడితే అక్కడ కొరికాయి. పులినోట చిక్కిన లేడి పిల్లలా తప్పించుకోలేని దీనపరిస్థితి ఆ చిన్నారిది. నడిరోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేస్తున్న ఆర్తనాదాలు అరణ్యరోదనగా మిగిలిపోయాయి. ఎవరూ అడ్డుకొని కాపాడలేకపోయారు. తీరా తండ్రి వచ్చి అడ్డుకునే సరికి జరగాల్సింది జరిగిపోయింది. రక్తపుమడుగులో రోడ్డుపై కొన ఊపిరితో కొట్టుకుంటున్న బాలుడిని తండ్రి భుజానవేసుకొని ఆగమేఘాలపై ఆస్పత్రికి చేరినా ఫలితం దక్కలేదు. ప్రాణాలు పోయాయి. హృదయవిదారక దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో చూసిన ఎంతటి బండగుండె అయినా కన్నీటిపర్యంతంకాక తప్పదు. కుమారుడిపై గంపెడు ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. ఎవరు ఏమిచ్చినా, మరెన్ని ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ఆ తల్లిదండ్రుల గర్భశోకాన్ని తీర్చలేవు. కుక్కల దాడిలో మరణించడం ఇది మొదటిదికాదు, చివరిది కూడా కాకపోవచ్చు. ఎన్నో జరుగుతున్నాయి. కుషాయిగూడాలో గతంలో ఇలాంటి సంఘటనలో ఎనిమిదేళ్ల బాలికను వీధికుక్కలు అత్యంత దారుణంగా కొరికి చంపాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న అడవి తక్కెళ్లపాడు గ్రామంలో గతంలో ఇలాంటి ఘోర సంఘటనే చోటు చేసుకున్నది. దంపతులు ఇరువురు కూలిపని కోసం వెళ్లిన సమయంలో ఇంటిముందు ఆడుకుంటున్న వారి నాలుగేళ్ల కుమారుడిపై కుక్కల గుంపు దాడి చేసి ఇష్టానుసారంగా కొరికి చంపేశాయి. ఆ సమయంలో ఆ బాలుడు చేసిన ఆర్తనాదాలు ఎవరి గుండెను కరిగించలేకపోయాయి. అంతకుముందు విశాఖపట్నంలో ఒక ఇంటిముందు ఉన్న ఒకటిన్నర సంవత్సరం శిశువును వీధికుక్కలు మూకుమ్మడిగా దాడిచేసి ముఖం నుంచి కాలిగోటి వరకు దాదాపు రెండువందలయాభై గాట్లతో బీభత్సం సృష్టించాయి. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కొరకడంతో చిన్నారి పొట్టనుంచి పేగులు కూడా బయట పడ్డాయి. ఇలా ఎందరో ప్రాణాలను హరిస్తున్నాయి. ఇక దాడుల సంగతి అటుంచితే కుక్క కరిస్తే తద్వారా వ్యాపించే రేబీస్ వ్యాధి ప్రాణాంతకంగా తయారవుతున్నది. కుక్క కాటుతో వచ్చే రేబీస్ వ్యాధితో సంభవిస్తున్న మరణాలు అధికశాతం భారతదేశంలోనే ఉన్నాయి. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్నోసార్లు హెచ్చరించింది. వ్యాధి నిరోధక అనువైన టీకాలను సామాన్యులందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించడంలేదు. తెలుగురాష్ట్రాల్లో అనేక ఆస్పత్రుల్లో కుక్క కరిచిన తర్వాత జరగాల్సిన చికిత్సకు అవసరమయ్యే మందులు లేవనే చెప్పొచ్చు. తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ వీధికుక్కల బెడద నానాటికి పెరిగిపోతున్నది. 2021లో ఇరవైనాలుగువేలమంది కుక్కకాటుకు గురికాగా 2022నాటికి అది ఎనభైవేలకు పైగా పెరిగిపోయింది.మొత్తం తెలంగాణలో ఇరవై, ఇరవైఐదు లక్షలవరకు వీధి కుక్కలు ఉండవచ్చునని అంచనా. హైదరాబాద్‌లోనే ఐదులక్షల డెబ్బైఐదువేల వీధికుక్కలున్నట్లు మున్సిపల్ అధికారులు చెప్తున్నారు. వీటిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేస్తున్నట్లు రికార్డుల్లో రాసుకుంటున్నా పెరుగుతున్న కుక్కల సంఖ్యను పరిశీలిస్తే వాస్తవాలకు దూరంగా ఆ లెక్కలు ఉన్నాయేమోననిపిస్తున్నది. కుక్కల పునరుత్పత్తి ప్రక్రియను నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమానికి ఈ ఐదేళ్లలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టారు. హైదరాబాద్‌లో నాలుగు లక్షల కుక్కలకుపైగా స్టెరిలైజేషన్ చేసినట్లు అధికారికంగానే ప్రకటిస్తున్నారు. ఇక రేబీస్ నిరోధక టీకాల కొనుగోలు, సరఫరా అంతా ఒకమిథ్యగా మారిపోతున్నది. కోట్లాది రూపాయల వ్యయం చేసి కొన్నట్లు చెప్తున్న మందులు మాత్రం అందుబాటులో ఉండడం లేదు.వీటి కొనుగోళ్లలో కూడా అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అటు మున్సిపాలిటీలు కానీ, ఇటు పంచాయతీలు కానీ నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోకపోవడంతో పెరిగిపోతున్నాయి. గ్రామాల్లో మనుషులపైనే కాదు పశువులపైన, గొర్రెలు, మేకలపై కూడా దాడులు చేసి తీవ్రంగా నష్టంచేస్తున్నాయి.తెలుగురాష్ట్రాల్లో అనేక మంది బాలబాలికలతోపాటు ఎంతోమంది ఈ కుక్కలబారిన పడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదనే వాదన జరుగుతున్న సంఘటనలకు బలం చేకూరుస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు దేశంలోని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శక సూత్రాలను త్రికరణశుద్ధిగా అమలుకు అన్నిస్థాయిల్లో ప్రయత్నాలు జరగాలి.ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరంఉంది.రేబీస్ చికిత్సకు అవసరమైన అన్ని మందులు మండల, కేంద్రాల్లోని అన్ని ఆస్పత్రుల్లోనూ అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాట్లు, తద్వారా వచ్చే రేబీస్‌వ్యాధి మరెందరినో కబళించకతప్పదు.

యుద్ధ సమయంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ బ్యారన్

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగని చోట, తగనిమాట చెప్పకుండా ఉండటం కూడా అంతే అవసరం.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### వీధి కుక్కల బెడద

గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది.ప్రధానంగా కాలనీలలో వీధి కుక్కల సంచారంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా సంచరిస్తూ,వింత అరుపులతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వీటి కాటుకు గురవుతున్న వారి సంఖ్యరోజురోజుకు పెరిగిపోతోంది. ప్రతి రోజు ఏదో ఒకచోట కుక్కకాటుకు గురైన వార్తలే వినిపిస్తున్నాయి. నిన్నటి వరకూ కుక్కలు కరిచేవి. ఇప్పుడు పసిపిల్లల ప్రాణాలు తీస్తున్నాయి. మూగజీవులను ఏమీ చేయవద్దని చెప్పే పెద్ద మనుషులు, అవి పిల్లల ప్రాణాలు తీస్తుంటే నోరు మెదపకపోవడం శోచనీయం. అధికారులు చోద్యం చూస్తున్నారు ఇప్పటికైనా అధికారులు మేల్కొని కుక్కల నియంత్రణకు తగు చర్యలు చేపడితే బాగుంటుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### దేశంలో రోజుకో రాజకీయ వేడి

రాష్ట్రాభివృద్ధి, ఢిల్లీ మేయర్ ఎన్నిక మూడు సార్లు వాయిదా పడి సుప్రీంకోర్టు జోక్యంతో ఒక కొలిక్కి వచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్‌ద్వారా అక్కడిఇతర ప్రజాప్రతినిధుల్నిఎన్నికకు ముందే నామి నేట్‌చేసి,వారిసంఖ్యాబలంతో పదవిని లాక్కుందామనుకుంది. అయితే నామినేట్ అయిన సభ్యులకు ఓటింగ్ హక్కు ఉండదు.ఆ నియమాన్ని వేరేలా నిర్వహించి లాభం పొందుదామన్న ఆశని సుప్రీంకోర్టు స్పష్టంగా కొట్టిపడేసింది. ఆ నగరపాలక సంస్థలో మేయర్‌ని ప్రజల ద్వారా ఎన్నికయిన వారికే వారితరపునఎన్నుకునే హక్కుందనినామినేటెడ్ సభ్యులకు అలాంటి హక్కులేదని చెప్పి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడింది. ఢిల్లీ మేయర్ ఎన్నికల విషయంలో బిజెపిని తప్పుపట్టగలం కానీ శివసేన విషయంలో అలాఅనలేం.ఈ కేసు కూడా సుప్రీం దగ్గరకు చేరింది. ఏతావాతా అనుకునేదేమిటంటే దేశంలో రాజకీయంగా అనవసరపు వేడి పెరిగింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వేసవి జాగ్రత్తలు

రాష్ట్రంలో వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరినెల నుండే ఎక్కువగానమోదు అవుతున్నాయి.ఆరోగ్యశాఖ తగు సూచనలు ఇవ్వాలి. వడగాలులు ఇంకా ఎక్కువగా అయ్యే అవకాశం ఉంది. కరోనాసమయంలో వలే ఆరోగ్యసూత్రాలు పాటించాలి.చంటిపిల్లల నుండి వృద్ధుల వరకు శారీరకంగా ఎండ వేడికి తట్టుకోలేనివారి గురించి ప్రభుత్వం ఆలోచించి నూతనసంక్షేమపథకం ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### విద్యాసంస్థల్లో కుల వివక్ష?

ప్రతిష్టాత్మక జాతీయ విద్యాసంస్థలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు నాలుగురోజుల వ్యవధిలో ఆత్మహత్యలకు పాల్పడటం కలవరపరుస్తోంది.ఒత్తిడినంతటినీ అధిగమించి ఐఐటిలలో సీటు సంపాదించడం సాధారణ విషయంకాదు.ఇలాంటి ముగ్గురు విద్యార్థులు ఈ నెల ప్రతిష్టాత్మక బాంబే మద్రాస్ ఐఐటిలు, కాలికట్ ఎన్ఐటిలో ప్రాణాలు తీసుకున్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో వ్యవస్థాగతఅసమానతలు,వివక్ష,విద్యకు సంబంధించిన తీవ్రమైన ఒత్తిడి బలవన్మరణాలకు ప్రధాన కారణమని ప్రాథమికంగా తేలింది.ఇందులో ఒక విద్యార్థి కులం ఆధారంగా తీవ్ర వివక్షకుగురవడం, ర్యాగింగ్‌వల్లే దర్శన్ బలవన్మరణానికి పాల్పడ్డాడంటున్నతోటివిద్యార్థులు,అక్కడిఅధ్యాపకుల వాంగ్మూలాన్ని తీసుకుని దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయించడం అత్యవసరం. ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సైతం సంస్థాగత అసమానతలు, వివక్ష కొనసాగుతున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు.ఇప్పటికైనా పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ద్వంద్వ ప్రమాణాలు తగదు!

ముఖ్యమంత్రిగారు పన్నుల భారం పెంచి ప్రజలకు చేసింది ఏమీ లేకపోగా తరచూ తమ పార్టీ నేతలను ప్రజల మధ్యకు వెళ్లమంటున్నారు.మరి అదే ప్రతిపక్షాలు వెళుతుంటే పలు ఆంక్షలు పెట్టి వారిని వేధింపులకు గురిచేస్తున్నారు. బెయిల్ మీద ఉన్న ముఖ్యమంత్రి రాజకీయ అధికారంతో ప్రత్యర్థులపై తప్పుడు కేసులు బనాయించి, వేధింపులకు గురి చేయడం సబబు కాదు. ఇంకా అధికారంలో కొనసాగేది కొద్దికాలమే! ఇలాంటి దుర్మార్గపు పోకడలకు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగర పాలక సంస్థలు స్మశానాల్లో శవ దహనానికి మూడు నుండి ఐదు వేల దాకా పేద, గొప్పా అన్న బేధం లేకుండా అధికారికంగా వసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నాపాలకులు వెనకడుగు వేయకపోవడం ఆందోళనకరం. పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి. ప్రజల నుండి భారీగా వసూలు చేసే పన్నులను ఈ ఉచిత సేవలకు వినియోగించాల్సి ఉంది.

-ఎన్. రామారావు, శ్రీకాకుళంజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న ధరలను నియంత్రించలేరా?

*ప్రభుత్వమే తమ వద్ద నిలువ ఉన్న ధాన్యాన్ని విదేశీ మారకద్రవ్యం కోసం అమ్ముతుంది. ఈ లాభాపేక్ష లేకుండా నిల్వపెట్టిన సరుకులను మార్కెట్లోకి తరచుగా విడుదల చేస్తే ధరల పెరుగుదల నుంచి ప్రజలను కాపాడవచ్చు. ఇప్పటికే భారతదేశం నుండి ఇతర దేశాలకు యువత ఎక్కువ శాతం వలసపోతుంది. 36శాతం ప్రజలు ఇతర దేశాల్లో నివసించడానికి ఇష్టపడుతున్నారని ఇంటర్నేషనల్ సంస్థ ఒకటి పేర్కొంది. దేశంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులున్నాయని ప్రజలు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వాలు మాత్రం ఎన్నికలపైనే దృష్టి కేంద్రీకరించి ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.*

**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**

భారత ఆర్థిక వ్యవస్థ పర్చేసింగ్ పవర్ ప్రాపర్టీ (పిపిపి) లెక్కలను బట్టి 3.36 ట్రిలియన్ డాలర్ జిడిపితో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. డాలర్ మారక ద్రవ్య విలువను బట్టి చూసినా భారత్ 691.87 బిలియన్ డాలర్ల జిడిపితో ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉంది.నేటి భారత ఆర్థికవ్యవస్థ పెరుగుదలకు సేవల రంగమే దోహదపడుతున్నప్పటికీ పనిచేసే జనాభాలో మూడింట రెండువంతుల మంది వ్యవసాయంలోనే నిమగ్నమై ఉన్నారు.ప్రపంచ బ్యాంకు తలసరి ఆదాయ ప్రాతిపదికన నాలుగు విధాలుగా విభజించింది. నిమ్మవర్గ దేశాలు తలసరి వార్షిక ఆదాయం 875 డాలర్ల కంటే తక్కువగా ఉండడం, అల్ప మధ్యస్థ ఆదాయ వర్గ దేశాల తలసరి వార్షిక ఆదాయం 875-3465 డాలర్ల మధ్య ఉండడం, అధిక మధ్యస్థ ఆదాయవర్గ దేశాల తలసరి ఆదాయం 3465-10,725 డాలర్ల ఉన్నాయి. అధిక ఆదాయ వర్గ దేశాల తలసరి వార్షిక ఆదాయం 10,726 డాలర్ల కంటే ఎక్కువగా ఉండడం. 2005 భారత తలసరి వార్షిక ఆదాయం 720 డాలర్లు. కనుక భారత్ నిమ్మ ఆదాయవర్గ దేశంగా పరిగణించబడుతుంది. దేశ పారిశ్రామిక జనాభాలో 58శాతం మంది ప్రాథమిక రంగంలో నిమగ్నమై ఉన్నారు. స్థూల జాతీయ ఉత్పత్తిలో 19.4 శాతం ఆదాయం వీరి ద్వారా లభిస్తుంది.ఉక్రెయిన్ యుద్ధప్రభావంగా ప్రపంచవ్యాప్తంగానే కార్మిక వ్యవస్థలపై ప్రభావం చూపింది. ప్రాశ్చాత్య దేశాలేకాకుండా దక్షిణాసియా కూడా దీనిబారిన పడింది. శ్రీలంక ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉంది. వివిధకారణాల వల్ల పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ కూడా క్షీణదశకు చేరుకుంది. బంగ్లాదేశ్ ఎకానమీ మాత్రం చాలా విషయాల్లో రాణిస్తుంది.సవాళ్లను కూడా ఎదుర్కొంటుంది. దక్షిణాసియా దేశాల్లో భారతదేశ ఆర్థిక వ్యవస్థ మిగతా వాటికన్నా మరింత స్థిరంగా మెరుగైన స్థితిలో ఉంది.అయితే ఇతర దక్షిణాసియా దేశాలతో భారత్‌ను పోల్చలేం అని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం పాశ్చాత్య దేశాల ఆర్థిక వ్యవస్థలో క్షీణదశ ఉంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం పురోగమిస్తుంది. కానీ భారత ప్రజల వ్యక్తిగత ఆదాయం పాశ్చాత్య దేశాల స్థాయికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుంది. భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో ఎన్నో ఏళ్ల ప్రభుత్వ సామ్యవాద విధానాన్ని ఆచరించడమే కాక ప్రైవేట్ సెక్టార్ విదేశీ వాణిజ్యం విదేశీ పెట్టుబడులను నియంత్రించింది.1990 మొదలు ఆర్థిక సంస్కరణల ద్వారా ప్రభుత్వం విదేశీ వ్యాపారంపై నియంత్రణలు తగ్గించి మార్కెట్ వ్యవహారాలను సులభతరం చేసింది. అయితే ప్రభుత్వ ఆధీనంలోని పరిశ్రమలను ప్రైవేటీకరణ మాత్రం నెమ్మదిగాసాగుతుంది. పెరుగుతున్న జనాభాకు మౌలిక వసతుల కొరత, పెరుగుతున్న అసమానత, నిరుద్యోగం 1980 నుండి పది శాతం మాత్రమే తగ్గినా పేదరికం ఇవన్నీ భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న ఆర్థిక సామాజిక సమస్యలు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం పరిస్థితుల



కారణంగా కొన్ని దేశాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ యేడాదిలో మాంద్యం మరింత తీవ్రంగా ఉండవచ్చునని ఆర్థికనిపుణులు హెచ్చరిస్తున్నారు. 2022 ప్రపంచ వృద్ధిరేటు 2.2 శాతం, 2023లో ఇది 2.7శాతానికి పడిపోతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నిరుడు అక్టోబరులోనే వెల్లడించింది. ఈ లోగా డలర్ సాధారణంగానే బలపడుతుంది. 2008- 09 ఆర్థిక మాంద్య కాలంలో డాలర్ సూచి 71 నుంచి 89కి పెరిగింది.ఆ తర్వాత కిందికి వచ్చింది.అంటే సాధారణంగా మాంద్యం సమయంలో డాలర్ తొలుత బలపడి తర్వాత బలహీన పడుతుంది. విదేశాలపై ఉన్నట్టే ఒకవేళ భారత్‌పైన మాంద్య ప్రభావం ఉంటుందని భావించినా ఆర్థిక మాంద్యకాలం నుంచి విదేశీ పెట్టుబడులు భారత్‌లో విశేషంగా ప్రవహించి ఆ ప్రభావం కొన్నాళ్లు కొనసాగుతుందని చరిత్ర చెబుతుంది.2008-09 ఆర్థిక సంక్షోభ సమయంలో భారత్ నుంచి 1200 కోట్ల డాలర్ల మేర ఈక్విటీ వెనక్కి తరలిపోయింది. 2009లో మార్చి, జూన్ మధ్య తిరోగమనం పట్టడంతో తిరిగి ఈక్విటీ రూపంలోపెట్టుబడులు భారత్‌లోనికి రావడం మొదలయ్యాయి. అదేయేడాది మార్చి, డిసెంబర్ కాలంలో 1800 కోట్ల డాలర్ల మేర విదేశీ పెట్టుబడులు భారత్‌లోకి వచ్చాయి. దీన్నిబట్టి మాంద్యప్రభావం తీవ్రరూపం దాల్చడానికి స్వల్పకాలమే ఉంటుందని చెప్పవచ్చు.రష్యా,ఉక్రెయిన్ యుద్ధం ఈ యేడాదిలో ముగిస్తే చమురు ధరలు మళ్లీ పెరిగే అవకాశం లేకపోలేదు. అంతర్జాతీయ మార్కెట్లో భారత్ రూపాయి కొంతకాలంగా పతనమవుతూ వచ్చింది. డాలర్ బలపడడం ముడి చమురు ధరలు విపరీతంగా పెరగడం, విదేశీ పెట్టుబడులువెనక్కి తరలిపోవడమే ఇందుకు ప్రధాన కారణాలు.గత సంవత్సరకాలంగా నిత్యావసరాల ధరలు అన్ని పెరిగిపోతుంటే ప్రభుత్వం చేష్టలు డిగి ఉండిపోయింది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వ చర్యలు మాత్రం ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవని నిపుణులు అంటున్నారు.దేశంలో ప్రజలందరికీ కావాల్సిన నిత్యావసరాలను మనమే పండిస్తున్నాం. కావున ధరలు పెరగకూడదు. కానీ జరుగుతున్నది అదే. మార్కెట్ తాలూకూ కొనుగోళ్లు, అమ్మకాలు సాఫీగా జరగడానికి బాధ్యత వహించాల్సిన ప్రభుత్వాలే స్వయంగా వ్యాపార వర్గాల అనుకూలతలను చూడడం వల్ల వ్యాపారులు ఇష్టానుసారంగా సరుకులు నిల్వ చేస్తూ కొరతలను సృష్టిస్తూ ధరలను పెంచుతున్నాయి. పైగా ప్రభుత్వమే తమ వద్ద నిలువ ఉన్న ధాన్యాన్ని విదేశీ మారకద్రవ్యం కోసం అమ్ముతుంది. ఈ లాభాపేక్ష లేకుండా నిల్వపెట్టిన సరుకులను మార్కెట్లోకి తరచుగా విడుదల చేస్తే ధరల పెరుగుదల నుంచి ప్రజలను కాపాడవచ్చు. ఇప్పటికే భారతదేశం నుండి ఇతర దేశాలకు యువత ఎక్కువ శాతం వలసపోతుంది.36శాతం ప్రజలు ఇతర దేశాల్లో నివసించ డానికి ఇష్టపడుతున్నారని ఇంటర్నేషనల్ సంస్థ ఒకటి పేర్కొంది. దేశంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులున్నాయని ప్రజలు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వాలు మాత్రం ఎన్నికలపైనే దృష్టి కేంద్రీక రించి ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# సెల్ మత్తులో యువత చిత్తు

**ఐ.పి.రావు**

నేటి ప్రపంచానికి పెను సవాలుగా పరిణమించిన నూతన నిశబ్ద సమస్య సెల్ వినియోగం. ఎంతో మంచికి దోహదం చేస్తుంది అని భావించిన సెల్‌ఫోన్ నేడు ఇదో పెద్ద సమస్యగా మారుతుంది. ముఖ్యంగా యువత జీవితాలను ప్రభావితం చేస్తుంది. శారీరక మానసిక అనారోగ్యాలకు కారణమవుతున్నది. మనదేశంలో సగటున యువత రోజుకు 9 గంటలకుపైగా సెల్ వాడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఐదు గంటలు దాటి సెల్‌వాడితే 'సెల్ అడిక్షన్'గా భావించాలని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు.8-12 సంవత్సరాల పిల్లలు రోజురోజుకు 8 గంటలు సెల్ వాడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దేశంలో 4.7 శాతం జనాభా రోజుకు 9 గంటలు సెల్ మత్తులో జోగుతున్నారు. దీంతో భవిష్యత్తులో యువత శారీరక మానసిక అసహజ లక్షణాలతో అనారోగ్యాలకు గురవుతున్నారు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో భారత్‌లో ప్రజలు 12 శాతం సెల్ అడిక్టెడ్‌గా మారనున్న నేపథ్యంలో ఇకనైనా తల్లిదండ్రులు తమ పిల్లల సెల్ వినియోగంపై దృష్టి సారించాలి. లేకపోతే పెను అనారోగ్యాలతోపాటు, అసాంఘిక శక్తులుగా మారే అవకాశం కనబడుతుంది. ఇప్పటికే బ్రిటన్‌లో 10శాతం జనాభా సెల్ అడిక్టెడ్ అయ్యారు. సెల్ వినియోగంతో ప్రపంచ కుగ్రామంగా మారి అనేక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలు మనకు అందుబాటులోకి వచ్చాయి. కానీ అదే సమయంలో యువత, పిల్లలు, సోషల్ మీడియాలో సంచరిస్తూ వారి భవిష్యత్తును పణంగాపెట్టడం, కెరీర్ పాడుచేసుకుంటున్నారు. కరోనా కాలంలో 'ఆన్‌లైన్ చదువులు' పేరిట సెల్‌ఫోన్లు ప్రతీ ఒక్కరికీ చేరువైంది. ముఖ్యంగా విద్యార్థుల చేతిలో ఆయుధంగా మారింది. చదువుల మాట అలావుంచితే ఎక్కువ మంది వీడియోగేమ్స్, పోర్న్‌సైట్లు, రకరకాల వెబ్‌సైట్లు చూస్తూ కాలక్షేపం చేయడం జరుగుతుంది.చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు, స్నేహాలపై శ్రద్ధపెట్టకపోవడం పెద్ద లోపం. తల్లిదండ్రులతో కలిసి ఉన్నా, ఎవరి సెల్‌తో వారు కాలక్షేపం చేయడంతో, వారి మధ్య ఉండే ప్రేమ, అనురాగం, మానవీయ కుటుంబ సంబంధాలు క్షీణించి, చివరికి ఒంటరి



జీవితాలుగా దుర్భరం అవుతున్నాయి. చివరికి పెళ్లిళ్లు వద్దు, ఒంటరి జీవితాలు ముద్దు అనే స్థాయికి నేటి యువత దిగజారడం బాధాకరమైన విషయం. అలాగే ఇతరులు వ్యక్తిగత జీవితంలో ప్రవేశించి,అనేక జీవితాలను అస్తవ్యస్తం చేయడం జరుగుతుంది.అక్రమ సంబంధాలు, సైబర్‌క్రైమ్, టెర్రరిజం, మత్తుదందాలకు సెల్ ఆలంబనగా మారుతుంది. ఫేక్‌న్యూస్,ఫ్లాష్ న్యూస్ వంటి సమాచారాలతో తప్పుడు ప్రచారంచేయడం, సమాజంలో రకరకాల ఉద్రిక్తతలకు కారణం అవుతుంది.ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముఖ్యంగా కరోనా కాలంలో సెల్ ఎంత ఉపయోగపడిందో, సరైన పద్ధతిలో వాడకపోతే అంతకంటే ప్రమాదాలకు కారణం అవుతుంది అందరూ గ్రహించాలి. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాల్లో సంచరిస్తున్న పిల్లలారా, యువత తమ కెరీర్ మలచుకోవడంలో ఈ నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి.మంచి ఉన్నతస్థాయిలో ఉండేవిధంగా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలి. ఇప్పటికే కొంతమంది సృజనాత్మకతతో ముందుకు సాగుట అభినందనీయం.అయితేఎక్కువ మంది సెల్ దుర్వినియోగం చేస్తున్నారు. బాత్‌రూంలో కూడా నూటికి 40 శాతం మంది, పడుకునే వరకు 71 శాతం మంది సెల్ వాడకం చేస్తున్నారు అని సమాచారం. దీంతో శారీరక మానసిక అశాంతికి లోనవుతున్నారు.ముఖ్యంగా తరచూ చికాకు పడటం, కోపానికి గురవుతున్నారు.సెల్‌ఫోన్ వినియోగం కూడా చట్టానికి అనుగుణంగా ఉండాలి. లేనట్లయితే శిక్షలకు గురయ్యే పరిస్థితి ఉంది అని ప్రతి వినియోగదారులు గ్రహించాలి. ఫేక్ న్యూస్,వివక్షత, ఉద్రిక్తతలకు కారణం అయ్యే సమాచారం, విద్వేష ప్రసంగాలు ప్రసారం చేయరాదు. ఫార్వర్డ్ చేయరాదు. ప్రభుత్వం నిషేధించిన వెబ్‌సైట్లు,యాప్‌లు, వ్యక్తులు, సంస్థలతో సంబంధాలు కలిగి ఉండరాదు. ముఖ్యంగా మనకు తెలియని వారితో సమాచారసంబంధాలు కలిగిఉండరాదు.ఏమైనాతప్పుడు సమాచారం,బెదిరింపులు మన దృష్టికివచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.అవసరమైనన్యాయపరమైన సలహాలు సూచనలు తీసుకోవాలి. నేటి బాలలే రేపటి పౌరులు అని అంటారు.కావున నేటితరాన్ని సక్రమమార్గంలో పయనించడానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి,మంచి మేధావులుగా తయారవడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు తమదైనరీతిలో కీలకపాత్ర పోషించాలి. ●

# మావోల మరణ మృదంగం ఇంకానా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మతిలేని మావోయిస్టుల మరణ మృదంగం కొనసాగుతోంది. హింసా ఘటనలు పెచ్చరిల్లుతున్నాయి. ప్రపంచం గొప్ప పరివర్తన చెంది పయనిస్తుండగా ఈ వికృత అనాగరిక, అహేతుక మారణకాండ ఏ రకంగా ఆమోదించదగ్గ అంశమవుతున్నదన్న వివేకం మరిచి దశాబ్దాలుగా ఇలా అంధత్వంతో సాగితే ఏ ప్రజలకు మేలు జరుగుతోంది? ఇది మిలియన్ డాలర్ల ప్రశ్న! తాజాగా ఛత్తీస్‌గఢ్ రాజ్‌నంద్‌గావ్, బీజాపూర్ జిల్లాల్లో ముగ్గురు భద్రతా జవాన్లను పొట్టన పెట్టుకున్నారు. ఒకే రోజు ఈ రెండు జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో మావోయిస్టులు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారు.రాజ్‌నంద్‌గావ్ జిల్లా బోకతలాబ్ పోలీసుస్టేషన్ పరిధిలోని గొందియా చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసులపై ఉదయమే దాడి చేయగా ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే మరణించారు. వారి ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేశారు. అలాగే బీజాపూర్ జిల్లాలో ఓ వివాహ వేడుకలో పాల్గొన్న జవాన్ గొంతుకోసి కిరాతకంగా హతమార్చారు. బీభత్సం సృష్టించారు. పన్నీరాం అనే జవాన్ బెల్జార్ అనే గ్రామంలో బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లగా అక్కడే మావోయిస్టులు అతడిని హతమార్చారు. ఇది ఏ రకమైన 'వర్గకసి' అనిపించుకుంటుందో, ఎలాంటి మర్యాదనో మావోయిస్టులకే తెలియాలి. ఓవైపు అనేక మంది మావోయిస్టులు లొంగిపోతుండగా, అరెస్టు అవుతుండగా ఆ ఉద్యమం పట్ల విరక్తి చెందిన వారు విరమించుకుంటుండగా ఇలా హత్యాకాండకు పాల్పడితే ఏటి అర్థం?ఇవి నైరాశ్యంతో చేసిన దాడులని భావించాలి. ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవలనే 34 మంది మావోయిస్టులు లొంగిపోయినట్టు పోలీసులు ప్రకటించారు. వీరిలో కొందరు కీలక మావోయిస్టులు, లక్ష రూపాయల రివార్డు గల నలుగురు మావోలు పురుషులు-స్త్రీలు ఉన్నారు. జన మిలీషియా, దండకారణ్య గిరిజన (ఆదివాసీ) రైతు కూలీ సంఘం నాయకులు, లోకల్ గెరిల్లా స్క్వాడ్ (ఎల్‌జిఎస్) దళసభ్యులు సైతం లొంగిపోయిన వారిలో ఉండటం గమనార్హం. ఒక ప్రముఖ పత్రిక కథనం ప్రకారం ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఒడిశా రాష్ట్రంలోని ఒక్క మల్కన్‌గిరి జిల్లాలోనే ఇటీవలకాలంలో 900 మంది మావోయిస్టు మిలీషియా కార్యకర్తలు పోలీసులకు లొంగిపోయారు. ఈ క్రమంలో ఆయుధాలు-యూనిఫారాలు సైతం పోలీసులకు అప్పగించారు. క్రియాశీలక కార్యకర్తలు మావో కార్యక్రమాల పట్ల తమకు విశ్వాసం లేదని, తమ జీవితాలను వారు బాగుపరచలేరని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ఇది కేవలం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఏఒబి, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ తదితర ప్రాంతాలలోనే కాదు అంతటా కనిపిస్తున్న దృశ్యం. వినిపిస్తున్న మాటలు. ఛత్తీస్‌గఢ్‌లో ప్రవేశపెట్టిన 'లోన్‌వరాటు' (మీ ఇంటికి మీరు తిరిగిరండి' అన్న పథకం మావోయిస్టుల్లో చేరిన ఆదివాసీలను విశేషంగా ఆకర్షిస్తోంది.అలా లొంగిపోయిన వారికి పెద్దఎత్తున సహాయసహకారాలు అందిస్తూ జనజీవన స్రవంతిలో వారు గౌరవంగా జీవించేందుకు అవసరమైన వనరులను ప్రభుత్వం కల్పిస్తుండడంతో ఎక్కువ మంది మిలీషియా సభ్యులు, దళ సభ్యులు లొంగిపోతున్నారు. ఈ రకమైన సమాచారం పత్రికల్లో తరచూ కనిపిస్తూనే ఉంది.



ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో సైతం ఈ రకమైన దృశ్యాలు కనిపిస్తాయి. గత డిసెంబర్ ఆఖరులో 34 మంది మిలీషియా సభ్యులు లొంగిపోయినట్టు, వారి వద్ద నుంచి పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు, మరెంతో కీలక సమాచారం సేకరించినట్టు ఆ జిల్లాఎస్పీ సతీష్‌కుమార్ ప్రకటించారు. గత జూన్‌లో మరో 33 మంది మావోయిస్టులు కూడా లొంగిపోయారు. వారిలోనూ కొందరు కీలక మావోయిస్టు సభ్యులు, దళాల్లో పనిచేసిన వారున్నారు. వీరిలో చాలామంది తాము 'అభివృద్ధి'ని కోరుకుంటున్నామని విధ్వంసాన్ని కాదని నిర్ద్వందంగా ప్రకటించడం గమనార్హం. రోడ్లు, పాఠశాలలు, వైద్యసౌకర్యాలు, రవాణా సదుపాయాలు కావాలని కోరుతున్నారు. పెదబయలు, జాడిగూడ తదితర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ప్రజల్లో పెద్ద ఎత్తున 'మార్పు' కనిపిస్తోంది. బయటి ప్రపంచాన్ని దగ్గరగా చూస్తూ తమకూ అలాంటి సౌకర్యాలు సదుపాయాలు ఉండాలని ఆశిస్తున్నారు. ఈ రకమైన భావన కేవలం ఏఒబి, దండకారణ్య ప్రాంతంలోనే కాదు అంతటాకనిపిస్తోంది. ఆదివాసీలు ఈ విధమైన ఆకాంక్షను అనేక మాధ్యమాల ద్వారా వెలిబుచ్చుతున్నారు. లొంగుబాట్ల సమయంలో పోలీసుల ముందు వ్యక్తపరుస్తున్నారు. స్థానిక మీడియా, యూట్యూబ్ ఛానళ్లతో మాట్లాడుతూ యువత ఇదే అభిప్రాయం ముక్తకంఠంతో చెబుతోంది. అభివృద్ధి అంతగా లేని సమయం, సందర్భంలో మావోయిస్టుల మాటలు, పాటలు ఆకర్షించడంతో అటుగా వెళ్లిన వారు ఇప్పుడు కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధి, సౌకర్యాలను తిలకిస్తూ, తమ పిల్లలయినా సౌకర్యవంతంగా, ప్రశాంతంగా జీవించాలన్న ఆశ-ఆకాంక్షలతో మావోయిస్టుల ప్రభావం నుంచి బయటపడుతున్నారు. ఇది పెద్ద ఎత్తున ప్రారంభమవడంతో సాయుధ మావోయిస్టుల కాళ్ల కింద భూమి కంపించసాగింది. ఆదివాసీలపై ఇంతకాలం ఉందనుకున్న పట్టుసడలుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరో పక్క సిఆర్‌పిఎఫ్ క్యాంప్‌లు దండకారణ్యం అంతటా వెలుస్తూ ఉండడంతో, ప్రజలతో వారు మమేకమై వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ఉపాధి మార్గాలు చూపుతూ, వారితో కలిసి వేడుకల్లో పాల్గొనడం పెరగడాన్ని జీర్ణించుకోలేని మావోయిస్టులు ఇలా జవాన్లను హతమారుస్తున్నారు. ఇది మతిఉన్న చర్యగా మెడమీద తలకాయ ఉన్న వారెవరూ భావించరు. ఇన్నాళ్లుగా మావోయిస్టులు చెప్పిందేమిటి? చెబుతున్నదేమిటి? దండకారణ్యంలో సమాంతర ప్రభుత్వం తమ ఆధ్వర్యంలో కొనసాగుతోందని పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నారు. అది పూర్తిగా డొల్ల అని తేలిపోయింది. వందలాది, వేలాది మంది మిలీషియా సభ్యులు లొంగిపోతూ ఉంటే వేలాది సిఆర్‌పిఎఫ్ క్యాంప్‌లు వెలుస్తుంటే సమాంతరం ప్రభుత్వానికి తావెక్కడిది? ప్రజాస్వామ్యంలో విమర్శకు తావుంటుంది తప్ప ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తావు ఉండదు. ఈ మౌలిక విషయాన్ని విస్మరించి మావోయిస్టులు ఇంకా, ఇంకా మరణ మృదంగాన్ని కొనసాగించడంలో ఇసుమంతైనా విజ్ఞత కనిపించదు. ప్రజలు నగరాల్లో, పట్టణాల్లో, పల్లెలు, ఆదివాసీ గూడాల్లో ఎక్కడ ఉన్నా అందరి క్షేమం, సంక్షేమం, అభివృద్ధికోసం పాటుపడటంలో అర్థం, పరమార్థం ఉంది తప్ప హత్యాకాండ,విధ్వంసకాండలో కాదు. పేదల పక్షపాతంతో పనిచేస్తామని చెప్పుకునే వారు ఈ విషయంలో మరింత మెలకువ ప్రదర్శించాల్సిన అవసరముంది. ప్రపంచమిప్పుడు కృత్రిమమేధ, టెక్నాలజీ ఇరుసుపై తిరుగుతోంది. సేవల ద్వారానూ సంపద సృష్టిస్తున్నారు. ఈ గొప్పమార్పును పరిణామాన్ని మావోయిస్టులు పరిగణనలోకి తీసుకోకుండా ఇంకా కాలం చెల్లిన సిద్ధాంతాలు, సూక్తుల ఆధారంగా ప్రణాళికలు రచిస్తే ఎలా? కాలానుగుణమైన మార్పును ఆహ్వానించడం అందరికీ శ్రేయస్కరం! ప్రజాక్షేమం అభివృద్ధి కొరవడినప్పుడు మార్క్సిజంఎందుకు?మావోయిజం ఎందుకు? అన్న ప్రశ్నలు సహజంగానే పెల్లుబుతాయన్న మాటను మావోయిస్టులు ఇప్పటికైనాగ్రహిస్తారని విశ్వసిద్దాం. ●

# రష్యాలో చైనా దౌత్యవేత్త వాంగ్‌యీ పర్యటన

## ఉన్నతస్థాయి నేతలతో భేటీ



## ఉక్రెయిన్ విషయంలో రష్యాకు చైనా మద్దతు?

**మాస్కో, ఫిబ్రవరి 22:** ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్ మొదలై యేడాది పూర్తికానున్నవేళ చైనా ఉన్నతస్థాయి దౌత్యవేత్త వాంగ్‌యీ మాస్కోను సందర్శించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభమైన తర్వాత చైనా నుంచి ఉన్నతస్థాయి దౌత్యవేత్త రష్యాకు వెళ్లడం ఇదే తొలిసారి. గత నెలలోనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్..వాంగ్‌ను విదేశీ వ్యవహారాల సలహాదారుగా నియమించారు. దాంతో, ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. వాంగ్ 8 రోజులుగా అంతర్జాతీయ పర్యటనల్లో ఉన్నారు. ఇప్పటికే ఫ్రాన్స్, ఇటలీ, హంగేరీలను ఆయన సందర్శించారు. జర్మనీలోని మ్యూనిక్‌లో ఇటీవల జరిగిన సదస్సులో కూడా వాంగ్ పాల్గొన్నారు. తాజాగా మాస్కోకు వెళ్లారు. ఈ పర్యటనలో వాంగ్..రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ నికోలాయ్ పత్రు షేవ్‌తో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని చైనా విదేశాంగశాఖ పేర్కొంది. ప్రచ్ఛన్న యుద్ధ(కోల్డ్‌వార్) మనస్తత్వం, కూటమి ద్వారా ఘర్షణలు పడే ధోరణిని వ్యతి రేకించాలని ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చినట్లు వెల్లడించింది. ఈ మాటలు అమెరికాను లక్ష్యంగా చేసుకొని వాడినట్లు అనిపిస్తోంది. నాటో కూటమిలో అమెరికా కీలక భాగస్వామి అన్నది తెలిసిందే. గతంలో ప్రపంచ ఆధిపత్యం కోసం రష్యాతో కోల్డ్‌వార్ జరిపిన నేపథ్యం కూడా అమెరికాకున్నది. బుధవారం రష్యా విదేశాంగమంత్రి లవ్రోవ్‌తోనూ వాంగ్ భేటీ అయినట్లు రష్యా అధికారిక మీడియా టాస్ తెలిపింది. ఓవైపు ఉక్రెయిన్ విషయంలో అమెరికా, రష్యా మధ్య మాటల యుద్ధం..మరోవైపు చైనా నిఘా బెలూన్ల విషయంలో అమెరికా హెచ్చరికలు..ఈ నేపథ్యంలో శత్రువుకు శత్రువు తమకు మిత్రుడు అన్న సంప్రదాయిక సూత్రీకరణ రష్యా, చైనాల మధ్య మైత్రికి కారణం కాగలదని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. చైనా నుంచి రష్యాకు మద్దతు లభించే అవకాశమున్నదని అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇప్పటికే అంచనా వేశారు. ఉక్రెయిన్‌పై ముప్పేట దాడుల కోసం చైనా నుంచి రష్యాకు ప్రమాదకర ఆయుధాలను తరలించే అవకాశమున్నదని కూడా బ్లింకెన్ నుంచి అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ విషయంలో తాము అప్రమత్తంగా ఉన్నామని చెప్పిన బ్లింకెన్.. రష్యాకు సహకరిస్తే తీవ్ర పరిణామాలుంటాయని చైనాను హెచ్చరించారు.



# ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ముగింపులో

## భారత్‌సాయం కోరిన ఫ్రాన్స్

**పారిస్, ఫిబ్రవరి 22:** ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన యుద్ధానికి దాదాపు యేడాది పూర్తికావస్తున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానానికి ముందు కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. యుద్ధాన్ని ముగించేలా సాయం చేయాలని ఫ్రాన్స్ దౌత్యవేత్తలు భారత్‌ను కోరారు. ఆ దేశ దౌత్య వర్గాల కథనం మేరకు భారత్, రష్యా ప్రభుత్వాల మధ్య కీలక సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంబంధాలను వాడుకొని శాంతిని నెలకొల్పేలా సాయం చేయాలని భారత్‌ను కోరాం. కానీ అది సుదీర్ఘ ప్రక్రియ' అని ఆ వర్గాలు వెల్లడించాయి. భారత్-ఫ్రాన్స్ మధ్య మంచి సంబంధాలున్నాయి. దీంతో ఈ రెండు దేశాలు అన్ని రకాల అంశాలపై చర్చించుకొంటాయని ఫ్రాన్స్ అధికారులు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండిస్తూ త్వరలో ఐక్య రాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. దీనికి భారత్ గైర్హాజరయ్యే అవకాశాలపై ఫ్రాన్స్ అధికారులను ప్రశ్నించగా, ఆచితూచి స్పందించారు. భారత్ ఎప్పుడూ ఏదో ఒక పక్షాన చేరాలని అనుకోదని అభిప్రాయపడ్డారు. సమతౌల్యంపైనే ఎప్పుడు ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. మేము భారత రాజకీయ నాయకత్వంతో చర్చలు జరుపుతున్నాం. ఆ దేశ విధానం ఏమిటనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అది ఒక వేళా తీర్మానం ఓటింగ్‌కు గైర్హాజరైనా, ఉక్రెయిన్ సమస్యపై పనిచేస్తుంది. మేం ఇప్పటికే వాస్తవిక ధోరణిలో చర్చలు జరుపుతున్నాం. దాచేందుకు ఏమీ లేదు. ఆ తర్వాత నిర్ణయం వారి ఇష్టం' అని ఫ్రాన్స్ దైత్యవర్గాలు వెల్లడించాయి.

# సిసోడియాను మరో కేసులో విచారించేందుకు

## సిబిఐకి కేంద్ర హోంశాఖ అనుమతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను మరో కేసులో విచారించేందుకు సిబిఐకి కేంద్ర హోంశాఖ అనుమతి ఇచ్చింది. ఫీడ్‌బ్యాక్ యూనిట్(ఎఫ్‌బియు) స్నూపింగ్ కేసులో అవినీతి నిరోధక చట్టం కింద సిసోడియాను విచారించేందుకు కేంద్ర హోంశాఖ బుధవారం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో సిసోడియాతోపాటు ఎఫ్‌బియు డైరెక్టర్, ఇంకా ఇతరుల పాత్రపై దర్యాప్తు చేయడానికి అనుమతి ఇవ్వాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను సిబిఐ కోరింది. అందుకు సానుకూలంగా స్పందించిన సక్సేనా..దానిని కేంద్రం హోంశాఖకు పంపారు. ఈ క్రమంలో హోంశాఖ నుంచి అనుమతి లభించిందని ఎల్‌జి కార్యాలయవర్గాలు పేర్కొన్నాయి.



వివిధ శాఖల ఉద్యోగుల అవినీతి, వారి పనితీరుపై సమాచారం సేకరించి, తగిన చర్యలు తీసుకునేలా సూచనలు చేయడానికి ఎఫ్‌బియును ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వం 2015లో ఏర్పాటు చేసింది. దీని కోసం రూ.కోటి నిధుల్ని కేటాయించింది. 2016 నుంచి ఎఫ్‌బియు పని చేయడం ప్రారంభించింది. అయితే, అవినీతికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడం కోసం 60 శాతంమేర మాత్రమే ఎఫ్‌బియు పని చేసిందని, మిగతా 40 శాతంమేర ఆప్ రాజకీయ అవసరాలు తీర్చడం కోసం పని చేసిందని సిబిఐ ఆరోపించింది. ప్రత్యర్థి పార్టీలపై నిఘా కోసం ఎఫ్‌బియును ఆప్ ప్రభుత్వం ఉపయోగించుకున్నదన్నది సిబిఐ ఆరోపణ. అందుకోసం(రాజకీయ నిఘా కోసం) రూ.36 లక్షలు దుర్వినియోగం చేసిందని కూడా సిబిఐ ఆరోపించింది. ఎఫ్‌బియును నడపడంలో సిసోడియాది కీలక పాత్ర అని సిబిఐ పేర్కొన్నది. తనపై తాజా కేసుపై సిసోడియా స్పందించారు. ప్రత్యర్థులపై కేసులు బనాయించడం, బలహీనుల పిరికి మనస్తత్వానికి నిదర్శనమని సిసోడియా విమర్శించారు. ఆప్ ఎదుగుతున్నాకొద్దీ ఇలాంటి కేసులు వస్తూనే ఉంటాయని ఆయన ట్వీట్ చేశారు. ఆప్ నేతలు సిసోడియాకు మద్దతుగా నిలిచారు. లక్షల కోట్ల రూపాయాల కుంభకోణాలకు పాల్పడినప్పటికీ అదానీ గ్రూప్‌పై ఒక్క ఎఫ్ఐఆర్ కూడా ఇప్పటివరకు నమోదు కాలేదని, కేజ్రీవాల్‌నూ, ఆప్‌నూ చూసి బిజెపి భయపడుతోందని ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాథక్ అన్నారు. 2015కు సంబంధించిన కేసులో ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడమంటేనే అది బోగస్ కేసు అని ఆయన విమర్శించారు. సిబిఐ, ఇడి, ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు తమ నేతలపై 163 కేసులు నమోదు చేయగా, ఏ ఒక్కటీ రుజువు చేయలేకపోయారని ఆప్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఆ రాష్ట్ర పోలీస్‌శాఖ ఎల్‌జి ఆధ్వర్యంలో పని చేస్తుందన్నది గమనార్హం.



# కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే!

## ఎన్నికలపై మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు

**నాగాల్యాండ్,ఫిబ్రవరి 22:** ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో బిజెపిని గద్దెదింపుతూ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే వస్తుందని జోస్యం చెప్పారు. ఈ సంకీర్ణ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తుందన్నారు. కలిసి వచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకొని వెళతామని అన్నారు. మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్న ఆయన ప్రజలే బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ మేరకు నాగాలాండ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ 2024లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృతనంలోని కూటమి ప్రభుత్వం వస్తుందని అన్నారు. తమ పార్టీ ఇతర పార్టీలతో చర్చలు జరుపుతోందని వెల్లడించారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం లేకుండా పోతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి మెజారిటీ రాదని, కాంగ్రెస్, మిత్రపోఆలన్నీ కలిస్తే మెజారిటీ సాధిస్తుందని పేర్కొన్నారు. 100 మంది మోడీలు, అమిత్ షాలు వచ్చినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఖర్గే స్పష్టం చేశారు.' దేశాన్ని ఎదుర్కోగల ఏకైక వ్యక్తిని నేనే, ఇతరులెవరూ నన్ను తాకలేరంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సార్లు అన్నారు. ప్రజాస్వామ్యవాది ఎవరూ ఇలా మాట్లాడరు. మీరు ప్రజాస్వామ్యంలో ఉన్నారని గుర్తుంచుకోండి. మీరు నియంత, నిరంకుశ వ్యక్తి కాదు. ప్రజలనేత ఎన్నుకోబడిన వారు, ప్రజలే మీకు గుణపాఠం చెబుతారు' అని మండిపడ్డారు.

# ప్రపంచదేశాల్లో 67.89 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 67.92 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 22:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. పెరుగుదల స్వల్పమే అయినా చిన్నదేశాల్లో ఈ వైరస్‌పట్ల మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో 67.89 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.92 లక్షలమంది చనిపోయారు. మరో 40,689 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.17 కోట్లవరకూ నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.15 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.86 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.43 కోట్లకుపైగా కరోనాకేసులుంటే16.08 లక్షల మరణాలు సంభవించాయి. మరో 7827 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.57 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.41కోట్లమందికి వైరస్‌సోకింది. వారిలో 15.35 లక్షలమంద ఇచనిపోయారు. మరో 15,586 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమంది కరోనాసోకి వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,45,438 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,58,575 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,982 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.39 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 25,968 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకపైగా నమోదుకాగా మరో 1,19,477 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.



# ఎయిర్ ఇండియా విమానం ఇంజిన్ నుంచి ఆయిల్ లీక్

## స్టాక్‌హోంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్

**స్టాక్‌హోమ్, ఫిబ్రవరి 22:** సాంకేతికలోపంతో ఎయిరిండియా విమానం స్వీడన్ రాధాని స్టాక్‌హోమ్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ అయింది. అమెరికాలోని నెవార్క్ నుంచి ఢిల్లీలోకి 300 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఎయిరిండియా విమానం గాల్లో ఉండగా సాంకేతికలోపం తలెత్తింది. విమానంలోని ఒక ఇంజిన్ నుంచి ఆయిల్ లీక్ కావడంతో దారి మళ్లించినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అత్యవసరంగా స్టాక్‌హోం విమానాశ్రయానికి తరలించారని వివరించారు. పైలట్ సమాచారంతో అప్రమత్తమైన విమానాశ్రయ వర్గాలు పెద్ద సంఖ్యలో ఫైరింజన్లు సిద్ధం చేశాయి. ఆయిల్ లీక్ కావడంతో ఒక ఇంజిన్ పనిచేయడం ఆగిపోయింది. దీంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని స్టాక్‌హోంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. తనిఖీల్లో భాగంగా ఒక ఇంజిన్ నుంచి ఆయిల్ చిమ్మడం గుర్తించినట్లు పేర్కొన్నారు. విమానం పరిశీలన ఇంకా కొనసాగుతోందని చెప్పారు. పైలట్ గమనించడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉండటంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఎయిరిండియా విమానం ఒకదాన్ని దారిమళ్లించారు. న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానంలో వైద్య అత్యవసర పరిస్థితి తలెత్తడంతో లండన్‌లో అత్యవసరంగా దిగింది. కాగా, ఫిబ్రవరి 21 రాత్రి ఢిల్లీ, ముంబయి ఎయిరిండియా విమానం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరడంతో ప్రయాణికులు, సిబ్బంది ఢిల్లీ నుంచి షెడ్యూల్ ప్రకారం విమానం బయలుదేరాల్సి ఉంది. తొలుత రెండున్నర గంటలు ఆలస్యంగా బయలుదేరుతుందని ప్రకటించారు. కాసేపటి తర్వాత 11.35కి షెడ్యూల్ చేసి చివరకు 1.48 గంటలకు విమానం బయలుదేరింది. సిబ్బంది ఆలస్యంగా వచ్చారని, అందువల్లే విమానం నిర్ణీత సమాయనికి బయలుదేరలేదని అధికారులు ఇచ్చిన వివరణపై ప్రయాణికులు మండిపడ్డారు. కట్టుకథలతో మమ్మల్ని ఫూల్ చేశారని ఓ ప్రయాణికుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే పైలట్ ఉన్నట్లుండి అనారోగ్యానికి గురికావడంతోనే విమానం ఆలస్యంగా బయలుదేరినట్లు ఎయిరిండియా ఉద్యోగి ఒకరు తెలిపారు.

# బెంగళూరులో విద్యార్థులు, మహిళా ఉద్యోగులకు

## ఉచిత బస్సు ప్రయాణం



**బెంగళూరు, ఫిబ్రవరి 22:** పాఠశాల విద్యార్థులు, మహిళా ఉద్యోగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందన్నారు. కెఎస్ఆర్‌టిసి వోలోవ బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ హామీ ఇచ్చారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మహిళా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కొత్త పథకంలో భాగంగా విద్యార్థుల కోసం మరిన్ని మినీ బస్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు సిఎం చెప్పారు. ఇక్కో తాలుకాలో కనీసం ఐదు బస్సులు నడిచేలా చూస్తామన్నారు అవసరమైతే దీని కోసం అదనపు నిధులు విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో రవాణా ముఖ్యపాత్ర పోషిస్తుందని బొమ్మై చెప్పారు. అందుకే తాము అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. మహిళా ఉద్యోగులు, విద్యార్థులకు ఉచిత పాసులు ఇస్తామని బడ్జెట్ సమావేశాల్లోనే చెప్పినట్టు గుర్తు చేశారు.



# ముగ్గురు భార్యల సంపాదనతో రాజభోగం!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** ఒక్క భార్యతోనే వేగడం కష్టమంటే ఏకంగా ముగ్గుర్ని పెళ్లాడి వారి సంపాదనతో దర్జాగా బతుకుతున్నాడు ఓ వ్యక్తి. తనను చదరంగం ఆటలో రాజుతో పోల్చుకుంటూ రాజు ఎక్కడైనా కష్టపడతాడా అని ప్రశ్నిస్తున్నాడు అమెరికాకు చెందిన నిక్ డెవిస్. తన ముగ్గురు భార్యలు ఉద్యోగాలు చేసి సంపాదిస్తుంటే అతడు హాయిగా ఇంట్లో ఉండి రాజభోగాలు అనుభవిస్తున్నాడు. పదిహేనేళ్ల కిందట మొదటి భార్యను పెళ్లిచేసుకున్నాడు. ఆమెను ఓ యూనివర్సిటీలో కలిసి తొలిచూపులోనే మనసుపడ్డాడు. ఇక తొమ్మిదేళ్లకిందట ఆమె సమ్మతితోనే జెన్నీఫర్ (32) అనే మరో మహిళను జీవితంలోకి ఆహ్వానించాడు. ముచ్చటగా మూడోసారి ఇద్దరు భార్యల సమక్షంలో డానియేల్ (22)ను మనువాడాడు. ఈ ముగ్గురూ ఒకే ఇంట్లో కలసిమెలిసి అన్యోన్యంగా కాపురాలు చేసుకోవడం విశేషం. నా కల నిజమైంది. ఇది నా అదృష్టం అని మురిసిపోతున్నాడు. ముగ్గురు భార్యలను కలిగి ఉండటం, వారందరూ ఒకే దగ్గర ఉండాలని కోరుకున్నాను, నమ్మశక్యం కాని నా కల నిజమైంది అని అన్నారు. వీరికి ఓ కుమారుడు ఉండగా గతేడాది జూన్‌లో మరో చిన్నారి పుట్టింది. ముగ్గురు భార్యలతో కలిసి ఉండటం అంటే నిక్‌కు చాలా ఇష్టమని జెన్నీఫర్ చెబుతోంది. ఆమె చాలా గొప్ప వ్యక్తి. బుర్రలో బోలెడన్ని తెలివితేటలు ఉన్నాయి. తనంటే నిక్‌కు చాలా ఇష్టం. జెన్నీఫర్‌ను పదేళ్ల కిందట కలిశారు. ముగ్గుర్నీ హ్యాండిల్ చేయడం నిక్‌కు చాలా సులభం. గతేడాది టిఎల్సీ కార్యక్రమానికి ఇద్దరు భార్యలతో హాజరైన నిక్ అక్కడే డానియల్‌ను పెళ్లి చేసుకున్నాడు. అప్పటికే ఆమె గర్భవతి కావడం గమనార్హం.

# జార్ఖండ్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం

**రాంచీ, ఫిబ్రవరి 22:** జార్ఖండ్ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ కేసులు కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న కోళ్లఫామ్‌లో బర్డ్ ఫ్లూ కేసులు వెలుగులోకి వచ్చాయి. బొకారో జిల్లాలోని పౌల్ట్రీ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కావడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. లోహాంచల్‌లోని ప్రసిద్ధ కడక్ నాథ్ కోళ్ల మాంసంలో హెచ్5ఎన్1 వేరియంట్ ఉన్నట్లు నిర్ధారించారు. లోహాంచల్‌లోని ప్రభుత్వ పౌల్ట్రీ ఫారంలో బర్డ్ ఫ్లూ కారణంగా కడక్‌నాథ్ కోళ్లు చనిపోయాయి. అధిక ప్రొటీన్లు ఉండే కడక్ నాథ్ కోళ్లలో ఈ వేరియంట్‌ను గుర్తించారు. ఒక కిలోమీటర్ పరిధిలోని ప్రాంతాలను ప్రభావిత జోన్‌గా ప్రకటించారు. పౌల్ట్రీకి 10 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాల్లో నిఘాను పెంచారు. ప్రభావిత ప్రాంతాల్లో కోళ్లు, బాతుల అమ్మకాలతో పాటు మాంసం అమ్మకాలను కూడా ప్రభుత్వం నిషేధించింది. బర్డ్‌ఫ్లూ విషయంలో రాష్ట్రం అప్రమత్తంగా ఉందని ఆరోగ్య శాఖ అదనపు ముఖ్యకార్యదర్శి అరుణ్ కుమార్ వెల్లడించారు. బొకారో జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లుగా అధికారులు వెల్లడించారు. పెద్ద పౌల్ట్రీ ఫారమ్ కోళ్లు, బాతుల నమూనాలను పరిశీలించడానికి ఓ వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పాటు వ్యాధి సోకిన జోన్‌లో నివసిస్తున్న వ్యక్తుల నమూనాలను సేకరించాలని అధికారులు వైద్య బృందాన్ని ఆదేశించారు. కొన్ని రోజుల పాటు చికెన్, బాతు మాంసాన్ని తినడం మానేయాలని ప్రజలకు హెల్త్ అధికారులు సూచించారు. మనుషుల్లో ఈ వ్యాధి వస్తే, తీవ్రమైన వెన్నునొప్పి, జ్వరం, దగ్గు, శ్వాస ఆడకపోవడం, జలుబు, కఫంలో రక్తం వంటి లక్షణాలు ఉంటాయి. ఎవరికైనా బర్డ్‌ఫ్లూ లక్షణాలు ఉంటే చికిత్స కోసం ముందస్తుగానే ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు.

# ఉక్రెయిన్‌లో జోబైడెన్ పర్యటన వేళ

## ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన రష్యా

**మాస్కో, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సోమవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఉన్న సమయంలోనే..రష్యా అత్యంత శక్తిమంతమైన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి(ఐసిబిఎం)ని పరీక్షించింది. ఇరు దేశాల మధ్య గతంలో జరిగిన ఒప్పందాల నేపథ్యంలో ఈ ప్రయోగం విషయాన్ని ముందే అమెరికాకు కూడా తెలియజేసింది. అత్యంత భారీ క్షిపణిగా పేరున్న ' సర్మత్‌ను రష్యా పరీక్షించిన విషయాన్ని అమెరికా కూడా అంగీకరిస్తోంది. అయితే, ఆ పరీక్ష విఫలమైందని చెబుతోంది. అందుకు తమకు లభ్యమైనా ఫొటో(క్షిపణి పరీక్ష సమయంలో సమీపంలోని వ్యక్తులు తీసిన ఫొటోల్లో ఒకటి) సాక్ష్యాన్ని కూడా చూపుతోంది. అది విఫలమైనందునే




మంగళవారం పుతిన్ తన ప్రసంగంలో ఆ క్షిపణి పరీక్ష గురించి ప్రస్తావించలేదని కూడా అమెరికా అధికారులు విశ్లేషిస్తున్నారు. తన ప్రసంగంలో అమెరికాతో గతంలో చేసుకున్న ' న్యూస్టార్ట్ ఒప్పందం నుంచి తాత్కాలికంగా వైదొలుగుతున్నట్లు పుతిన్ ప్రకటించారు. ఆ ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు పరిమిత సంఖ్యలోనే అణ్వాయుధాలు కలిగి ఉండాలి. పరస్పరం తనిఖీలకు అనుమతించాలి. తాజాగా జరిగిన క్షిపణి పరీక్ష వల్ల తమ దేశానికి ఎలాంటి అదనపు ముప్పు లేదని అమెరికా అంటోంది. కాగా, సర్మత్ ఖండాంతర క్షిపణి పరీక్ష ఇదే ప్రథమం కాదన్నది గమనార్హం. ఈ క్షిపణిని 2016లో మొదటిసారి పరీక్షించారు. గతేడాది ఏప్రిల్‌లోనూ ఈ క్షిపణిని పరీక్షించినట్లు పుతిన్ వెల్లడించారు. 11000 కిలోమీటర్లమేర ఈ క్షిపణి ప్రయాణిస్తుందని అంచనా. 36 మీటర్ల పొడవుండే ఈ క్షిపణి 100 టన్నుల వార్‌హెడ్‌తో గంటకు 25 వేల కిలోమటర్ల వేగంతో దూసుకువెళ్తుంది. ఒకేసారి 16 అణు వార్‌హెడ్‌లను మోసుకువెళ్లగలదు. అవి ఒక్కొక్కటీ ఒక్కో లక్ష్యాన్ని ఛేదించేలా రిమోట్‌తో నిర్దేశిస్తారు. భూమండలం మొత్తాన్నీ సర్మత్ తాకగలదని రష్యా గతంలో ప్రకటించింది.

### పరీక్ష విఫలమైందన్న అమెరికా ఇదే మొదటి పరీక్ష కాదంటున్న నిపుణులు

రష్యా నుంచి ప్రయోగిస్తే అది అమెరికాలోని టెక్సాస్‌ను తుడిచిపెట్టగలదని యుద్ధ నిపుణులు విశ్లేషిస్తున్నారు. నేటి ప్రపంచం అమెరికాను అగ్ర రాజ్యంగా భావిస్తోంది. కానీ, రోదసిలోకి మొదటి అడుగు వేసింది రష్యా అన్నది గమనార్హం. స్పేస్‌లోకి పంపే రాకెట్ సాంకేతికత, యుద్ధాలలో ఉపయోగించే క్షిపణి సాంకేతికత ఒకటేనన్నది కూడా అర్థం చేసుకోవాలి. స్పేస్ రాకెట్లు నిలువుగా ప్రయాణిస్తే, యుద్ధాల్లో ఉపయోగించే క్షిపణులు భూమిపై నిర్దేశిత లక్ష్యాల్ని తాకేలా రూపొందిస్తారు.

# ఢిల్లీ రావాలంటే ఇబ్బందిగా ఉంది

## ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** భారతదేశంలో వాస్తవంగా అవినీతి, మురికి రోడ్లు, కాలుష్యమేనని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి గతంలో అన్నారు. ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధానిలో ట్రాఫిక్ ఉల్లంఘనల ఉదాహరణగా ప్రస్తావిస్తూ ఢిల్లీలోని పరిస్థితిని వివరించారు. తాను ఢిల్లీకి రావడం అసౌకర్యంగా భావిస్తున్నానని అన్నారు. క్రమశిక్షణా రాహిత్యం ఎక్కువగా ఉండే నగరం ఢిల్లీ కావడం విచారణంగా ఉందన్నారు. ఆల్ ఇండియా మేనేజ్‌మంఎట్ అసోసియేషన్ (ఎఐఎంఎ) వ్యవస్థాపక దినోత్సవంలో మూర్తి మాట్లాడుతూ, ఢిల్లీలో ఎవరూ ట్రాఫిక్ నిబంధనలు సరిగా పాటించరని, అందుకే ఇక్కడికి రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. నేను విమానాశ్రయంలో దిగి కారులో హోటల్‌కు వెళ్తున్న సమయంలో మధ్యలో ఎన్నో రెడ్ సిగ్నల్స్ పడ్డాయి. కానీ ఎవరూ వాహనాలు ఆపడం లేదన్నారు. అలాగే ముందుకెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆ సమయంలో కారు, బైక్, స్కూటర్ డ్రైవర్లు ఎలాంటి ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా సిగ్నల్ జంప్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకట్రెండు నిమిషాలు కూడా ఆగకపోతే ఎలా? అంటూ ఆయన అసహనం వ్యక్తంచేశారు. కనీసం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద డబ్బులు వేస్తే అప్పుడైనా ఆగుతారేమోనని వ్యాఖ్యానించారు. సమాజంలో ఎలా ప్రవర్తించాలో చిన్నప్పటి నుంచే పిల్లలకు నేర్పించాలన్నారు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 125, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,257

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 125 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,257కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,560 మంది కోలుకోగా 1935 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,762కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,433కి చేరగా,79,88,891 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,433కి చేరింది.అందులో 67,57,598మంది కోలుకున్నారు.71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,471చేరింది.అందులో 40,32,989మంది కోలుకున్నారు.40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,791కి చేరింది.అందులో 35,56,689 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఉద్ధవ్ థాకరేకు సుప్రీంకోర్టులో షాక్

## ఇసి నిర్ణయంపై స్టేకు కోర్టు నిరాకరణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఉద్ధవ్ థాకరే వర్గానికి సుప్రీంకోర్టులో బుధవారం చుక్కెదురైంది. ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికే అధికారిక పార్టీ గుర్తింపుతోపాటు ఎన్నికల గుర్తు విల్లు, బాణం చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇవ్వాలని ఉద్ధవ్ వర్గం సుప్రీంకోర్టును కోరగా.. అందుకు నిరాకరించింది. అయితే, ఈ అంశంలో సమగ్ర విచారణకు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం అంగీకరించింది. ఈ నెల 17న షిండే వర్గానికి అనుకూలంగా ఇసి ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఉద్ధవ్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఉద్ధవ్ వర్గం పిటిషన్‌పై రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఇసితోపాటు షిండే వర్గాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉద్ధవ్ వర్గం శివసేన(బాలాసాహెబ్ థాకరే) పేరుతోపాటు కాగడా గుర్తుతో త్వరలో జరిగే ఉప ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని సుప్రీంకోర్టు తెలిపింది. మహారాష్ట్ర అసెంబ్లీలో అత్యధిక స్థానాలున్న షిండే వర్గానికే శివసేన అధికారిక గుర్తింపు వర్తిస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇసి నిర్ణయాన్ని ఉద్ధవ్ వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇసి నిర్ణయం లోపభూయిష్టమంటూ పిటిషన్‌లో పేర్కొంది. ఓవైపు షిండేసహా ఆయన వర్గం ఎమ్మెల్యేల అనర్హత అంశం కోర్టు పరిశీలనలో ఉండగా, ఇసి అధికారిక గుర్తింపుపై ఎలా నిర్ణయం తీసుకున్నదని పిటిషన్‌లో ప్రశ్నించారు. అంతేగాక, శాసనమండలిలోనూ, రాజ్యసభలోనూ తమకే మెజార్టీ ఉన్నదని ఉద్ధవ్ వర్గం పేర్కొంది.

# ఆగ్నేయ రైల్వేలో ట్రిప్లింగ్ రైలు మార్గం పనులతో తెలుగు రాష్ట్రాల నుంచి తూర్పు వెళ్లే రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా తూర్పు వెళ్లే రైళ్లను భారీ స్థాయిలో రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఆగ్నేయ రైల్వేలో, ఖరగ్‌పూర్ డివిజన్, నారాయణఘర్-భద్రక్ రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న ట్రిప్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే నాన్-ఇంటర్లాకింగ్ సాంకేతిక పనులు జరుగుతున్నందున ఈ మార్గంమీదుగా తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేస్తారు. అలాగే ఇంకొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు తెలిపారు. ఈ నెల 23, ఫిబ్రవరి 02 తేదీల్లో శాంత్రగచ్చి నుంచి మంగళూరు సెంట్రల్ బయల్దేరే నెంబర్ 22851, ఈ నెల 25, మార్చి 4 తేదీల్లో మంగళూరు సెంట్రల్ నుంచి శాంత్రగచ్చి బయలుదేరే నెంబర్ 22852 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది. అలాగే ఈ నెల 28న , షాలీమార్ నుంచి చెన్నై సెంట్రల్‌కు బయల్దేరే నెంబర్ 22825, మార్చి 01న చెన్నై సెంట్రల్ నుంచి షాలీమార్‌కు బయల్దేరే నెంబర్ 22826 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 28, మార్చి 1 నుంచి 5 వరకు హౌరా నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 12245, మార్చి 02, 03, 05 తేదీల్లో బెంగుళూరు నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 12246 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 26, 28 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 12704, ఈ నెల 28, మార్చి 02 తేదీల్లో హౌరా నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 12703 ఫలక్‌నుమా-సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 26 మార్చి 05 తేదీల్లో తిరుపతి నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 20890, ఈ నెల 25, మార్చి 04 తేదీల్లో హౌరా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 20889 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 26, 28 మార్చి 02, 03, 04, 05 తేదీల్లో బెంగుళూరు నుంచి హౌరాకు బయలుదేరే నెంబర్ 12864, ఈ నెల 28 మార్చి 02 నుంచి 6వరకు హౌరా నుంచి బెంగుళూరు బయల్దేరే నెంబర్ 12863 సూపర్‌ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 26, మార్చి 05 తేదీల్లో బెంగుళూరు నుంచి జసిధికు బయల్దేరే నెంబర్ 22305, ఈ నెల 24, మార్చి 03 తేదీల్లో జసిధి నుంచి బ ఎంగుళూరు బయల్దేరే నెంబర్ 22306 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 28, మార్చి 03 తేదీల్లో బెంగూళూరు నుంచి అగర్తల వెళ్లే నెంబర్ 12503, మార్చి 05న అగర్తల నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 12504 సూపర్ ఫాస్ట్ ఎక్స ప్రెస్ రైళ్లను,

ఈ నెల 28న విల్లుపురం నుంచి ఖరగ్‌పూర్ వెళ్లే నెంబర్ 22604, మార్చి 02, ఖరగ్‌పూర్ నుంచి విల్లుపురంకు బయల్దేరే నెంబర్ 22603 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మార్చి 02న, సికింద్రాబాద్ నుంచి డిబ్రుఘర్ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07046, మార్చి 02న బెంగుళూరు నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22888 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈనెల 28న, హౌరా నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22887 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మార్చి 03, 05 తేదీల్లో హైదరాబాద్ నుంచి షాలిమార్‌కు బయల్దేరే నెంబర్ 18046 మార్చి 05, 06 తేదీల్లో షాలిమార్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 18045 ఈ స్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మార్చి 03న, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832, మార్చి 01, హౌరా నుంచి శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు బయల్దేరే నెంబర్ 22831 సూపర్‌ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. మార్చి 02న కన్యాకుమారి నుంచి డిబ్రుఘర్ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 15905, ఈ నెల 28న, డిబ్రుఘర్ టౌన్ నుంచి కన్యాకుమారికు బయల్దేరే నెంబర్ 15905 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మార్చి 04న సికింద్రాబాద్ నుంచి గౌహతి వెళ్లే నెంబర్ 12513 ఎక్ స్ప్రెస్‌ను మార్చి 02న గౌహతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 12514 ఎక్స్‌ప్రెస్ రైళ్లను,

మార్చి 04న, విల్లుపురం నుంచి పురులియాకు బయల్దేరే నెంబర్ 22606 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 06న, పురులియా నుంచి విల్లుపురంకు బయల్దేరే నెంబర్ 22605 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మార్చి 05న శాంత్రగచ్చి నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22855 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 06న తిరుపతి నుంచి శాంత్రగచ్చికు బయల్దేరే నెంబర్ 22856 ఎక్స్‌ప్రెస్ రైళ్లను,

హౌరా నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22863 ఎక్స్‌ప్రెస్ రైలును, మార్చి 08న, బెంగుళూరు నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22864 ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దుచేశారు. అలాగే ఈ నెల 26, 28 తేదీల్లో బెంగుళూరు నుంచి హౌరా బయల్దేరే నెంబర్ 12246 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును కటక్, జరోలీ, రాజ్‌ఘర్ సవన్, టాటానగర్, ఖరగ్‌పూర్‌లో మీదుగా మళ్లించారు.

# అట్టహాసంగా టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రామిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి నామినేషన్

## - హాజరైన మాజీ మంత్రులు ఎంపిలు, ఎమ్మెల్యేలు
## - భారీగా తరలి వచ్చిన టిడిపి శ్రేణులు

**అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన టీడీపీ శ్రేణుల మధ్య పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి రామిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి గురువారం నగరంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ (ఎఫ్‌ఎసి)కు నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులతోపాటు మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప, బికె.పార్థసారధి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యేలు జితేంద్ర గౌడ్ హనుమంతరాయ చౌదరి, వైకుంఠం ప్రభాకర్ చౌదరి తదిర టిడిపి ముఖ్య నాయకులు హాజరయ్యారు. మొదట సంగమేష్ నగర్‌లోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కోలాహలం మధ్య నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తదితరులు కేశవ్ తదితరులు మాట్లాడుతూ..రాబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి రామిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం అరాచకాలకు ఈ ఎన్నికల ద్వారా చరమగీతం పాడాలని టీడీపీ శ్రేణులను కోరారు. ప్రతి కార్యకర్త ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఓటర్ల పట్ల జాగ్రత్త వహించాలని అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఓటర్లు అందరూ తనకు ఓటు వేసి గెలిపించాలని నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యలను, జాబ్ క్యాలెండర్, క్రమం తప్పకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చే విధంగా పోరాడుతానని హామీ ఇచ్చారు. శాసనమండలిలో నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, దేవళ్ల మురలీ, టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్, ఆలం నరసానాయుడు, దిసభ్య క మిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీధర్‌చౌదరి, నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, టిడిపి అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


నామినేషన్ దాఖలు చేస్తున్న రామిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి

# సామాన్యులు ఎన్నికైతేనే ప్రజాస్వామ్యానికి మనుగడ

## - అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్సీలైతే పెద్దల సభ గందరగోళమే
## - మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్
## - అట్టహాసంగా పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి నామినేషన్



**అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బ్యూరో** అటు పార్లమెంటు, ఇటు శాసనసభలో మతోన్మాదులు, కార్పోరేట్లు 90 శాతం మంది ఉన్నారని ప్రజా సమస్యలు మాట్లాడే నాయకుడే కరువయ్యాడని మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం బుధవారం జిల్లా కేంద్రంలో అట్టహాసంగా సాగింది. ముందుగా గుత్తి రోడ్డు చలమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఎస్టీయు, యూటిఎఫ్, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి , కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జల్లి విల్సన్‌తోపాటు ఎమ్మెల్సీలు వెంకటేశ్వర్ రావు, షాజ్జో, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతులనాగరాజు, ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి జోసెఫ్ సుధీర్‌బాబు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, ఎస్టీయురాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, యుటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి గోగమూర్తి ఇన్సాఫ్ రాష్ట్ర నాయకుడు జాఫర్, ఎఐఎస్‌ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకుడు వేమయ్య యాదవ్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు రాంభూపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉపాధ్యా యులు, నిరుద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కారం కావాలంటే ప్రజా సేవ పట్ల అంకిత భావం,క్రమశిక్షణ కలిగిన నాయకత్వం అవసరమన్నారు. పార్లమెంటు, శాసనసభ, శాసనమండలిలో మతోన్మాదులు, కోటీశ్వరులు, బడా పారిశ్రామిక వేత్తలు ప్రజా ప్రతినిధులుగా కూర్చోని ప్రజా ధనాన్ని వృథాగా ఖర్చు చేస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామాంజినేయులు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, ఎఐఎస్‌ఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, మాజీ రాష్ట్ర నాయకులు నారాయణస్వామి, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, కర్నూలు జిల్లా నాయకుడు గిడ్డయ్య, నంద్యాలజిల్లా నాయకుడు రంగానాయుడు, కడప జిల్లా నాయకుడు నాగసుబ్బారెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు శ్రీరాములు, రమణ, రాజేష్‌గౌడ్, మల్లికార్జున, కుల్లాయ్‌స్వామి, చిరంజీవి, సంతోష్‌కుమార్, ఆనంద్‌కుమార్, ఆరు జిల్లాల ఎస్టీయు, యూటిఎఫ్‌అధ్యక్షులు, కార్యదర్శిలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధించాల్సిన అవసరం పోలీసులకు ఏముంటుంది

## - టిడిపి ఉనికిని చాటుకోవడానికే బురదచల్లే ప్రయత్నం

## హోంమంత్రి తానేటి వనిత

**కాణిపాకం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసులు వారి వారి విధులు, బాధ్యతలు నిర్వహిస్తున్నారని, ఎవరిపైనో కక్ష్య సాధించాల్సి న అవసరం పోలీసులకు ఏముంటుందని రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత అన్నారు. బుధవారం ఆమె సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు, బాధ్యతలు నిర్వర్తించిన పోలీసులే ప్రస్తుతం తమ వైకాపా ప్రభుత్వంలో కూడా వారి వారి బాధ్యతలు, విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి బాధ్యతలు నిర్వహిస్తూ ఎక్కడా ఏతప్పు, పొరబాబు జరుగ కుండా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎవరిపైనో కక్ష్య సాధించాల్సి న అవసరం, రాజకీయం చేయాల్సి న అవసరం పోలీసులకు ఏముంటుందని తెలిపారు. పోలీసులు వారి విధులను మాత్రమే నిర్వహిస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. అయితే ప్రతిపక్షంలో వున్న టీడీపీ ఏదో రకంగా ప్రభుత్వంపై బురద చల్లాలి కాబట్టి వారు చేసిన దాడిని సమర్థించుకోవడం కోసం తిరిగి పోలీసుల పైనా, ప్రభుత్వంపైనా బురదచల్లే కార్యక్రమం చేపట్టారని మంత్రి తానేటి వనిత విమరి ్శంచారు. కోర్టు ఆదేశాల మేరకు టీడీపీ నేత పట్టాభిరామ్‌ను ఆస్పత్రికి తరలించడం జరిగిందని, అక్కడ ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించి ఎటువంటి దెబ్బలు ఏమీ లేవని కేవలం చెయ్యి మాత్రమే బెణికిందని వైద్యులు స్పష్టం చేస్తూ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగిందన్నారు. దీన్ని బట్టి వాళ్ళు చెబుతున్నదంతా అసత్యాలని అర్థమవుతోందని మంత్రి తెలిపారు. ప్రజల్లో ఎలాగూ వారికి సానుభూతి లేదని, మీడియా ద్వారానైనా ఏదో ఒకటి మాట్లాడి ఒక ఇష్యూ చేసి ప్రజల నుండి సానుభూతి సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇటీవల నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు స్పందన శూన్యమని, అక్కడ ఏమీ లేదు కాబట్టి ప్రతి పక్షపార్టీగా వున్న టీడీపీ రాష్ట్రంలో తమ ఉనికిని చాటుకోవడానికి హైడ్రామా చేస్తోందని మంత్రి వనిత విమరి ్శంచారు. అలాగే తమ ప్రభుత్వం శాసనమండలిని రద్దు చేయాలన్న సీఎం తీసుకున్న నిర్ణయాని ్న కేంద్రానికి తెలియజేయడం జరిగిందని ఆమె తెలిపారు. అయితే కేంద్రం ఈవిషయమై ఎటువంటి నిర్ణయం తీసుకోనందున ప్రస్తుత పరిస్థితుల్లో శాసనమండలిలో వున్న ఖాళీలను భర్తీ చేయాల్సి న బాధ్యత వున్నందున ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు మంత్రి తానేటి వనిత తెలిపారు.


కాణిపాకంలో విలేకరులతో మాట్లాడుతున్న రాష్ట్రష హోంమంత్రి తానేటి వనిత



# అనంతపురం పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో టిడిపి సర్వసభ్య సమావేశం

## సమావేశంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర నాయకులు

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** అనంతపురం నగరం రాంనగర్‌లోని టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆధ్వర ్యంలో టిడిపి సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులు, మాజీ మంత్రి నిమ్మలకిష్టప్ప, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావులకేశవ్, మాజీ ఎమ్మెల్యేలు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, ఈరన్న, హనుమంతరాయ చౌదరి, కళ్యానదుర్గం ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు, అనంతపురం మాజీ మేయర్ మదమంచి స్వరూప, ఆలం నరసానాయుడు, తలారి ఆదినారాయణ, శ్రీధర్‌చౌదరి, సుబ్రహ్మణ్యం, ఈటె స్వామిదాస్, మారుతికుమార్‌గౌడ్, విజయశ్రీరెడ్డి, సంఘతేజశ్విని సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అద్భుత పాలనకు సిఎం జగన్మోహనరెడ్డి శ్రీకారం

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విప్లవాత్మక సంస్కరణలు, పథకాలు అమలుచేస్తూ సరికొత్త అద్భుతపాలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు, అనుమంచిపల్లి గ్రామాలలోని సచివాలయ కన్వీనర్లు, గృహా సారధులకు బుధవారం ఏర్పాటుచేసన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రామ సచివాలయ వ్యవస్థను వాలంటీర్ల ఏర్పాటుతో సరికొత్త పాలన జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు తీసుకువెళ్ళాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత ప్రభుత్వానికి నేటి మన ప్రభుత్వానికి మధ్యగల తేడాను ప్రతి ఒక్కరికి వివరించి చెప్పాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా గ్రామ వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి అర్హతవున్న ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించటంలో సంపూర్ణ విజయం సాధించామని అన్నారు. గ్రామ వార్డు వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సేవలనుప్రజలకు చేర్చటంతోపాటు ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న దుష్టశక్తులను తిప్పికొట్టటంలో గృహ సారధులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్ళే గృహ సారధులే వైఎస్‌ఆర్‌సిపి రథసారధులని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. బుధవారం స్టీల్‌ప్లాంట్ ఆడిటోరియంలో నిర్వహించిన అన్నవరం, బూదవాడ, రెడ్డినాయకతండ, త్రిపురవరం, కె అగ్రహారం, ముక్త్యాల, జయంతిపురం, రావిరాల గ్రామాల సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిక్షణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గృహసారధుల పనితీరునుబట్టి భవిషత్తులో వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చెయ్యాలన్నారు. కాగా సమావేశంలో నియోజకవర్గ వైసిపి యువనాయకులు సామినేని వెంకటకృష్ణప్రసాదు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారధులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల క్రీడామైదానంలో ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభించనున్న రాష్ట్రస్థాయి మహిళ ఆహ్వాన కబడ్డీపోటీల గోడపత్రికలను బుధవారం ప్రభుత్వవిప్ ఉదయభాను ఆవిష్కరించారు. తన దివంగత సోదరుడు ఎస్‌విఎం ప్రసాదు మెమోరియల్ పేరుతో ఈపోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# బిసిలకు చంద్రబాబు మోసం చేస్తే సిఎం జగన్ న్యాయం చేస్తున్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, ఫిబరవరి 22 ప్రభాతవార్త బ్యూరో** బిసిలకు చంద్రబాబు మోసం చేస్తే.. సీఎం జగన్ న్యాయం చేస్తున్నారని, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో దక్కుతోందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైసీపీ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మంగమ్మ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలతో కలిసి ఎన్నికల అధికారికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ నాయకులతో కలిసి నామినేషన్లను దాఖలు చేశారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ తరుపున పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మంగమ్మ, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రామచంద్రారెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్న ఘనత ముఖ్యమంత్రికి దక్కుతోందన్నారు. అత్యధిక స్థానాలు బిసి, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించి కేవలం 4 స్థానాలు మాత్రమే ఓసిలకు కేటాయించారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు బిసిల పేరు చెప్పుకుని వారిని మోసం చేశారని విమర్శించారు. బిసిలకు ఈ స్థాయిలో ప్రాధాన్యత గతంలో ఎవరూ ఇవ్వలేదని అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అంతకు మునుపు వైసీపీ అభ్యర్థులు నగరంలోని సంగమేశ్వర సర్కిల్ నుంచి జిల్లా ప్రజా ప్రతినిధులు ముఖ్య నేతలతో కలిసి అట్టహాసంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు తరలి రావడంతో ఆ ప్రాంతమంతా వైసీపీ శ్రేణులతో నిండిపోయింది. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, తిప్పేస్వామి, వై.వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి, శంకర్‌నారాయణ, సిద్దారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు వెన్నపూస గోపాల్‌రెడ్డి, శివరామిరెడ్డి, కల్పలత రెడ్డి, ఇక్బాల్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఆర్టిసి రీజనల చైర్మన్ మాల్యవంతం మంజుళ,రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరిత, రాష్ట్ర రజక అభివృద్ధికార్పోరేషన్‌చైర్మన్ మీసాల రంగన్న, అహుడాచైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజినేయులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్‌మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతోపాటు పెద్ద ఎత్తున వైసీపీ ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.


మంత్రితో కలిసి నామినేషన్ దాఖలు చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

## గాయపడిన వైస్ ఎంపిపిని పరామర్శించిన ఎమ్మెల్యే

**కదిరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** కదిరి రూరల్ మండల వైఎస్ ఎంపింపి ఆనంద్‌నాయక్, అతని భార్య మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా బుధవారం కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆర్డిటి వైద్య శాలకు వెళ్లి వైస్ ఎంపిపి, అతని భార్యను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏ చిన్న కష్టం వచ్చినా నాయకులకు, కార్యకర్తలకు వెన్నంటే ఉంటానన్నారు. తీవ్ర ప్రమాదం ఎదురైతే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి తోట అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా అగ్రిబోర్డు మెంబర్, సర్పంచు మణికంఠ నాయక్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా జగ్గయ్యపేట

## మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధికి చిరునామాగా జగ్గయ్యపేట పట్టణంలో నిర్మాణాత్మక పనులు జరుగు తున్నాయని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. బుధవారం పట్టణంలోని సీతారామపురంలో నిర్మాణంలోవున్న సిమెంట్ రోడ్డు పనులను, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్న విధానాలను కమిషనర్ ఉలిసి శివకోటేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టనున్నామన్నారు.

ప్రస్తుతం ప్రధానంగా రోడ్డు, డ్రైన్ల నిర్మాణాలపై దృష్టి సారించామన్నారు. జగ్గయ్యపేటను స్వచ్ఛ జగ్గయ్యపేటగా తీర్చిదిద్దుతామన్నారు.

కాగా చైర్మన్ పర్యటనలో వైసిపి నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాసింజర్ రైలుకు తప్పిన ప్రమాదం

## - రైలుపై పడ్డ విద్యుత్ సరఫరా అయ్యే ఇనుపకడ్డీ

**కుప్పం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** కుప్పం సమీపంలోని కర్ణాటక రాష్ట్రం మారికుప్పం నుంచి బెంగళూరు మధ్య తిరిగే పాసింజర్ రైలుకు బుధవారం ఘోర ప్రమాదం తప్పింది. వందలాది ప్రయాణీకులతో వెళ్తున్న రైలుపై భాగంలో బోగీలకు హైటెన్షన్ విద్యుత్ తీగలనుంచి సరఫరా అయ్యే విద్యుత్ ఇనుప కడ్డీ ఉన్నట్లుండి రైలు బోగీపై పడింది. దీంతో ఒక్కసారిగా లోకో పైలట్ (డ్రైవర్) ఇంజన్ నిలుపుదల చేసి రైలును ఆపేశారు. సమీపంలోని టేకల్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరాను నిలిపేయడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. మారికుప్పం నుంచి బెంగళూరుకు మధ్యాహ్నం పాసింజర్ రైలు బయలుదేరింది. మార్గమధ్యంలో కర్ణాటకలోని బేత్రాయనహాల్లి వద్ద ఒక్కసారిగా విద్యుత్ సరఫరా అయ్యే ఇనుప కడ్డీలు బోగీపై పడ్డాయి. దీంతో విద్యుత్ తీగలు చేతికందే విధంగా కిందకు తెగిపడడంతో ప్రయాణీకులు కొంత ఆందోళనకు గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంతో వ్యవహరించి విద్యుత్ సరఫరా నిలుపుదల చేయించారు.అనంతరం రైల్వే అధికారులు సంఘటనా స్థలిని పరిశీలించారు రాత్రి మరమ్మత్తుల అనంతరం రైలుకు డీజిల్ ఇంజను తగిలించి బెంగళూరుకు తరలించారు. దీంతో రాత్రి బెంగళూరు నుంచి కుప్పం మీదుగా వెళ్లే పలు రైళ్లు కొంత ఆలస్యంగా నడిచాయి.


రైలు బోగీపై పడి ఉన్న విద్యుత్ సరఫరా ఇనుప కడ్డీ

# ఆంధ్రా సరిహద్దు జె అన్నవరం గ్రామంలో గణిత ప్రయోజన వేదిక ఆవిష్కరణ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని జె అన్నవరం గ్రామంలో బుధవారం గణిత ప్రయోజన వేదిక-4ను మండల విద్యాశాఖ అధికారి ధారావత్ రవీంద్ర ఆవిష్కరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు సరిహద్దుల్లోగల జె అన్నవరం గ్రామంలోని ప్రభుత్వపాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా గణిత విస్తృతితో భాగంగా ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఎంఈఓ రవీంద్ర అభినందించారు. పాఠ్యాంశాల మాధ్యమం మారటంతో గణిత అంశాలను కూడా ఆంగ్లంలో రాయిస్తున్న గణితోపాధ్యాయులు గోవిందనను పాఠశాల హెచ్ఎం భూక్యా శ్రీనివాసరావు కొనియాడారు. గ్రామ కూడలిలో గల గోడలపై గణిత అంశాలను రాయటం కేవలం పాఠశాల విద్యార్థులకే కాకుండా పూర్వ విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. కాగా ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ధారావత్ హరిబాబు, రామచంద్రరావు, ఉపాధ్యాయులు కెవి రమణారావు, అక్కి ఉపేంద్ర, చల్లా శ్రీదేవి, విజయలక్ష్మి, నాగేశ్వరరావు, వెంకట్రామ్, పలువురు బాల బాలికలు తలిదండ్రులు పాల్గొన్నారు.

# సాధారణ డిగ్రీతో అసాధారణ జీవితావకాశాలు

## విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ సదస్సు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** నేటి సమాజంలో నెలకున్న విద్యావిషయక, ఉద్యోగ-ఉపాధులకు సంబంధించిన ప్రాధాన్యతల్లో సాధారణ డిగ్రీతో కూడా అసాధారణ జీవితావకాశాలు ఏవిధంగా సాధించుకోవచ్చుననే అద్భుత విషయాలపై ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జెఆర్సీ-విశ్వభారతి కళాశాలలో పాలకవర్గం ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక కౌన్సిలింగ్ సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కెవిఎస్ రమేష్, వైస్-ప్రిన్సిపాల్ జల్లా తిరుపతిరావు పర్యవేక్షణలో ప్రసంగిస్తున్న లార్స్ ఓవర్సీస్ సంస్థ ప్రతినిధులు సతీష్, దినేష్ డిగ్రీ తర్వాత ఏమిటి అనే విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. సైన్స్, ఆర్ట్స్ విద్యార్థులకు డిగ్రీ తర్వాత ఏఏ కోర్సులు ఇండియాలో, ఫారెన్‌లో ఉద్యోగ పరంగా బాగున్నాయో వివరించారు. సామాన్య డిగ్రీ చదివిన విద్యార్థి కూడా లండన్, అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి దేశాలలోగల మంచి విద్యా సంస్థల్లో ఎలా సీటు సంపాదించవచ్చో తెలియజేస్పారు. అలాగే అన్ని దేశాల్లో తమ సంస్థకు సంబంధించిన సొంత కార్యాలయాలు ఉన్నాయని, విద్యార్థులకు సీటు వచ్చేవిధంగా గైడ్ చెయ్యటమే కాకుండా కోర్స్, కాలేజ్ సెలక్షన్ తదుపరి ఉద్యోగం ఇప్పించే వరకు తమ సంస్థ బాధ్యత వహిస్తుందని తెలిపారు. విద్యార్థులు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తిచేశారు. ఎనలిటికల్ మేనేజ్‌మెంట్ కోర్సులు, డేటాబేస్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. రెస్యూమ్ ఎలా రూపొందించాలి, ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలనే విషయాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సామాజికవేత్త ధరణికోట వెంకటరమణ, కళాశాల ప్రతినిధులు వివిఎల్ నారాయణరావు, వి కిరణ్, సతీష్ తదితరులు పాల్గొని సూచనలిచ్చారు.

# రైతు ఆత్మహత్యపై త్రిసభ్య కమిటీ విచారణ

## కార్యదర్శిపై సబ్‌కలెక్టర్ ఆగ్రహం

**వలేటివారిపాలెం ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండలంలోని పోలినేనిపాలెంలో గత ఆగస్టు 14న బూదాల సుబ్బారావు( 42)అనే రైతు అప్పుల బాధ భరించలేక గ్రామ శివార్లలోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ మేరకు మృతుని భార్య వేణమ్మ ఫిర్యాదు మేరకు అప్పటిలో మృతదేహానికి పోస్టుమార్టమ్‌తోపాటు సంబంధిత అధికారులు శవపంచనామా నిర్వహించారు.అయితే ఆ తరువాత ఈ కేసు సంబంధిత రిపోర్టులు అందలేదన్న కారణంతో మరుగునపడింది.తాజాగా బుధవారం కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక, డీఎస్పీ కండె శ్రీనివాసులు, వ్యవసాయశాఖ ఏడీ శేషగిరిరావులతో కూడిన త్రిసభ్య కమిటీ పోలినేనిపాలెంలో విచారణ చేపట్టారు.



మృత్యువుకు ఆత్మహత్యకు గల కారణాలు, మృతునికి గల అప్పుల వివరాలు, తదితర వివరాలను సేకరించారు. ఈ విషయంలో మృతుని భార్యవేణమ్మతోపాటు కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాల్సిందిగా అధికారులను విజ్ఞప్తిచేశారు.దాదాపు ఏడు నెలలు కావొస్తున్నా తమకు న్యాయం జరగలేదని, కనీసం వితంతు పింఛను కూడా మంజూరుచేయలేదని సబ్‌కలెక్టర్‌కి వివరించారు. మృతుని భార్యకు ఈ నాటికి వితంతు పింఛను మంజూరుకాకపోవడంపై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుపై సబ్‌కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకాలం జరిగిపోయినప్పటికిని అన్ని అర్హతలు ఉన్నప్పుడు,బాధితులకు సకాలంలో పింఛను మంజూరు మంజూరుచేయడంలో జాప్యంపై సంబంధిత సిబ్బందిని ఆమె ప్రశ్నించారు.సచివాలయ పరిధిలోని అర్హులను గుర్తించి సంక్షేమఫలాలు అందించడంలో సచివాలయ సిబ్బంది విఫలం కావడం పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరేశ్వరి,తహసిల్దార్ కెవిబిటి సుందరమ్మ, వ్యవసాయాధికారి హేమంత్‌భరత్‌కుమార్, సీఐ సుబ్బారావు,ఎస్సై సుదర్శన్‌తోపాటు వైసీపీ నేతలు అనుమోలు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## తమిళ మంత్రిని కలిసిన ఎన్ఎల్సి సిఎండీ ప్రసన్నకుమార్

**చెన్నై, జనవరి 22 ప్రభాతవార్త :** తమిళనాడు వ్యవసాయశాఖ మంత్రి ఎం.ఆర్.కె.పన్నీర్‌సెల్వంను ఎన్ఎల్సి ఇండియా సిఎండీ ప్రసన్నకుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం చెన్నై సెక్రటేరియట్‌లో జరిగిన సమావేశంలో ఎన్ఎల్సి ఇండియా ప్రణాళికలు మరియు అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. సిఎండీ ప్రసన్నకుమార్ వెంట గనులశాఖ డైరెక్టర్ సురేష్ చంద్ర సుమన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె.మోహన్ రెడ్డి, ఎన్.సందీప్ బాబు, జాస్పర్ రోజ్ ఉన్నారు.



# కియా ఇండియా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

## - నిరుద్యోగ యువత నైపుణ్యత పెంపొందించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పి.బసంత్‌కుమార్

**పెనుకొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** కియా ఇండియా అందించే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పెనుకొండ మండలంలోని దుద్దెబండ క్రాస్‌లోని కియా ఇండియా ట్రైనింగ్ సెంటర్‌లో సిఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా నిరుద్యోగయువతకు నిర్వహిస్తున్న కియా ఇండియా ఆటో సర్వీస్ టెక్నీషియన్ ప్రోగ్రామ్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ క లెక్టర్ కార్తిక్, కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డాంగ్‌లీ, లీగల్ హెచ్ఓడి యోంగిల్‌మా, టి అండ్ డి హెచ్ఓడి బైంగీ హన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రభుత్వం ఎంతగానోదృష్టి పెట్టిందన్నారు. జిల్లాలో ఉన్న ముఖ్యమైన పరిశ్రమలలో కియా ఇండియా ఒకటి అన్నారు. ఇక్కడ శిక్షణ అందించేందు కోసం మంచి క్లాస్ రూమ్, మంచి ఫ్యాకల్టీ, ల్యాబ్ అటాచ్డ్ ఉండే క్లాస్ రూమ్, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేశారు. శిక్షణ పొంది సరైన నైపుణ్యాలు నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడైనా కూడా నపి చేసేందుదకు వీలు కలుగుతుందన్నారు. పరిశ్రమ రంగం చాలా మారిపోతోందని, ప్రతిరోజుకొత్తకొత్త కంపెనీలు ఏర్పడుతున్నాయని, కంపెనీలు కూడా నిలదొక్కుకునేందుకు మంచి ప్రోడక్ట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని, చైనా, ఫ్రెంచ్‌కంపెనీలు కొత్త టెక్నాలజీతో వస్తున్నాయని, నిరుద్యోగ యువత నైపుణ్యాలతో ఎప్పటికప్పుడు ఆప్‌డేట్ అవుతూ ఉండాలన్నారు. ఇలాంటి శిక్షణ తరగతుల్లో పాల్గొనేందుకు అందరికీ అవకాశం దొరకదని, మంచి శిక్షణ అందించి ఉద్యోగ భరోసా ఇచ్చి స్టైఫండ్ ఇవ్వడం కొద్ది మందికి మాత్రమే అవకాశం దొరుకుతుందన్నారు. శిక్షణ తరగతులను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, ఇది మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందన్నారు. శిక్షణా కాలంలో 100 శాతం దృష్టి పెట్టి పూర్తి స్థాయిలో శిక్షణను ఉపయోగించుకోవాలన్నారు. కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ మాట్లాడుతూ.. ఈ ఆటో సర్వీస్ టెక్నీషియన్ ప్రోగ్రామ్ ఆటో మొబైల్ సిస్టమ్‌లపై క్లాస్ రూమ్ థియరీ, హ్యాండ్ ఆన్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఈ అవకాశం ప్రతి ట్రైనీకి ఉపాధిని పెంచుకోవడానికి జ్ఞానాన్ని ఉపయోగించుకోవడం సహాయపడుతుందన్నారు. కియా ఇండియా ఆటో సర్వీస్ టెక్నీషియన్ ప్రోగ్రామ్ కింద సత్యసాయి యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించింది.

# ట్రాన్స్‌కో, సింగరేణిల్లో సమ్మెపై నిషేధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్‌సంస్థలు, సింగరేణి కాలరీస్‌లో సమ్మెచేయడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ అత్యవసరసర్వీసుల నిర్వహణ చట్టం 1971 ప్రకారం ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లలో సమ్మెను నిషేధించింది. ఈ నిర్ణయం ఈ నెల 25వ తేదీ నుండి వచ్చి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుంది. అదే విధంగా అత్యవసర సర్వీసుల కింద సింగరేణి కాలరీస్‌లో కార్మికులు, ఉద్యోగులు సమ్మె చేయడాన్ని తెలంగాణ సర్కార్ నిషేధం విధించింది. ఇది మార్చి 11వ తేదీ నుండి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుంది. ఈ మేరకు వీటికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ బుధవారం వేర్వేరు ఉత్తర్వులు విడుదల చేశారు.

# బయోలజీ అండ్ మెడిసిన్‌పై అంతర్జాతీయ సదస్సు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** బయోలజీ అండ్ మెడిసిన్‌లో పురోగతి అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యాలయాల సంస్థల ఆధ్వర్యంలో కొత్తూరు మండం చేగూరులోని కన్హా శాంతివనంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సు రెండో రోజు



బుధవారం అడ్వాన్స్ ఇన్ బయోలజీ అండ్ మెడిసిన్‌పై చర్చ జరిగింది. జాతీయ, అంతర్జాతీయ ప్రీమియర్ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల నుండి 14 మంది వక్తలు పాల్గొన్నారు. అధ్యాపకులతో సహా 750 మంది ప్రతినిధులనుద్దేశించి తాజా పురోగతిపై పరిశోధకులు విశ్లేషించారు. జీవ శాస్త్రం, వైద్య రంగంలో తమ పరిశోధనలకు సంబంధిచిన వివిధ అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా యుఎస్ఎకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ టోలెడో ప్రొఫెసర్ ఫ్రెడరిక్ మోడలింగ్ జీబ్రా ఫిష్‌పై మాట్లాడారు. జీబ్రా చేపలు 70 శాతం వాటాను కలిగి ఉన్నందున మాన వ్యాధులు, వాటి నివారణకు జన్యుపరమైన అవసరాన్ని కునే పరిశోధనా సాధనంగా పేర్కొన్నారు. మానవులతో సజాతీయ జన్యువులు, ఎలకలు వాటిపై అధ్యయనం, పరిశోధనలు క్యాన్సర్ చికిత్సా విధానాలపై దృష్టిసారించాలన్నారు. యుఎస్ఎ టోలెడో ఫిజియాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రీతుచక్రవర్తి మాట్లాడుతూ ఇన్‌ఫ్లమేటరీ అర్థరైటీస్ జెటావాక్ చికిత్స కోసం అభివృద్ధి చేసిన వ్యాక్సిన్‌ను ప్రతినిధులకు పరిచయంచేశారు. ఈ సందర్భంగా 14-3-3జీటా అనేకలకమైన ప్రొటీన్ మానవ శరీరంలోని ప్రధాన శారీరక మార్పులకు కారణమని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిధులు దుర్వినియోగం

# రూ.4 వేల కోట్ల ఖర్చుపై ఆడిట్ చేయించాలి

## రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నియోజకవర్గాల్లో స్థానికంగా అవసరమయ్యే పనులను చేపట్టేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతున్నాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు వీటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి బుధవారం ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి ఒక లేఖ రాశారు. తెలంగాణలోని 160 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 2014-15 నుండి 2022-23 ఆర్థిక సంవత్సరం వరకూ నియోజకవర్గ అభివృద్ధి పనులకు గాను దాదాపు 4 వేల కోట్ల రూపాయలను మంజూరు చేసిందని లేఖలో పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం రూపొందించిన విధి విధానాలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఇందులో పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించారు. టెండర్ల ద్వారా పనులు ఏయాల్సి ఉండగా, ఒకే పనిని 5 లక్షల రూపాయలకు మించకుండా ముక్కలుగా చేసి అడ్డదారిలో నామినేషన్ పద్ధతిలో కట్టబెడుతున్నారని ఫిర్యాదు చేశారు. చాలా సందర్భాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మద్దతుదార్లు, పార్టీ సభ్యులకు నామినేషన్ పద్ధతిలో ఇస్తున్నారని, కాంట్రాక్టు పొందిన వారు నాసిరకం పనులు చేస్తున్నా సంబంధిత ఇంజనీర్లు కళ్లు మూసుకుంటున్నారని విమర్శించారు. ఈ విధంగా పెద్ద ఎత్తున ప్రజా ధనం దుర్వినియోగం అవుతోందని, ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక ఈ 9 ఏళ్లలో ఈ నిధుల వినియోగంపై ఎటువంటి ఆడిట్ జరగలేదన్నారు. అదేమని అడిగితే చూస్తాం, చేస్తాం అంటూ అధికారులు సమాధానం ఇస్తున్నారని తప్పుపట్టారు. నిధుల ఖర్చుకు ఎటువంటి లెక్కలూ లేవని, పెద్ద ఎత్తున జరుగుతున్న అవకతవకలు కప్పిపుచ్చుకునేందుకే ఆడిట్ చేయించడం లేదన్నారు. నియోజవర్గ నిధులను నిలుపుదల చేసి వెంటనే ఈ 4 వేల కోట్ల రూపాయల ఖర్చుపై ఆడిట్ చేయించి వాటిని జన బాహుళ్యంలో ఉంచాలని పద్మనాభరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో కోరారు.

# అదానీ వ్యవహారంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

## 25 నుంచి 27 వరకు పాండిచ్చేరిలో జాతీయ సమితి సమావేశాలు

## బిఆర్ఎస్‌తో రాంరాం అనడం కట్టుకథలే: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** భారత ఆర్థిక వ్యవస్థను అతలా కుతలం చేస్తున్న అదానీ వ్యవహారంపై వెంటనే జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని లేదా సుప్రీం కోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. ఈ నెల 25 నుంచి 27 వరకు పాండిచ్చేరిలో సీపీఐ జాతీయ సమితి సమావేశాలు జరగనున్నాయని ఆ సమావేశాల్లో దేశంలోని రాజకీయ పరిస్థితులు, ఎన్నికలపై చర్చిస్తామని తెలిపారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహాతో కలిసి నారాయణ బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అదానీ వ్యవహారంపై ప్రపంచమంతా సీరియస్ అయితే ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాత్రం అదానీకి వ్యతిరేకంగా మాట్లాడే వాళ్ళ నోళ్ళు మూయించేస్తున్నారని నారాయణ మండిపడ్డారు. తక్షణమే అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల వీధి కుక్కలపై గోల ఎక్కువైందని, అంతకు మించి దేశానికి ప్రమాదకారిగా మారిన అదానీ గురించి దృష్టి సారించాలని నారాయణ పేర్కొన్నారు. ప్రపంచ కుబేరుల జాబితాలో అదానీ రెండవ స్థానం చేరడానికి ప్రధాని మోడీ సహాయం లేకుండా సాధ్యం కాదన్నారు. గతంలో అదానీకి అప్పులు ఇవ్వాలని చెప్పిన ప్రధాని మోడీ.. ఆస్ట్రేలియాలో గనులు ఇప్పించారని గుర్తు చేశారు. తాలిబన్ పండించే గంజాయి అదానీకి చెందిన ముంద్రా పోర్టు ద్వారా దిగుమతి చేసుకొని దేశమంతా సరఫరా చేస్తారని నారాయణ చెప్పారు. అందుకు వీలుగా గంగవరం, కృష్ణపట్నం, కారికల్, మచిలీపట్నం తదితర వాటి యజమానుల నుంచి అదానీకి కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం సహకరించిందని నారాయణ తెలిపారు. అదానీ దివాళా తీస్తే బ్యాంకులు, ప్రజలు దివాళా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ కంపెనీ డొల్లతనం బైటపడిందని.. అయినప్పటికీ అదానీ తన మనుషులతో వికీపీడియాలో సైతం కంపెనీ గురించి అబద్దాలను



బుధవారం మీడియాతో మాట్లాతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

రాయించుకున్నారని మండిపడ్డారు. న్యాయవ్యవస్థ నుంచి రిటైర్ అయిన వారికి గవర్నర్ వంటి నామినేటెడ్ పదవులు ఇవ్వడమేంటనీ ప్రశ్నించారు. ఉన్నతస్థాయి పదవుల్లో ఉన్న వారికి తరువాత ఎలాంటి పదవులు రాకుండా చట్టాలు రావల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మంలో కమ్యూనిస్టులు రేవంత్‌రెడ్డి చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నారని.. బీఆర్ఎస్‌తో రాంరాం చెప్పేశారని సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టి, రెండు కలిసిపోతున్నాయని వైరల్ చేశారని అవన్నీ కట్టుకథలే తప్ప వాస్తవం కాదని నారాయణ స్పష్టం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా తెలంగాణ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గట్టిగా ముందుకు వచ్చారని.. బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు వచ్చినా తాము మద్దతిస్తామని అందులో అయోమయానికి గురికావల్సిన అవసరం లేదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా విశాల ప్రాతిపదికన పనిచేయాలనినిర్ణయిం చామన్నారు. త్రిపురలో కాంగ్రెస్‌తో పడకున్నా ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఐక్యంగా పని చేశామని.. తమిళనాడులో కాంగ్రెస్ తాము ఒకే ఫ్రంట్‌లో ఉన్నామని అదే సమయంలో కేరళలో ప్రత్యర్థులుగా ఉన్నామని నారాయణ స్పష్టం చేశారు. ఆయా రాష్ట్రాలనుబట్టి ఎన్నికల ఎత్తుగడలు, ఎన్నికల ఒడంబడికలు ఉంటాయని.. అవి జాతీయ స్థాయిలో బీజేపీ వ్యతిరేక కూటమికి ఆటంకం కలగకూడదనేది తమ విధానమని నారాయణ స్పష్టం చేశారు. అదే పద్ధతిలో తెలంగాణలో ఒక రాజకీయ విధానంతో ముందుకు పోతున్నామన్నారు. మాకు అధికారం రాకున్నా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉండాలని అనుకుంటామని.. తామేమీ సన్యాసులం.. సర్వసంఘ పరిత్యాగులం కాదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జగన్‌మోహన్‌రెడ్డిఅంతదుర్మార్గమైన సీఎంపుట్టలేదని విమర్శించారు.

# నేటితో ముగియనున్న గ్రూప్-3 దరఖాస్తు ప్రక్రియ

## 4.50 లక్షలు దాటిన దరఖాస్తులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో ఖాళీగాఉన్న గ్రూప్-3 ఉద్యోగాల భర్తీ కోసం స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియ నేటితో ముగియనుంది. ఇప్పటి వరకు 4.50 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలో 1003 గ్రూప్-3 ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) గత ఏడాది డిసెంబర్ 30న నోటిఫికేషన్ నంబర్ 29-2022ను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి నిరుద్యోగుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ ఏడాది జనవరి 18 నుంచి స్వీకరిస్తున్నారు. నేటి(ఫిబ్రవరి 23)తో ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ ముగియనుంది. మొదట గ్రూప్-3లో 1003 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా అనంతరం మరో 12 పోస్టులను కూడా జత చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ఈ నెల 16న ఒక ప్రకటనలో పేర్కొంది. దీంతో ప్రస్తుతం 1015 గ్రూప్-3 పోస్టులకు అభ్యర్థులు పోటీ పడనున్నారు.

# అక్రమ రియల్ దందాను అరికట్టండి

## అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

**ములుగు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని సమీప ప్రాంతాల్లో అక్రమ రియల్ దందాను అరికట్టాలని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ఈ మేరకు ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్‌ను బుధవారం కలిసి అక్రమ లేఅవుట్‌లపై, మంగపేట రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గత కొంత



కాలంగా ములుగు జిల్లా కేంద్రంలో వ్యవసాయ భూములను నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్న రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ములుగుజిల్లా కేంద్రంలో డిటిపిసి లేఅవుట్ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లను తొలగించి వాటికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ అనుమతులు లేని ప్లాట్లను కట్టబెడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులైనా సరే నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోక తప్పదని జడ్పీ చైర్మన్ అడిషనల్ కలెక్టర్‌తో స్పష్టం చేశారు. మంగపేట మండలంలోని భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగపేట బిఆర్ఎస్ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ మంగపేట వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, నాయకులు రాజు యాదవ్, ఉడుగుల శ్రీనివాస్, చిట్టమల్ల సమ్మయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజాగర్జన



బుధవారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

## మార్చి 17న హన్మకొండలో ప్రారంభం

## మూడు బృందాలుగా కొనసాగనున్న యాత్రలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం జాతీయ కమిటీ పిలుపుమేరకు మార్చి 17 నుంచి ప్రజా గర్జన యాత్రలు ప్రారంభిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. మూడు బృందాలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్రలకు తనతోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య, జాన్‌వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. కార్పొరేట్ తొత్తుగా మారిన బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ ఉమ్మడి వరంగల్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల ముఖ్యనేతల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మార్చి 17న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సారథ్యంలో హనుమకొండలో ప్రారంభమయ్యే యాత్రను జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమయ్యే యాత్రకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, నాగర్ కర్నూల్ నుంచి ప్రారం భమయ్యే యాత్రకు జాన్‌వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. మూడు బృందాలుగా నిర్వహించే యాత్రలు మార్చి 30వ తేదీ నాటికి హైదరాబాద్‌లోని తుర్కయాంజల్ ప్రాంతానికి చేరుకుంటాయని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే యాత్రల ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. తొమ్మిది శాతంగా ఉన్న ఆర్థిక పురోభివృద్ధి క్రమేణా 7.4శాతం నుంచి ప్రస్తుతం 6.8శాతానికి దిగజారిందని, 2023,24 నాటికి ఇది 6.1శాతానికి చేరుకునే అవవకాశం ఉందని ఐఎంఎఫ్ తెలిపిందన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతుందన్నారు. డిసెంబర్ నాటికి 8.96శాతంగా ఉన్న పట్టణ నిరుద్యోగిత 7.4శాతం నుంచి 7.5శాతానికి చేరిందని చెప్పారు. గ్రామీణ నిరుద్యోగితను పరిష్కరించే ఎంజీఎన్ఆర్ ఈజీఎస్‌కు ఏటా రెండు లక్షల కోట్ల కేటాయింపులు పెంచాల్సి ఉండగా.. తగ్గిస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. దేశంలో కార్పొరేట్ల ఆస్తులు విచ్చలవిడిగా పెరుగుతుండగా ప్రజల జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారుతున్నాయని పేర్కొన్నారు. పార్టీ ఉమ్మడి నాలుగు జిల్లాల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మల్లు లక్ష్మి,ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య,ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, సాదుల శ్రీనివాస్, చక్రపాణి, బండి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సహకార, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే

# ముసాయిదా బిల్లును ఉపసంహరించాలి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** సహకార సంఘాలను, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ముసాయిదా బిల్లును ఉపసంహరిచాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావవేశం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలు అనేవి రాష్ట్ర జాబితాలోని అంశం అని, భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో రాష్ట్ర జాబితాలో ఉన్న 32 అంశాల్లో సహకార సంఘాలు అనేది ఒకటి అని, మంత్రిత్వశాఖ ఏర్పాటుతో సహకార సంఘాలను తన చేతిలోకి లాక్కోవాలని మోదీ ప్రభు త్వం ప్రయత్నించడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఇప్పటికే అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాయని, ఈ బిల్లును లోకసభలోని డిసెంబర్ 7న ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ బిల్లుకు వ్యతి రేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, సహకార విద్యా పీఠం నేత భూమన్న,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరాములు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీసభ్యులు ఎం.డి.సర్దార్, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధర్మానాయక్, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర సహాయ కార్య దర్శి అమీర్‌పేట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తగ్గనున్న ఎరువుల ధరలు

## రూ.200 నుండి 1,200 వరకు..

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** దేశంలో ఎరువుల ధరలు తగ్గనున్నాయి. భారతలోని అతి పెద్ద ఎరువుల తయారీ సంస్థ ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) అన్నదాతలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమైన ఎరువు లైన నైట్రేడ్, పొటాషియాం లేదా పొటాష్, ఫాస్ఫరస్, సల్ఫర్‌ల ధర 200 రూపాయల నుండి 1,200 రూపాయల వరకూ తగ్గుతోంది. కంపెనీ తాను ఉత్పత్తి చేసే ఎరువుల ధరలను తగ్గించనుంది. ఈ ఉత్పత్తి ధరలను 14 శాతం వరకూ తగ్గించనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నుండి గట్టెక్కుతున్న నేపథ్యంలో ఎరువుల ముడి సరకుల ధరలు తగ్గడం వంటి పరిణామాలతో ఇఫ్కో ఈ నిర్ణయం తీసుకుంది. దీనికి తగినట్లుగా ఎరువుల తయారీకి ఉత్పత్తి కంపెనీలు కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఫలితంగా రైతుల సాగు ఖర్చు కూడా తగ్గనుంది. నిర్ణయంతో రైతులకు పెద్ద ఉపశమనం కలగనుంది. కాగా ఎరువుల ఉత్పత్తి దారులకు కేంద్ర ప్రభుత్వం 80 శాతం మేర ఎరువుల సబ్సిడీ ఇచ్చి రైతులపై పెరిగిన ధరల భరం పడకుండా చర్యలు తీసుకుంటోంది. మరోపక్క ప్రపంచ వ్యాప్తంగా క్రమేపీ ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతుండటంతో కేంద్రం ఎరువుల సబ్సిడీని తగ్గిస్తూవస్తోంది. ఇందులో భాగంగా గతసవరించిన బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీకి సంబంధించి 1,40,122 కోట్ల రూపాయల నుండి 1,05,222 కోట్ల రూపాయలకు తగ్గించింది. ఎరువుల సబ్సిడీని తగ్గించడానికి కారణం వ్యవసాయ రసాయన ఇన్‌పుట్‌లలో కమొడిటీ ద్రవ్యోల్బణం పెరగటం వంటి పరిస్థితుల నేపథ్యంలో 2023-24 వార్షిక బడ్జెట్‌లో 1.75లక్షల కోట్లను ఎరువుల సబ్సిడీ కింద కేటాయించినట్లు కేంద్ర వ్యవసాయమంత్రిత్వశాఖ అధికారి ఒకరు తెలియచేశారు.

# ఆకట్టుకుంటున్న 'దసరా' ప్రొఫైల్ పిక్చర్

నాచురల్ స్టార్ నాని ఇటీవల మేకోవర్‌కి అసలైన అర్థం చెప్పారు.. ఒక నటుడు తాను పోషించే పాత్రలోయాప్ట్, రియల్‌గా కన్పించేలా తనను తాను మార్చుకోవాల్సిన అవసరం ఉందని అద్భుతంగా చూపించారు నాని.. తన తాజా పాన్‌ఇండియా మూవీ దసరా రోజువారీ కూలీగా తన పాత్ర కోసం అద్భుతమైన మేకోవర్ అయ్యారు. నాని ట్విట్టర్‌లో తన ప్రొఫైల్ చిత్రాన్ని



మార్చారు.. దసరాలోని ఈ ఫొటో అబ్బురపరచింది.. గజిబిజి జట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్‌లో మీసాలు తిప్పుతూకన్పించారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఎస్ఎల్‌వి సినిమాస్‌బ్యానర్‌పై సుధాకర్‌చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈసినిమాలో నాని మునుపెన్నడూ చూడని మాస్ క్యారెక్టర్‌లో కన్పించనున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. ఈచిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదటి రెండు పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌కు అద్భుత స్పందన వచ్చింది.. ఈచిత్రంపై భారీ అంచనాలునెలకొన్నాయి.. మార్చి 30న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. త్వరలో దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌కు సన్నాహాలు చేస్తున్నారు.

# తెలుగు చిత్రపరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వ సహకారం: మంత్రి 'తలసాని'

తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక కళా సంస్థ ఆకృతి నిర్వహణలో, వెస్ట్ మారేడ్‌పల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలంలో ప్రముఖ సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ 93వ జయంతి సందర్భంగా సప్తపది చిత్ర కథానాయిక సబితను మంత్రి



శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందించారు. ఈసందర్భగా మంత్రి తలసాని మాట్లాడారు. కె.విశ్వనాథ్ తెలుగు చలనచిత్ర దశ దిశను మహోన్నత శిఖరాలకు చేర్చిన మహనీయుడు అని అన్నారు. ఎందరో కళాకారులు విశ్వనాథ్ చిత్రంలో ఒక్కసారైనా నటించాలని కలలు కంటారని, అలాగే ఒక్క చిత్రంలో నటించిన సప్తపది సబితకు ఆయనతోపనిచేసిన మధుర స్మృతులు ఎల్లకాలం గుర్తుండి పోతాయన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ,స్వతహాగా మంచి నర్తకి అయిన సబిత సప్తపది చిత్రంలో తమ సహజ నటనను ప్రదర్శించారన్నారు.. శంకరాభరణం, సప్తపది, చిత్రాల తర్వాత సంప్రదాయ కళలైన నృత్యం, సంగీతాలను కళాకారులు తమ వృత్తిగా స్వీకరించి ముందుకు వెళ్తున్నారని అన్నారు. సభకు ఆకృతి సుధాకర్ స్వాగతం పలికారు.. కళాభిమానులు పలువురు పాల్గొన్నారు.

# హార్ట్ టచింగ్ సాంగ్‌గా 'నువ్వే కావాలి అమ్మ'

మౌనీస్ కుఆమర్ కల్ల సంగీత సారథ్యంలో సందీప్ సన్ను దర్శకత్వంలో సీనియర్ నటి ఆమని మానస్ తల్లీకొడుకులుగా చేసిన ఎమోషనల్ హార్ట్ టచింగ్‌సాంగ్ ..నువ్వేకావాలి అమ్మ'... ఈ పాటను జ్యోతి కున్నూరు నిర్మించారు. తల్లి, కొడుకులపై చిత్రీకరించిన ఈ బ్యూటిఫుల్ ఎమోషనల్ సాంగ్‌ను మా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ శైలజ, సీనియర్ నటి ఆమని , పద్మిని నాగులపల్లి , ఈ సాంగ్ నిర్మాత జ్యోతి కున్నూరు కలిసి ఈ పాటను నివృతి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదలచేశారు. వీరితోపాటు ఇంకా ఈ కార్యక్రమంలో మాదాల రవి, ఫిల్మ్‌ఛాంబర్



ప్రెసిడెంట్ బసిరెడ్డి, నిర్మాత బెక్కంవేణుగోపాల్, మ్యూజిక్ డైరెక్టర్స్ రఘు కుంచె, సుదీప్, కాసర్ల శ్యామ్ హీరోసుధాకర్, ఈసి మెంబర్ శ్రీనివాస్, కాసర్ల శ్యామ్, శ్రీని, ఇన్‌ఫ్రా శ్రీను, బిగ్‌బాస్ ఫేం హారిక, సింగర్ మధుప్రియ, హుక్సాఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఫిల్మ్ చాంబర్‌ప్రెసిడెంట్ బసిరెడ్డి మాట్లాడుతూ, నువ్వే కావాలి అమ్మ పాట.. నా హార్ట్‌కు టచ్ అవ్వటమే కాకుండా ఈ పాట వింటుంటే మా అమ్మ గుర్తుకు వచ్చిందన్నారు. గజిబిజి పాటలు వస్తున్న ఈ రోజుల్లో ప్రేక్షకులకు మంచి పాటలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో నివృతి నుంచి నిర్మాత జ్యోతిగారు బిగ్‌రిస్క్ తీసుకుని ముందుకు వచ్చి అమ్మ మీ పాట చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. సందీప్ ఈ పాటను చక్కగా తెరకెక్కించాడని అన్నారు. ఈ పాట్ బిగ్ సక్సెస్‌కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలోప్రముఖ నిర్మాత బెక్కం వేణగోపాల్, నివృతి వైబ్స్ నిర్మాత జ్యోతి కున్నూరు, హీరో మానస్,సీనియర్ నటి ఆమని, దర్శకుడు సందీప్, లిరిసిస్ట్ రంజిత్ కుమార రిక్కీ, హీరోసుధాకర్, బిగ్‌బాస్ ఫేం హారిక తదితరులు మాట్లాడారు.

# ఆకట్టుకుంటున్న జంట ఫొటో



బాలీవుడ్ బ్యూటీ క్వీన్ కియారా అద్వానీ.. 'పగ్లీ'మూవీతో బాలీవుడ్‌కు హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.. ఆ తర్వాత సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ హీరోగా నటించిన ఎమ్మెస్ ధోని మూవీ భారీ సక్సెస్‌తో మంచి క్రేజ్ సంపాదించుకుంది. అయితే తెలుగులో సూపర్ స్టార్ మహేష్‌బాబు వరసన భరత్ అనేనేను మూవీతో మంచి సక్సెస్ అందుకుంది.. ప్రస్తుతం ఈ భామ రామ్‌చరణ్ తాజాగా చిత్రం ఆర్‌సి 15 (వర్కింగ్ టైటిల్)లో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉండగా, కియారా ఇటీవల బాలీవుడ్ యంగ్ హీరో సిద్ధార్థ మల్హోత్రాను ప్రేమించి వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.. తాజాగా ఈ జంట ట్రెడిషినల్ దుస్తుల్లో దిగిన ఒక బ్యూటిఫుల్ పిక్‌ను అభిమానులుతో షేర్‌చేసుకున్నారు.

# పవర్‌స్టార్ గెస్ట్ అప్పిరెన్స్‌లో లేటెస్ట్ ప్రాజెక్టు

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తాజాగా పలుచిత్రాలు చేస్తున్నారు.. ఈ చిత్రాల్లో రీసెంట్‌గా అనౌన్స్ చేసిన సినిమాలు కాకుండా ఓక్విక్ ప్రాజెక్టు కూడ ఉంది.. అదే తమిళ సినిమా 'వినోదయ సీతం' రీమేక్ కాగా.. ఇందులో మెగా సుప్రీం హీరోసాయిధరమ్‌తేజ్ మెయిన్ లీడ్‌లో నటిస్తున్నారు. పవన్‌కల్యాణ్ ఓగెస్ట్ అప్పిరెన్స్‌లో కన్పించనున్నారు.. కొన్ని రోజుల నుంచి



ఈసినిమాకోసం పలు టాక్స్ విన్పిస్తున్నాయి. కాగా బుధవారం ఈసినిమాపై ఓ బిగ్ అప్‌డేట్ వచ్చింది.. ఈసినిమాను షురూచేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. నటుడు, దర్శకుడు సముద్ర ఖనితో కలిసి పవన్ ,సాయి ధరమ్‌తేజ ఈ అనౌన్స్‌మెంట్‌లో పాల్గొన్నారు. అదేవిధంగా ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడ ఈసినిమాలో భాగం అయినట్టు కన్ఫర్మ్ అయ్యింది.. దీంతో పాటు ఈ అనౌన్స్‌మెంట్ కార్యక్రమంలో పవన్ నుంచి వచ్చిన స్టైలిష్ లుక్స్ మరింత ఆసక్తిని రేపుతున్నాయి.. ఈసినిమాపై తాజాగా సోషల్‌మీడియాలో మరింత ఎగ్జయిటింగ్ వాతావరణం సెట్టయి వైరల్‌అవుతోంది.



న్యూ ఫోటోలుక్ చాందిని చౌదరి

# యూత్, ఫ్యామిలీకి కనెక్ట్ అయ్యే 'మిస్టర్ కింగ్'

ప్రముఖ దర్శకురాలు, గిన్నిస్‌బుక్ రికార్డు గ్రహీత దివంగత విజయనిర్మల మనుమడు శరత్‌కుమార్ హీరోగా, శశిధర్ చావలి దర్శకత్వంలో తెరకెక్కిన యూత్‌ఫుల్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్టర్ కింగ్.. హన్విక క్రియేషన్ బ్యానర్ బిఎన్ రావు నిర్మించారు.. యశ్విక నిష్కల, ఊర్వీ సింగ్ హీరోయిన్లుగా నటించారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో పాటలు ఇప్పటికే సూపర్‌హిట్ అయ్యాయి.. అలాగే టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది.. ఈనెల 24న మిస్టర్ కింగ్ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో దర్శకుడు శశిధర్ చావలి ఈచిత్రం విశేషాలను తెలిపారు.

**మీ సినీ ప్రయాణం గురించి?**



నా ఇష్టం సినిమాతో సహాయ దర్శకుడిగా సినీ ప్రయాణం స్టార్ట్‌చేశాను.. అలాగే బాహుబలి పార్ట్1కి ఎడిటింగ్ డిపార్ట్‌మెంట్‌లోపనిచేశాను. తర్వాత విరించితో కలిసిమజ్ను సినిమాకు పనిచేశాను. తర్వాత సొంతగా ప్రయత్నాలు చేసిన మిస్టర్ కింగ్ చేశాను.. మధ్యలో కరోనా కారణంగా సినిమా మొదలు కావటానికి కొంత జాప్యం జరిగింది.. అయితే ఒక్కసారి మొదలైన తర్వాత ఎక్కడా ఆగలేదు.

**మిస్టర్ కింగ్ కథ గురించి చెప్పండి?**

మంచిక్యారెక్టర్ ఉన్న ఓ కుర్రాడి ప్రయాణం .ప్రేమకు సంబంధించిన కథ ఇది.. తనికి తప్పు చేయటం రాదు.. నమ్మిన దానిపై నిలబడతాడు.. తన ప్రేమ ఎలా ఉంటుంది.. తను పడే కష్టం ఎలా ఉంటుంది? చుట్టూ ఎలాంటి పరిస్థితులు ఉంటాయి? దీన్నిబేస చేసుకుని రాసిన కథ ఇది..

**ఇలాంటి పాత్ర నిజజీవితంలో మీకు ఎదురుపడిందా?**

ఇలాంటి పాత్రలని బయట చూడలేదు. కానీ టాగ్‌లైన్ రాయమని అడిగినపుడు, ఆకలి రాజ్యంలో కమల్‌హాసన్ క్యారెక్టర్ కానీ, అంత లౌడర్‌గా ఉండదు.. జాల్సాలో పవన్ గారి లాగా అన్నిటిని కూల్‌గా తీసుకునే క్యారెక్టర్.. అలాగే డిడిఎల్జే లవ్‌స్టోరీలో ఇలాంటి క్యారెక్టర్ వుంటే ఎలా ఉంటుంది? ఇలా మిస్టర్ కింగ్ పాత్రను చెప్పొచ్చు.. అలాగే అతనికి ఒకప్రయాణం ఉంటుంది. ఏరోనాటికల్ లోకాలుష్య రహిత విమానాన్ని తయారుచేస్తాడు. అలాంటి గొప్పలక్షణాలు ఉన్న పాత్ర.. మంచి వ్యక్తిత్వం ఉన్న వాడు రాజు అదే ఈసినిమా టైటిల్ జస్టిఫికేషన్. సామాన్య ప్రేక్షకులు తనని తాను హీరోగా చూసుకునే పాత్ర ఇది.

**ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్‌గా కన్పిస్తున్నాయి నిర్మాణం గురించి?**

నిర్మాత బిఎన్‌రావుగారికి కథ చాలా నచ్చింది..ఫాదర్ డాటర్ ఎమోషన్‌స కూడ ఉంటాయి.. క్లైమాక్స్ అందరినీ హత్తుకుంటుంది.. సినిమాకు అవసరమైన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూర్చారు.. చిన్న సినిమానా పెద్దసినిమానా అని చూడలేదు.. ఒక మంచి సినిమా తీయాలనే ఆలోచనతో ఆ క్వాలిటీ కన్పించేలా బిఎన్‌రావుగారు ఎంతగానో హెల్ప్‌చేశారు.

**యశ్విక, ఊర్వీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఊర్వీ పాత్ర ప్రాక్టికల్‌గా ఉంటుంది.యశ్విక సంప్రదాయ పాత్రలో తండ్రి చాటు బిడ్డలా ఉంటుంది. రెండు పాత్రలతో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు.

**టోటల్‌గా సినిమా గురించిచెప్పండి?**

ఈచిత్రం ఫ్యామిలీ, యూత్‌కు కనెక్ట్ అయ్యే సినిమా ఇది.. యూత్ సెకండ్ హాఫ్‌లో విజల్స్ వేసి చప్పట్లు కొట్టేసన్నివేశాలు ఉంటాయి. క్లైమాక్స్ సన్నివేశాలు ఉంటాయి.. క్లైమాక్స్ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. వెన్నెల కిశోర్ కామెడీ హిలేరియస్‌గా ఉంటుంది.. ఇప్పటి వరకు వేసిన స్క్రీనింగ్స్ నుంచిఅద్భుతమైన స్పందన వచ్చింది..

**కొత్తప్రాజెక్టులు ఏమైనా?**

నాపై కె.విశ్వనాథ్‌గారు, మణిరత్నంగారు, త్రివిక్రమ్ గారి ప్రభావం ఉంది.. ఆ తరహాలోయూత్, మాస్ ఎలిమెంట్స్‌తోకొన్ని కథలు ఉన్నాయి. మిస్టర్ కింగ్ విడుదల తర్వాత కొత్తసినిమా గురించిచెబుతా.

# కొత్తగా డైరెక్షన్ చేయాలని వచ్చేవారికి ధైర్యాన్ని ఇవ్వాలనే తీశా: బన్నీ వాసు

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన సినిమా వినరో భాగ్యము విష్ణు కథ.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మాతగా తెరకెక్కిన ఈ మూవీ ఫిబ్రవరి 18న విడుదలైంది.. కిరణ్ అబ్బవరం హీరోగా, కశ్మీర పర్దేశి హీరోయిన్‌గా జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం సక్సెస్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ, నిర్మాతగా నేను ఈసినిమా పట్ల హ్యాపీగా ఉన్నానని అన్నారు.. నేను తీసిన అన్ని సినిమాల్లోకెల్లా త్వరగా బ్రేక్ ఈవెన్ అయ్యిందన్నారు. కొత్తవారి మీద చాలా ఎక్కువగా ఖర్చు పెట్టారా? అని అంతా అడుగుతున్నారని, అరవింద్‌గారి వద్ద ఉన్న క్రమశిక్షణ వల్లే ఖర్చు హద్దుల్లోనే ఉండగలిగిందన్నారు. అదే మా టీం





సక్సెస్ సీక్రెట్ అన్నారు. కిరణ్ అబ్బవరం ఎంతో సహకరించారని, కశ్మీర చాలా బిజీగా ఉన్నా కూడ మాకు ఎంతో టైం కేటాయించారన్నారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, ఈసినిమాచాలా కొత్తగా ఉందన్నారు. ఓటిటిలో డబ్బింగ్ వెర్షన్ సినిమాలు వచ్చాయని, అద్భుతంగా ఉంది చూశారనా అని అనేవాళ్లకు ఈ సినిమాను వచ్చినపుడు బుక్ మై షోలో బుక్ చేసుకుని చూడండి అన్నారు. అన్ని రకాల ఎలిమెంట్స్ ఉన్నాయన్నారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, సక్సెస్‌మీట్‌లు పెట్టినపుడు ఏం మాట్లాడాలోఅర్థం కాదు అని సినిమా ఆడకపోతే నేను బయటకు కన్పించను ..ఆడియెన్స్ ఇచ్చే రిజల్ట్‌ను నేను గౌరవిస్తానను అన్నారు. ఇప్పటి వరకు నేను ఐదు సినిమాలు చేశానని, ఏ సినిమా గురించి కూడ ఇలా మీడియాకు వచ్చి మాట్లాడలేదన్నారు. ఇండస్ట్రీలోప్రముఖులందరూ వచ్చి చూసి సినిమాను మెచ్చుకుంటున్నారని అన్నారు. హీరోయిన్ కశ్మీర పర్దేశీ మట్లాడుతూ, ఈసినిమాను ఇంత పెద్ద హిట్ చేసినందుకు ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. ఇలాంటి మంచి సినిమాలో అవకాశం ఇచ్చినందుకుమేకర్స్‌కు కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్, దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తదితరులు మాట్లాడారు.

# అల్లరి నరేష్ 'ఉగ్రం' టీజర్ లాంచ్

అల్లరి నరేష్ హీరోగా విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందుతునన చిత్రం ఉగ్రం.. నాంది వంటి హిట్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్నరెండో చిత్రమిది. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు.. సమ్మర్‌లో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.. కాగా మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరో అక్కినేని నాగచైతన్య విచ్చేశారు.. ఈసందర్భంగా ఆయన టీజర్‌ను విడుదల చేశారు. నరేష్ ఇందులో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించారు. అడవిలో చట్టాన్ని ఉల్లంఘించేవారిని కొట్టటం, వంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో టీజర్‌ప్రారంభమవుతుది.. ఒంటిమీద



యూనిఫామ్ ఉందనేగా ఈ పొగరు..ఈ రోజు నీదే.. నాకూ ఓ రోజు వస్తుంది అని విలన్ చెప్పగా, నాది కాని రోజు కూడ .నేను ఇలాగే నిలబడతా.. అర్థమైందా? అని నరేష్ బదులివ్వటం నరేష్ పాత్ర ఉగ్రంలో ఎంత ఫెరోషియస్‌గా ఉంటుందో తెలియజేస్తోంది. అనంతరం నాగచైతన్య మాట్లాడారు. ఉగ్రం టీజర్ చూసిన వెంటనే అదిరిపోయిందన్పించిందన్నారు. నరేష్‌గారిని చూసి స్టన్ అయ్యానని, నాంది తర్వాత నరేష్‌మళ్లీ అలాంటి ఇంటెన్స్ రోల్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. అల్లరితో మొదలుపెట్టి ఇవాళ ఉగ్రంతో వస్తున్నారని అన్నారు. ఇదొక అద్భుతమైన ప్రయాణం అని,నరేష్‌కు అభినందనలు అని పేర్కొన్నారు. అన్ని శాఖలు అద్భుతంగా పనిచేశాయన్నారు. టీం అందరికీ ఆల్‌దిబెస్ట్ అని పేర్కొన్నారు. నరేష్ మాట్లాడుతూ, చైతు నాకు ఇష్టమైన వ్యక్తి అన్నారు .ఆయన చేతులమీదుగా టీజర్‌విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో విజయ్ కనకమేడల, అబ్బూరి రవి, మిర్నా తదితరులు మాట్లాడారు.

# 'పులి మేక' ఎంటర్‌టైన్ చేస్తుంది

ఇండియాలోనే వన్‌ఆఫ్‌ది బెస్ట్ ఓటిటిల్లో ఒకటైన జీ5 తమ ఆడియెన్స్ కోసం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ సహా ఇతర భాషల్లో అపరిమితమైన , కొత్తదైన వైవిధ్యమైన కంటెంట్‌ను అందిస్తోందనానరు. ఈ ఓటిటి లైబ్రరీలో ఫిబ్రవరి 24న మరో బెస్ట్ ఒరిజినల్ జాయిన్ కావటానికి సిద్ధమవుతోంది. పులి మేక ఈ ఒరిజినల్ కోసం జీ5 కోన ఫిల్మ్‌కార్పొరేషన్‌తోజాయిన్ అయ్యింది.. లావణ్య త్రిపాఠి, ఆది సాయికుమార్, సిరి హన్మంత్



ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ ఒరిజినల్ ట్రైలర్‌ను డైరెక్టర్ బాబీ, హీరో సిద్ధు జొన్నలగడ్డ రిలీజ్ చేశారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో మీడియాలో మాట్లాడారు. డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ, కోన గారి గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదన్నారు. ప్రతి ఎపిసోడ్‌ను రిచ్‌గా, ఎగ్జయిటింగ్‌గా డిజైన చేసుకుంటూ వచ్చారన్నారు.. కోనగారు ఈపాయింట్ అనుకున్నపుడు డైరెక్టర్ చక్రి పేరుని చెప్పాడని, తను ఒప్పుకుంటాడో లేదోనని అనుకున్నానని అన్నారు. కానీ తను దీన్నిమంచి విజన్‌తో అడాప్ట్ చేసుకుని తెరకెక్కించారని అన్నారు. జీ5 వారు అడిగినవన్నీ సమకూర్చారన్నారు. కోన, చక్రవర్తి గార్లు టీంకు కావాల్సింత ఫ్రీడమ్ ఇచ్చారన్నారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సిద్ధు జొన్నలగడ్డ, రైటర్ నిర్మాత కోన వెంకట్, కిరణ్ ప్రభ, డైరెక్టర్ చక్రవర్తి, లావణ్యత్రిపాఠి, జీ5 ఒరిజినల్ కంటెంట్ హెడ్ సాయితేజ్, సిరి హన్మంత్, ముక్కు అవినాష్, రాజా చెంబోలు, మాణిక్యరెడ్డి, వాసు, మయాంక్, ధరణి, సాయిశ్రీనివాస్, ఎడిటర్ చోటాకె.ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# గర్భధారణ సమస్యలకు పరిష్కారం..



ఈ రోజుల్లో చాలా అంకుర సంస్థలు వివిధ సమస్యలకు పరిష్కారంగా పుట్టుకొస్తున్నాయి. ఒడిశాకు చెందిన సుమోన కర్జీ మిశ్రా కూడా గర్భధారణ సమయంలో తనకెదురైన సమస్యకు పరిష్కారం కనుక్కోవడం కోసం ఓ అంకుర సంస్థను నెలకొల్పారు. ఆమె గర్భం ధరించిన 25 వారాల వరకు సాధారణంగానే ఉన్నా మూడు రోజుల్లోనే పరిస్థితులు మారాయి నెలలు నిండక ముందే బిడ్డకు జన్మనిచ్చారు. ఆపసికందు దాదాపు 45 రోజుల పాటు ఎన్ఐసియూలో ఉంది. ఆ సమయంలో తల్లీబిడ్డలిద్దరూ నరకయాతన అనుభవించారు. కానీ దేవుడి దయవల్ల ప్రాణాలతో బయటపడిన ఆమె ప్రెగ్నెన్సీలో వచ్చే ప్రీఎక్లాంప్సియానే తన పరిస్థితికి కారణమని గుర్తించారు. ఈ సమస్యకు పరిష్కారంగా 'ప్రాంతేయి' అనే అంకుర సంస్థను నెలకొల్పి ప్రీఎరాక్లాంప్సియాతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే వివిధ వైద్య పరికరాలను తయారు చేస్తున్నారు. ఈ క్రమంలో 2022కి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ స్టార్టప్ అవార్డ్స్'లో ఆమె సంస్థ స్థానం సంపాదించుకుంది.

**మూడు రోజులు నరకయాతన...!** ఒడిశాకు చెందిన సుమోన కర్జీ మిశ్రా మైక్రో బయాలజీలో గ్రాడ్యుయేషన్, మాస్టర్స్ చేశారు. ఆ తర్వాత ఆర్ఎన్ఏ వైరస్‌లపై పిహెచ్‌డి చేసి డాక్టరేట్ పొందారు. ఆ తర్వాత నుంచి వివిధ రకాల వైరస్‌లు, అవి మానవ రోగనిరోధక శక్తిపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి. వంటి వివరాలపై అధ్యయనం చేశారు. ఆమె సార్స్ వైరస్‌పై కూడా పలు పరిశోధనలు చేశారు. వాటికి సంబంధించిన పత్రాలు అంతర్జాతీయజర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. మిశ్రా తన పిహెచ్‌డి క్లాస్‌మేట్‌ను పెళ్లి చేసుకున్నారు. ఈ క్రమంలో గర్భం దాల్చారు. అప్పటి వరకు ఆమె వృత్తిగత, వ్యక్తిగత జీవితం సాఫీగా సాగుతోన్న సమయంలో అనుకోని ప్రమాదం ఎదురైంది. గర్భం ధరించిన ఏడు నెలల వరకు ఆరోగ్యంగా ఉన్న ఆమె ఒకరోజు విపరీతమైన తలనొప్పి, శరీరమంతా వాపు లక్షణాలతో ఇబ్బంది పడ్డారు. దాంతో వెంటనే హాస్పిటల్‌కు వెళ్లడంతో డాక్టర్లు బిపి ఎక్కువగా ఉందని, యూరిన్‌లో ప్రొటీన్లు అధికంగా ఉన్నాయని చెప్పారు. ఆ తర్వాత మూడు రోజులు నరకయాతన అనుభవించిన మిశ్రాకు సిజేరియన్ చేసిపాపను బయటకు తీశారు. పాప పుట్టినప్పుడు కేవలం 960 గ్రాములు మాత్రమే ఉంది. దాంతో 45 రోజుల పాటు ఎన్ఐసియులో ఉంచాల్సి వచ్చింది. అలా తల్లీబిడ్డలిద్దరూ మృత్యువుతో పోరాడి విజయం సాధించారు. అయితే వృత్తిరీత్యా మైక్రోబయాలజిస్ట్ అయిన మిశ్రా ప్రెగ్నెన్సీ సమయంలో వచ్చే ప్రీఎక్లాంప్సియానే తన పరిస్థితికి కారణమని తెలుసుకున్నారు మనదేశంలో ప్రతి ఏటా చాలామంది గర్భిణులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని తెలుసుకున్నారు. దాంతో ఇందుకు ఒక పరిష్కారం కనుగొనాలని భావించారు.

**'ప్రాంతేయి'తో పరికరాలు...** మిశ్రా తన ఆలోచనను ఆచరణలో పెట్టడం కోసం 'ప్రాంతేయి' అనే అంకుర సంస్థను 2015లో నెలకొల్పారు. దీని ద్వారా గర్భిణులకు ఎదురయ్యే ప్రీఎక్లాంప్సియా వంటి సమస్యలను ముందుగానే గుర్తించే పరికరాన్ని రూపొందించాలనుకున్నారు. ఇందుకోసం ఎంతో మంది మహిళలు, గైనకాలజిస్టులను సంప్రదించి సంబంధిత వివరాలను సేకరించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా శోధించారు. ఈ క్రమంలో యూరిన్‌లో ప్రొటీన్లు పెరగడం వల్ల ప్రీఎక్లాంప్సియా సమస్య వస్తుందని గుర్తించారు. అయితే ఈ సమస్యను ముందుగానే గుర్తించడానికి ప్రో ఫ్లూలో–యు అనే పరికరాన్ని అభివృద్ధి చేసి తన లక్ష్యాన్ని చేరుకున్నారు. ఈ పరికరం ద్వారా కేవలం ప్రీఎక్లాంప్సియాని మాత్రమే కాకుండా కిడ్నీకి సంబంధించిన పలు సమస్యలను సైతం ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. తద్వారా తగిన నివారణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

**కొవిడ్‌కు సంబంధించి...** మిశ్రా 'ప్రాంతేయి' ద్వారా కేవలం ఫ్ల్యూఫ్లూల్ యు మాత్రమే కాకుండా నానోసెన్సార్‌లను ఉపయోగించి ఐరా, ఐరా సెన్స్ అనే పరికరాలను కూడా అభివృద్ధి చేశారు. వీటి ద్వారా పలు ఆరోగ్య సమస్యలను గుర్తించవచ్చు. ఇవే కాకుండా కరోనా సమయంలో వైరస్‌ను గుర్తించేందుకు ఎంబార్గో అనే కిట్‌ను కూడా రూపొందించారు. అంతేకాకుండా ఈ పరికరాలకు పేటెంట్ హక్కులను కూడా పొందారు. ఈ క్రమంలో తన ఆలోచనలకు మద్దతునిచ్చి ఈ పరికరాలను రూపొందించడానికి పలు సంస్థలు ఫండింగ్ చేశాయని అంటున్నా మిశ్రా. అయితే అప్పటివరకు ఒక విద్యావేత్తగా రాణించాలనుకున్న తనకు జీవితంలో ఎదురైన కొన్ని అనుభవాలు తన లక్ష్యాన్ని, ఆలోచనను మార్చేశాయని, ఆంత్రప్రెన్యూర్‌గా ఎదగడానికి దోహదం చేశాయని చెబుతారు మిశ్రా. ఈ క్రమంలో ఆమె పలు అవార్డులు కూడా సొంతం చేసుకున్నారు. ❑



# టీనేజీలో విలువలు నేర్పాలి..

**పిల్లలకు 14 ఏళ్లు వచ్చేసరికి స్వతంత్ర భావాలు వస్తాయి. స్వేచ్ఛగా ఆలోచించాలనుకుంటారు. అలాగని వాళ్లను తమ ఇష్టానికి వదిలేస్తే భవిష్యత్తు పాడయ్యే అవకాశం ఉంది. ఈ వయసులో పిల్లలు తప్పుదారి పట్టడానికి ఆస్కారం ఎక్కువ. అందుకే టీనేజ్‌లో వాళ్లనో కంట కనిపెడుతూ జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు..**

**స్మార్ట్‌ఫోన్‌లతో....** ఈ కాలంలో చదువుకోవాలన్నా, కొత్త విషయాలు నేర్చుకోవాలన్నా స్మార్ట్‌ఫోన్ చాలా అవసరం. కానీ దానితో ఎన్ని ఉపయోగాలు ఉంటాయో అన్ని అనర్థాలూ ఉన్నాయి. అందువల్ల ఫోన్ ఏ ఉద్దేశంతో ఇచ్చాం, వాళ్లేం చేస్తున్నారన్నది గమనించాలి. పిల్లలు ఒంటరిగా కూర్చుని ఫోను చూస్తుంటే వారి మనోభావాలు, ప్రవర్తన ఎలా ఉందో కనిపెడుతుండాలి. ఈ వయసులో తాము ఎలాంటివారితో స్నేహం చేయాలో స్పష్టత ఉండదు. కనుక మంచి పిల్లలతోనే సన్నిహితంగా ఉండాలని, లేదంటే అవతలివారి అవలక్షణాలు అలవాటవుతాయని దగ్గర కూర్చోబెట్టుకుని లాలనగా వివరించాలి.

**తేడాలొద్దు..** అమ్మాయిలైతే ఈ పని చెప్పాలి, ఇవి అబ్బాయిలకు చెప్ప కూడదు అనే భావన రానీయొద్దు. ఇద్దరినీ సమానంగా చూడండి. అమ్మాయిలు బయటకి వెళ్లినప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలో పరిస్థితులకు తగ్గట్టు ఎలా నడుచుకోవాలో చెప్పండి. అలాగే మగపిల్లలకు అమ్మాయిలతో గౌరవంగా ఎలా మెలగాలో నేర్పిం చండి. ఆడ, మగ తేడా చూపించక పోవడమే కాదు, ఇద్దరికీ విలువలు నేర్పించండి.

**స్వేచ్ఛగా..** పిల్లలకు స్వేచ్ఛనిస్తూనే హద్దుల్లో పెట్టాలి. అడిగిన ప్రతిదీ కొనివ్వకూడదు. ముందు దాని అవసరం ఉందో లేదో వారితో చర్చించండి. స్నేహితులతో కలిసి ట్రిప్‌లు.పార్టీలకి వెళ్తామంటే వెంటనే సరే అనేయకండి. వారు ఎక్కడికి ప్లాన్ చేశారు. ఎవరెవరు వెళ్తున్నారు. వారి స్నేహితులతో మాట్లాడి చూడండి. అంతా సురక్షితమే అనిపించినప్పుడు మాత్రమే పంపించండి.

**వారితో మాట్లాడండి...** మీ పిల్లల ప్రవర్తన ఎలా ఉందో, ఎలా చదువుతున్నారో వారి క్లాస్‌టీచర్‌తో తరచూ మాట్లాడి తెలుసుకోండి. తోటి విద్యార్థులతో వారి ప్రవర్తన ఎలా ఉందనేది కనిపెట్టడం కూడా చాలా ముఖ్యం. అలాగే పిల్లలతో మనసు విప్పి మాట్లాడండి. దిగులుగా ఉన్నప్పుడు వారికేమైనా సమస్యలు ఉన్నాయేమో అడగండి. ఖాళీ లేదు అనుకోకుండా వారికోసం తప్పకుండా సమయం కేటాయించండి. వారు చేసిన ఏ తప్పు గురించైనా వారితో వాదించకుండా నెమ్మదిగా మాట్లాడి పరిష్కరించండి. దండించడం వలన ఉపయోగమేమీ లేదని గుర్తుంచుకోవాలి. ❑

# పూల డిజైన్ల జీన్స్

నీలిరంగు జీన్స్‌ని చూసిచూసి బోర్‌కొట్టిందా? వాటిలో కాస్త భిన్నత్వాన్ని కోరుకుంటున్నారా? అయితే ఈ పెద్ద పెద్ద పూల డిజైన్లున్న ఈ జీన్స్‌ని ఒసారి చూసేయండి. టాప్ కన్నా జీన్స్ అదిరిపోయింది అని స్నేహితురాళ్లు అనకపోతే చూడండి.











# బీట్‌రూట్‌తో ముడతలు మాయం!

చర్మం కళ తప్పడం.. ముడతలు, మొటిమలు.. కళ్ల కింద నల్ల వలయాలు, ముడతలు,, ఇలా ఒక్కొక్కరిదీ ఒక్కో సమస్య! అన్నింటికీ బీట్‌రూట్‌తో చెక్ పెట్టేయొచ్చు అంటున్నారు నిపుణులు.

- క్యారెట్, బీట్‌రూట్ సమపాళ్లలో తీసుకోవాలి. వాటిని మిక్సీ పట్టి, ఐస్‌ట్రేలో పెట్టి ఫ్రీజ్ చేయండి. ఒక క్యూబ్‌తో రోజూ ఉదయాన్నే 5–10 నిమిషాలు ముఖంపై రుద్ది, గోరువెచ్చని నీటితో కడిగేయాలి ఆపై మాయిశ్చరైజర్ రాస్తే సరి.
- పావుకప్పు బీట్‌రూట్ తురుముకి రెండు స్పూన్ల పెరుగు, కొన్ని చుక్కల బాదం నూనె కలిపి ముఖం,మెడకు పట్టించి కొద్దిసేపు మర్దనా చేయాలి. పావుగంట వదిలేసి, కడిగేసేయాలి.
- ఒక టేబుల్ స్పూను బీట్‌రూట్ రసానికి మూడు స్పూన్ల పెరుగు కలిపి ముఖానికి పూతలా వేయాలి పావుగంట అలాగే ఉంచి, ఆపై గోరువెచ్చని నీటితో కడిగేయాలి.

**లాభాలేంటి...**

- కొలాజెన్ ఉత్పత్తికి బీట్‌రూట్ సాయపడుతుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మ సమస్యలను దూరం చేస్తుంది.
- దీనిలోని పొటాషియం, ఐరన్, మాంగనీస్, ఫోలేట్, బి,సి విటమిన్లు చర్మానికి కావాల్సిన పోషణతోపాటు తేమనీ అందిస్తాయి. కళ్లకింది వలయాలను అరికడతాయి.
- బీట్‌రూట్‌లోని లైకోపిన్ చర్మంలోని సాగేగుణాన్ని మెరుగుపరుస్తుంది. ముడతలు, గీతలు రాకుండా చూస్తుంది. ❑



## చెలి చిట్కా



రాగి, ఇత్తడి పాత్రలను ఉప్పులో ముంచిన నిమ్మ చెక్కతో రుద్ది ఆ తర్వాత మామూలుగా కడిగితే మెరుస్తాయి.

## దహీ తడ్కా



**కావలసినవి :** పెరుగు–మూడు కప్పులు, ఉల్లిపాయలు– రెండు, టొమాటో–ఒకటి, అల్లంవెల్లుల్లి పేస్టు–రెండు టీస్పూన్లు, ఆవాలు–ఒక టీస్పూన్, కారం ఒక టీస్పూన్, పసుపు – అర టీస్పూన్, కరివేపాకు–కొద్దిగా, కొత్తిమీర–కొద్దిగా, పచ్చిమిర్చి–రెండు, ధనియాలు– ఒక టీస్పూన్, మిరియాలు–ఒక టీస్పూన్, ఎండుమిర్చి– రెండు, ఉప్పు–తగినంత, పుదీనా పొడి–కొద్దిగా.

**తయారీ :** పెరుగులో సన్నని క్లాత్‌తో వడబోసి పక్కన పెట్టుకోవాలి.
- పసుపు, ఉప్పు, కారం, గరంమసాల, పుదీనాపౌడర్ వేసి నిమిషం పాటు వేగనివ్వాలి.
- తరువాత ఉల్లిపాయలు, టొమాటో, పచ్చిమిర్చి వేయాలి. –మసాల చిక్కగా అయ్యే వరకు వేగించాలి.
- చివరగా పెరుగు వేసి కలుపుకోవాలి.
- ఎండుమిర్చిని దంచి చల్లాలి. కరివేపాకు కొత్తిమీరతో గార్నిష్ చేసి, అన్నం లేదా చపాతీతో తింటే రుచిగా ఉంటుంది. ❑

# అవగాహనతో కాదు అర్హతతో కౌన్సెలింగ్



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** నేనొక వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్వహిస్తున్నాను. పాతికేళ్ళ వయసు నుంచి అరవై ఏళ్ళ వయసుగల మహిళలు పలువురు మా హాస్టల్లో ఉన్నారు. వీరిలో కొందరు వయసుతో పనిలేకుండా నిరుత్సాహం, నీరసం, ప్రతికూల భావాలతో సతమతమవుతున్నారు. కొందరికి మంచి జీతం వస్తున్నటికీ జీవితంపట్ల విరక్తి ప్రదర్శిస్తుంటారు. వారిముఖంలో చిరునవ్వు వెదికినా కనిపించదు. కొందరు తమంతకు తమ జీవితాన్ని పాడు చేసుకుని బాధలు మోస్తూ బ్రతుకు సాగిస్తున్నారు. నేను నర్సింగ్ చదివి కొన్నాళ్లు ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేశాను. నాకున్న అనుభవంతో ఎవరికైనా ఒంట్లో నలతగా ఉంటే గమనించి సలహాలు ఇస్తుంటాను. ఏ డాక్టరును కలవాలి, మందులు ఎలా వాడాలి అన్నది చెబుతుంటాను. అవసరమైన వారికి ఇంజక్షన్ కూడా వేస్తుంటాను. సీజనల్‌లో వచ్చే జ్వరాలు, దగ్గు, జలుబు ఇతర వైరల్ జబ్బులకు మంచి సలహాలు ఇస్తుంటాను. అయితే మానసికంగా బాధపడుతున్న వారిని గుర్తించి సరైన సలహాలు ఇవ్వలేక పోతున్నాను. ఎవరితో మాట్లాడినా వారి వ్యక్తిత్వం, ప్రవర్తన మనకు కొంతమేరకు అర్థం అవుతుంది. అయితే మానసిక సమస్యలను అర్థం చేసుకోవడం కష్టంగా ఉంది. మానసిక సమస్యలను అర్థం చేసుకోవాలంటే సైకాలజీ లేదా సైకియాట్రి చదవాల్సిందేనా? మంచి పుస్తకాలు చదివితే ప్రాథమిక జ్ఞానం వస్తుందా అన్న విషయాలు తెలుపగలరు.

**- ఒక సోదరి, అనంతపురం**

**జవాబు:** అమ్మా, మన సమాజంలో ఒక నానుడి ఉంది. ప్రతివ్యక్తి పావు శాతం డాక్టర్ అని. అలాగే కొత్త డాక్టర్ కంటే పాత రోగిమేలని అంటారు. అంటే దీని అర్థం ప్రతి వ్యక్తికి అన్ని అంశాలపై అంతో ఇంతో అవగాహన ఉంటుంది అని చెప్పవచ్చు. ఒళ్ళు వెచ్చగా ఉంటే జ్వరం వచ్చిందని ఎవరైనా చెప్పవచ్చు. అయితే ఆ జ్వరానికి కారణం, ఆ జ్వరం రకం, చికిత్స డాక్టర్లు మాత్రమే చెప్పగలరు. ఒక్కొసారి కొన్ని పరీక్షలు చేస్తే తప్ప ఖచ్చితంగా చెప్పలేరు. అలాగే మానసిక సమస్యను సులభంగా గుర్తించవచ్చు. ఒక వ్యక్తి ప్రవర్తనలో వచ్చే మార్పులు, మాటతీరు, వ్యవహారశైలిని గమనిస్తే వారు ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నట్టు అర్థం చేసుకోవచ్చు. అంటే ఎప్పుడో ఒకసారి ప్రదర్శించే తీరును చూసి మానసిక సమస్య అని చెప్పడానికి వీలులేదు. కనీసం ఒకటి, రెండు వారాలు గమనించి తరువాత నిర్ణయించుకోవాలి. ఉదాహరణకు ఏదో ఒక రోజు నిద్రపట్టకపోతేనో, ఎదో ఒక సంఘటన వల్ల దుఃఖిస్తేనో లేదా కోపం, ఆవేశం ప్రదర్శిస్తేనో వారిని మానసిక సమస్యలు ఆవహించాయని చెప్పలేం. తరచు సమస్యలు ఎదురవుతుంటే మాత్రంవారి మనసును ఏదో సమస్య బాధిస్తోందని భావించాలి. మానసిక రుగ్మతలను అర్థం చేసుకోవడానికి కొన్ని ప్రాథమిక సూత్రాను తెలుసుకోవాలి. దీనికోసం సాధారణ మానసిక శాస్త్రం (జనరల్ సైకాలజి) అసాధారణ మానసిక శాస్త్రం (అబ్ నార్మల్ సైకాలజీ) లాంటి చదివితే చాలు. అలాగే పత్రికల్లో వచ్చే వ్యాసాలు ప్రముఖుల వీడియోలు చదవడం మంచిది. అయితే ఇవి చదివేసి, లేదా వినేసి ప్రవీణులు కావడం అసాధ్యం. యూనివర్శిటీల్లో, మెడికల్ కాలేజీల్లో చదివి అనుభవం గడించిన వారు మాత్రమే కౌన్సెలింగ్, చికిత్స చేయడానికి అర్హులు. అవగాహన ఉన్నంత మాత్రాన పరిపూర్ణత రాదు. అయితే జ్ఞానం, అవగాహన పెంచుకుంటే ఎవరిని కలవాలి? ఎలాంటి చికిత్సలు మంచిది అన్న సలహాలు ఇవ్వడానికి పనికి వస్తాం. చాల సందర్భాలలో మిడిమిడి జ్ఞానంతో ఇచ్చే సలహాలు వికటించే ప్రమాదం ఉంది. సాధారణంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు సానుకూల దృక్పథం, ఆలోచనలు కలిగి ఉంటారు. శరీరం చురుగ్గా మనసు ఉల్లాసంగా ఉంటుంది. ఆకలి, నిద్ర సక్రమంగా ఉంటుంది. కృతజ్ఞత, క్షమాగుణం కలిగి ఉంటారు. నలుగురిలో కలిసి పోవడం, సంతోషంగా గడపడంలో ఇబ్బంది పడరు. బాధ, కోపం, ఆవేశం కలిగినపుడు నియంత్రణ పాటిస్తారు. మానసిక సమస్యలతో బాధపడేవారి ప్రవర్తనలో మార్పు కనిపిస్తుంది. 2019లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రచురించిన ఒక కథనంలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్టు వెల్లడించింది. అయితే తీవ్రమైన రుగ్మతలతో బాధపడుతున్నవారు మాత్రం ఐదు శాతం కంటే తక్కువ ఉన్నారని నిపుణులు భావిస్తున్నారు. కాబట్టి మనమధ్య ఉన్నవారిలో మానసిక సమస్యలతో ఉన్న వారిని వెంటనే గుర్తించలేం. కొన్ని సమస్యలు చూసినపుడు వారి స్వభావం, వ్యక్తిత్వం, ప్రవర్తన అంతే అనుకుని వదిలి వేస్తాం. అలా కాకుండా కొంత పరిశీలిస్తే వారి సమస్య అర్థమవుతుంది. ఉదాహరణకు ఎవరైనా కొంచెం ఎక్కువ సేపు అన్నం తిన్నా, స్నానం, పూజలు చేసినా పట్టించుకోవడం అనవసరం. అలా కాకుండా గంట, అర్థగంట చేస్తుంటే మాత్రం అబ్సెసిన్ కలపల్సిన్ డిజార్డర్ (ఒసిడి)గా గుర్తించి కౌన్సెలింగ్ లేదా చికిత్స చేయించాలి. అలాగే నిద్ర, ఆహారం, వ్యవహారా లలో అతిగా ప్రవర్తిస్తుంటే సమస్యగానే గుర్తించాలి. అలాగే వారి శరీరంలో వచ్చే మార్పులను బట్టి గుర్తించవచ్చు. ఒత్తిడి, ఆందోళన, భయం ఉన్నప్పుడు గుండె వేగంగా కొట్టుకుంటుంది. చెమట ఎక్కువగా పడుతుంది. నోరు తడారిపోతుంది. శ్వాస లోపం ఏర్పడుతుంది. అలాగే డిప్రెషన్ ఉన్నప్పుడు ఒంటరిగా ఉండటం, వేదాంతం మాట్లాడటం, ఆత్మాహత్య భావాలు కలిగి ఉండడం, అలాగే భయాలు, భ్రాంతులు, విపరీత ధోరణి, హింసాత్మక చర్యలు తదితరాలను మానసిక సమస్యలుగా గుర్తించి, సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టుకు చూపడం మంచిది. ❑



వ్యధ

## గంగ పాదాల చెంత



అది ఏ సంవత్సరమో తెలియదు గాని సామాన్యంగా ఫిబ్రవరి నెల చివరలో వచ్చే మహా శివరాత్రికి షిరిడీకి మూడు మైళ్ల దూరంలో ఉన్న సంగం వద్ద గంగా స్నానం చేయాలని సంకల్పించుకున్న దాసగణును సాయి అనుమతించలేదు. 'గంగ ఇక్కడే నా పాదాల చెంత ఉంది. వెళ్లకు! అన్నాడు సాయి. సాయిబాబా నారాయణుడని, ఆయన పాదముల చెంత గంగ ప్రవహిస్తుందని దాసగణుకు తెలుసు. అయితే గంగా స్నానంవల్ల కలిగే అనుభూతి కావాలనుకున్నాడు దాసగణు. అతని మనస్తత్వం ఎరిగిన సాయి తన పాదాల చెంతకు రమ్మని పిలిచి చేయి పట్టమన్నారు. సాయిబాబా రెండు పాదాల నుండి సన్నటి ధార దాసగణు చేతిలోనికి ప్రవహించింది. చేతులు నిండాయి. మనసు ఉప్పొంగింది. 'గంగా యమున సాయి గోళ్లనుండి పొగె

పొగె దాసగణుని పెదవి నుండి రాగ తాళ యుక్త రమనీయ గీతమై పొంగిపొరల భక్తి అంటారు శ్రీ పోరూరి వెంకట నారాయణగారు నీ పదము దాకి గంగ పునీతమయ్యే నీ పదాబ్జమె ముక్తికి నిలయమయ్యే అని వ్రాశారు శ్రీమతి స్వర్ణ లక్ష్మీకాంతమ్మగారు శ్రీ సాయిబాబా పవిత్ర చరణాలను వదిలి గంగ లేదా గోదావరి యాత్ర చేయనవసం లేదు. భక్తి భావంతో మహనీయుల స్తోత్రం, సాయి మధుర చరిత్రను వింటే చాలును అంటారు హేమాడ్‌పంత్ గారు. శ్రీవిస్సాప్రగడ సోమరాజు గారు ఆ స్తోత్రమే కాదు, ఆ దృశ్యం కూడా ఫలదమే అంటారు. ఇలా చేసిన పాపము గంగలో కలప దలచిన జనులు నీ దరినే బోటన వ్రేలిలో పావన గంగను కని తరియించే ఆ దృశ్యం తలచిన కొలది చమురును దేహం సర్వం సాయి నీ శక్తి జయ జయహే సకలాగమ సన్నుత సద్గురునాథా సాయీశా! సాయి కరుణను దోచుకున్నది దాసగణు మాత్రమేనా? నీ లీలలు పాడినందుకు దాసగణుకేమిచ్చినావో మాకు కూడ అట్టి ఫలితము నీయవయ్యా సాయిదేవా! అంటారు మోపర్తి గోపాలరావు గారు. ఎందుకంటే అందరూ దాసగణులగా ఆడి పాడ లేరు కదా స్మరణకు మహా శివరాత్రియే కానక్కరలేదు. ప్రతి క్షణము పవిత్రమే సాయి చరణస్మరణ.

**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం

# ఐసిసి ర్యాంకింగ్స్‌లో జడేజా టాప్

## టెస్టు ర్యాంకిగ్స్‌లో భారత్ క్రికెటర్లదే హవా




**ముంబయి:** ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు దుమ్మురేపారు. ఆస్ట్రేలియాతోప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో సత్తా చాటుతున్న రవీంద్రజడేజా రవిచంద్రన్ అశ్విన్ ఐసిసి ర్యాంకింగ్స్‌లో పైపైకి పాకారు. అంతర్జాతీయ క్రికెట్‌మండలి బుధవారం విడుదలచేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 460 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. అశ్విన్ 376 పాయింట్లతో రెండోస్థానంలో నిలిచాడు. మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్‌కూడా 283 పాయింట్లతోఐదోస్థానంలో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ మార్కస్ లబుషేన్ 912 పాయింట్లతో టాప్‌లో ఉంటే ఆతని తర్వాత స్టీవ్‌స్మిత్ 875 పాయింట్లతో సెకండ్‌ప్లేస్‌లో ఉన్నాడు. యాక్సిడెంట్ కారణంగా కొన్నిరోజులుగా భారత జట్టుకి దూరంగా ఉంటున్న రిషబ్‌పంత్ 781 పాయింట్లతో ఆరోస్థానంలో ఉఆన్నడు. అలాగే కెప్టెన్ రోహిత్‌శర్మ ఇటీవల నాగ్‌పూర్‌టెస్టులో శతకం సాధించడంద్వారా 777 పాయింట్లతో ఏడోస్థానంలో నిలిచాడు. ఇక విరాట్‌కోహ్లీ 665 పాయింట్లతో 16వ స్థానంలో ఉన్నాడు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఫాస్ట్‌బౌలర్ జేమ్స్ ఆండర్సన్ 866 పాయింట్లతో టాప్‌లో నిలవగా 864 పాయింట్లతోఅశ్విన్‌రెండోస్థానానికి ఎగబాకాడు. దాంతో పాట్ కమిన్స్ 858 పాయింట్లతోమూడోస్థానంలోకి వచ్చాడు. గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరంగా ఉన్న జస్‌ప్రీత్‌బుమ్రా 795 పాయింట్లతో ఐదోస్థానంలో నిలిచాడు. అలాగే జడేజా కూడా తొమ్మిదోస్థానంలో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియాతో ఢిల్లీ వేదికగా గత ఆదివారంముగిసిన రెండో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లోకలిపి పది వికెట్లు తీసిన జడేజా 2019 తర్వాత తొలిసారి బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్10లో చోటుదక్కించుకున్నాడు. భారత్ ఆస్ట్రేలియా మధ్య ఇండోర్ వేదికగా మార్చి ఒకటినుంచి మూడో టెస్టుప్రారంభం కానుంది. ఈమ్యాచ్‌లో అశ్విన్ సత్తాచాటితే ఆతను బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్‌లోకి దూసుకెళ్లే అవకావం ఉంది. జేమ్స్ ఆండర్సన్ అశ్విన్‌మధ్య పాయింట్ల వ్యత్సాయం కేవలం రెండే.

# సెమీస్‌కు చేరిన భారత ఉమన్ టి20 టీమ్!



**జోహాన్స్‌బర్గ్:** ఎనిమిదవ మహిళల టీ20 ప్రపంచకప్ చివరదశకు చేరింది. గ్రూప్‌వన్‌నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, గ్రూప్2నుంచి ఇంగ్లండ్ భారత్ జట్లు సెమీఫైనల్‌కు చేరాయి. ఈనెల 23న జరిగే తొలతిసెమీఫైనల్‌లో గ్రూప్వన్ టాపర్ ఆస్ట్రేలియా, గ్రూప్2లో రెండోస్థానంలో నిలిచిన టీమిండియాతో తలపడనుండగా ఫిబ్రవరి 24న జరిగే రెండో సెమీస్‌లోగ్రూప్2 టాపర్ ఇంగ్లండ్ గ్రూప్వన్‌లో రెండోస్థానంలో నిలిచిన దక్షిణాఫ్రికాను ఢీకొట్టనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో వజిఏతలు ఫిబ్రవరి 26న కేప్‌టౌన్‌లో జరిగే టైటిల్‌పోరులో అమీతుమీ తేల్చుకుంటారు. ఇదిలా ఉంటే ప్రస్తుత ప్రపంచకప్‌లో హాట్‌ఫేవరేట్లలో ఒకటైన టీమిండియా టోర్నీలో ఇప్పటివరకూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క ఓటమిని మూటగట్టుకుంది. ఫిబ్రవరి 18న ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో టీమిండియా 11పరుగుల తేడాతో ఓటమి పాలయింది. టోర్నీలో ఆడిన తొలిమ్యాచ్‌లో పాక్‌ను ఏడు వికెట్ల తేడాతో మట్టికరిపించిన భారత అమ్మాయిలు తర్వాత విండీస్ ఐర్లాండ్ జట్లను ఓడించాడు. మిగిలిన జట్ల విషయానికొస్తే సెమీస్‌లో భారత ప్రత్యర్థి ఆసీస్ టోర్నీలో ఇప్పటివరకూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో విజయం సాధించగా గ్రూపన2 టాపర్ ఇంగ్లండ్‌కూడా నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచి అజేయ విజేతగా నిలుస్తోంది.

దక్షిణాఫ్రికా పరంగాచూస్తే సఫారీ టీమ్ టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో రెండు విజయాలుసాధించి రెండు అపజయాలు నమోదుచేసింది. మహిళల టి20 ప్రపంచకప్‌చరిత్రనుపరిశీలిస్తే మెగా టోర్నీలో ప్రస్తుతం ఎనిమిదవ ఎడిషన్‌కొనసాగుతోంది. 2009లో జరిగిన తొలిఎడిషన్‌లో ఇంగ్లండ్ విజేతగా నిలిచింది. 2010, 2012, 2014, ఎడిషన్లలో ఆసీస్‌విజేతగానిలిచి హ్యాట్రిక్ సాధించింది. మధ్యలో 2016లో వెస్టిండీస్ జగజ్జేతగా నిలిచింది. తర్వాత 2018, 2020 ఎడిషన్లలో ఆసీస్ వరుసగా రెండుసార్లు ఛాంపియన్లగఆ నిలిచింది. ఈ వరల్డ్‌కప్‌లో విజయం సాధిస్తే ఆసీస్ డబుల్ హ్యాట్రిక్ నమోదుచేస్తుంది. 2020ఎడిషన్‌లో భారత్‌ఫైనల్‌కు చేరి ఆసీస్‌చేతిలో ఓటమి పాలయింది.



# పట్టాలెక్కుతున్న గంగూలీ బయోపిక్

**న్యూఢిల్లీ:** క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్న టీమిండియా మాజీకెప్టెన్, బిసిసి మాజీ చీఫ్ సౌరబ్‌గంగూలీ బయోపిక్ తెరకెక్కుతోంది. బయోపిక్‌లో దాదాపాత్రలో బాలివుడ్ స్టార్ చాక్లెట్ బాయ్ రణ్‌బీర్‌కపూర్ నటించనున్నట్లు తెలుస్తోంది. గంగూలీకి అత్యంత సన్నిహితుడు ఒక వ్యక్తి ఈ సమాచారం రివీల్‌చేసినట్లుక్రికెట్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. గతంలోనూ చాలా సందర్భాల్లో ఈప్రచారం జరిగినప్పటికీ గంగూలీ, రణ్‌బీర్‌లకు సంబంధించి ఎవ్వరూ నోరుమెదపలేదు. తాజాగా గంగూలీకి అతిదగ్గరగా ఉండే ఓ వ్యక్తి ఈ సమాచారం ధృవీకరించాడు. దాదా బయోపిక్‌కు సంబంధించి గతంలో ఇరువర్గాలు చాలాసార్లు సిట్టింగ్ వేసినా రణ్‌బీర్ డేట్స్‌కుదరక ఒప్పందం జరగలేదు. ప్రస్తుతం రణ్‌బీర్ డేట్స్ కుదరడంతో డీల్ ఓకే అయిందని, గంగూలీ గురించి లోతైన సమాచారం తెలిపేందుకు మరో ముఖ్యమైన వ్యక్తితో కలిసి రణ్‌బీర్‌త్వరలోనే కోల్‌కత్తాకువెళతాడని ఆయన మీడియాకు తెలిపాడు. దర్శకుడు ఎవరన్న అంశాన్ని నిరాకరించాడు. కోల్‌కత్తాపర్యటనలో రణ్‌బీర్, ఈడెన్ గార్డెన్స్‌మైదానం, క్యాబ్ ఆఫీస్‌తోపాటు గంగూలీ ఇంటిని కూడా సందర్శించనున్నట్లు సమాచారం. రణ్‌బీర్ మాత్రం తూఝూటీ మైమక్కర్ అనే చిత్రం విడుదలకోసం ఎదురుచూస్తున్నాడు. తన బయోపిక్‌లో నటించేందుకు హృతిక్‌రోషన్; సిద్ధార్థ్ మల్హోత్రాలను గంగూలీ గతంలో సంప్రదించినట్లు టాక్‌నడిచింది.

# సిఎస్కేకు బెన్‌స్టోక్స్ షాక్



**చెన్నై:** ఐపిఎల్ 2023లో చెన్నై సూపర్‌కింగ్స్‌కి ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ షాకిచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మార్చి 31నుంచి భారత్ వేదికగా ఐపిఎల్ 2023 మ్యాచ్‌లు ప్రారంబం అవుతుండ గా సిఎస్‌కె సూపర్‌కింగ్స్ టీమ్ టోర్నీ తొలిమ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా ఢీ కొడుతోంది.ఐపిఎల్ 2022లో కనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా చేరలేకపోయిన చెన్నై టీమ్ ఈ ఏడాది పట్టుదలతో బరిలోకి దిగబోతోంది. ఈమేరకు ఐపిఎల్ 2023 ఆటగాళ్ల వేలంలో సీనియర్లతోపాటు కుర్ర హిట్టర్లని కూడా టీమ్‌లోకి తీసుకుంది. ఐపిఎల్ 2023 వేలంలో రెండు కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన బెన్‌స్టోక్స్ మిగిలిన ఫ్రాంచైజీలతోపోటీపడి మరీ 16.25 కోట్లకి చెన్నై సూపర్‌కింగ్స్ ఫ్రాంచైజీ కొనుగోలుచేసింది. చేతివేలి గాయం కారణంగా ఐపిఎల్ 2022 మొత్తానికి దూరంగా ఉండిపోయిన బెన్‌స్టోక్స్ చివరిగా ఐపిఎల్ 2021 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున మ్యాచ్‌లు ఆడాడు. ఆ టోర్నీలోకూడా గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే జట్టునుంచి తప్పుకున్నాడు. అయినప్పటికీ బెన్‌స్టోక్స్ బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ సామర్థ్యాన్ని నమ్మిన చెన్నై సూపర్‌కింగ్స్‌వేలంలో పెద్ద మొత్తం ఆతనికోసం వెచ్చింది. ఇప్పటివరకూ 43 ఐపిఎల్ మ్యాచ్‌లాడిన బెన్‌స్టోక్స్ 902 పరుగులుచేసాడు. అలాగే 28 వికెట్లు తీసాడు. ఫీల్డింగ్‌లోనూ బెన్‌స్టోక్స్ మైదానంలో బెస్ట్ ఇస్తుంటాడు. ఓవరాల్‌గా టి20 కెరీర్‌లో 157 మ్యాచ్‌లాడిన స్టోక్స్ 3008 పరుగులు, 93 వికెట్లు తీసాడు. దాంతో బెన్‌స్టోక్స్ చేరికతో చెన్నై సూపర్‌ఇంగ్స్ టీమ్ మరింత సతమతూకంగా కనిపిస్తోంది. కానీ బెన్‌స్టోక్స్ మాత్రం ఐపిఎల్ 2023 సీజన్‌చివరి మ్యాచ్‌లను ఆడలేనంటూ కొత్తగా బాంబు పేల్చాడు. దానికి కారణం యాసెస్ సిరీస్ అని ఈ ఆల్‌రౌండర్ చెపుతున్నాడు. ఐపిఎల్‌షెడ్యూలు ఇప్పటికే బిసిసిఐ విడుదలచేసింది. మే 28 వరకూ మ్యాచ్‌లు జరుగుతాయి. ఫైనల్‌ముగిసిన నాలుగురోజులకే లార్డ్స్‌వేదికగా ఐర్లాండ్‌తో ఇంగ్లండ్ టీమ్ టెస్టుమ్యాచ్‌ని ఆడనుంది. ఈ మ్యాచ్‌లో ఆడటం ద్వారా ఇంగ్లండ్ ఆస్ట్రేలియా మధ్య జూన్ 16నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్ఠాత్మక యాషెస్ టెస్టుసిరీస్‌కి ప్రిపేర్‌కావాలని బెన్‌స్టోక్స్ ఆశిస్తున్నాడు. దాంతో ఐపిఎల్ 2023 సీజన్ లాస్ట్ మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు బెన్‌స్టోక్స్ వెల్లడించాడు. వాస్తవానికి యాషెస్ సిరీస్‌లో ఆడే చాలామంది ఇంగ్లండ్‌ప్లేయర్లు ఐపిఎల్ 2023లో ఆడుతున్నారు. అందులో జోఫ్రా ఆర్చర్, మార్క్‌వుడ్, హారిబ్రూక్, జానీ బెయిర్‌స్టో, జోరూట్ తదితరలున్నారు. బెన్‌స్టోక్స్‌ప్రతిపాదనకు చెన్నై సూపర్‌కింగ్ అంగీకరిస్తుందోలేదో చూడాలి.

## ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు టైటిల్ స్పాన్సర్ 'టాటాగ్రూప్'!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ వుమన్‌ప్రీమియర్‌లీగ్‌కు కూడా టాటాగ్రూప్ టైటిల్‌స్పాన్సర్ హక్కుల్ని సాధించింది. ఐపిఎల్‌కు కూడా టైటిల్ స్పాన్సర్‌గా ఉంటున్న టాటాగ్రూపన తాజాగా వుమన్‌ప్రీమియర్ లీగ్‌కు కూడా టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. బిసిసిఐ టాటా గ్రూప్‌మధ్య ఒప్పందంజరిగినట్లు తెలిసింది. ఈ స్పాన్సర్ హక్కుల విలువమాత్రం ఇంకా వెలుగులోకిరాలేదు. మార్చి 4 నుంచి మార్చి 26వరకూ డబ్ల్యుపిఎల్ 2023సీజన్ మ్యాచ్‌లు జరగనున్నాయి. టోర్నీలో మొత్తం ఐదు జట్లు పోటీ పడుతుండగా ఈమ్యాచ్‌లని వయాకామ్ 18 ప్రసారంచేస్తోంది. ఈమేరకు ఇప్పటికే బిసిసిఐ ఆ హక్కుల్ని అమ్మేసింది. టోర్నీలో పోటీపడే ఐదు ఫ్రాంచైజీలను టాప్ బిజినెసన హౌస్‌కి అమ్మడంద్వారా బిసిసిఐ ఇప్పటికే 4670 కోట్లను ఆర్జించిన సంగతి తెలిసిందే. ఇటీవలే డబ్ల్యుపిఎల్ వేలంకూడా ముగిసింది.

# వైస్‌కెప్టెన్సీ రేసులో ముగ్గురు క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ 2023లో ఆసీస్‌ను ఇండియా వెనక్కినెట్టింది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో 2:0తో ఆధిక్యంలో ఉన్న జట్టులో వైస్‌కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్ ఆటతీరు తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. అశ్విన్ ఝడేజా షమీలు ఆకట్టుకున్నారు. సిరాజ్ తన ఛాన్స్ పూర్తిగా వినియోగించుకోలేదు. బ్యాటింగ్‌లో రాహుల్ ఫాం ఇపుడు పూర్తి కలవరానికి గురిచేస్తోంది. మొదటిరెండు మ్యాచ్‌లకు వైస్‌కెప్టెన్‌గా బిసిసిఐ ప్రకటించింది. ఆ తర్వాతమూడు నాలుగు టెస్టులు ఆడుతున్న టీమ్‌నుప్రకటించినపుడు రాహుల్‌ను వైస్‌గా పేర్కొనలేదు. ఆతనికి జట్టులోస్థానం ఇచ్చింది. సెలక్టర్లు ఇపుడు టెస్ట్‌క్రికెట్‌టీమ్‌కు కొత్త వైస్‌కోసం కసరత్తులుచేస్తున్నారు. ఇక హార్ధిక్‌పాండ్యా చాలాకాలంగా టెస్ట్‌జట్టులో ప్లేస్‌లేదు. కాబట్టి ఆతనికి ఇచ్చే ఛాజన్స్‌లేదు. మాజీ వైస్ అజింక్య రహానే ఫామ్‌లేమితో ఇబ్బందులు పడుతున్నాడు. రిషబ్‌పంత్ బెస్ట్ ఆప్షన్ అయినా ఆతడు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఇక ఛతేశ్వర్‌పుజారా పేరు వినిపిస్తోంది. టెస్ట్‌ల్లో మంచి అనుభవం ఉంది. క్రీజులో ప్రశాంతంగా కనిపిస్తాడు. గత ఏడాది బంగ్లాలోజరిగిన ఐసిసి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌సిరీస్‌కి వైస్‌గా ప్రకటించింది కూడా. దేశవాళీ క్రికెట్‌లో సౌరాష్ట్ర కెప్టెన్‌గా ఉన్న జయదేవ్ ఉనద్కత్ మంచి ఫామ్ చూపించాడు.అయితే టీమ్‌లో ప్లేస్‌రావాలి. రవిచంద్రన్ అశ్విన్ అత్యంత తెలివైనవాడు, వ్యూహారచనలో దిట్టగా పేరుంది. ఇక జస్‌ప్రీత్‌బుమ్రా కూడా మ్యాచ్‌విన్నర్లలో ఒకడు. 2021/22లో ఆడే టెస్ట్‌సిరీస్‌లో మంచి ప్రదర్శనచేసాడు. ఐదో టెస్ట్‌మ్యాచ్‌కు బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించాడు. బిసిసిఐ ఆతడిని దక్షిణాఫ్రికాతోజరిగిన సిరీస్‌కు వైస్‌గా పేరొనంకది. బుమ్రా లీడర్‌షిప్ లక్షణాలు కొత్తగా సెలక్టర్లు గుర్తించారు. వైస్‌గా ఆతని పేరుకూడా పరిశీలనచేసే అవకాశం ఉంది.

# వాణిజ్యం

# 3.50 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లలో బుధవారం భారీ నష్టాలు కనిపించాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు అదే ధోరణిని కొనసాగించడంతో ఇన్వెస్టర్లు లక్షల కోట్ల పెట్టుబడుల విలువను కోల్పోయారు. మార్కెట్లు పూర్తిగా బేర్ల చేతిలోకి జారుకున్నాయి. స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 927 పాయింట్లు క్షీణించింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 272 పాయింట్ల మేర నష్టపోయింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు 677 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ 345 పాయింట్ల మేర పతనమైంది. గత నాలుగు ట్రేడింగ్ సెషన్‌లో దేశీయ స్టాక్‌మార్కెట్ల సంపద దాదాపు రూ.7 లక్షల కోట్లు ఆవిరైంది. అయితే బుధవారం ఒక్కరోజు రూ.3.50 లక్షల కోట్లను ఇన్వెస్టర్లు కోల్పోయారు. మారకంలో రూపాయి విలువ రూ.82.85 వద్ద నిలిచింది. ఒక్క ఐటిసి 0.41 శాతం మాత్రమే లాభపడింది. బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,



విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టపోయాయి. అమెరికా మార్కెట్లు 2023లో అతిపెద్ద ఒక రోజు నష్టాలను మంగళవారం నమోదు చేశాయి. ఫిబ్రవరిలో వ్యాపార కార్యకలాపాలు ఎనిమిది నెలల గరిష్టస్థాయికి చేరాయన్న గణాంకాల నేపథ్యంలో అక్కడి మార్కెట్లు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. అదేవిధంగా ఆసియా-పసిఫిక్, ఐరోపా మార్కెట్లు కూడా అదే బాటలో పయనించాయి. సెన్సెక్స్ ఓ దశలో 950 పాయింట్లకుపైగా నష్టపోయింది. బజాజ్ జంట షేర్లు, రిలయన్స్, ఎస్‌బిఐ, టాటా మోటార్స్, విప్రో, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, హెచ్‌యుఎల్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లు దాదాపు 2శాతం మేర నష్టపోవడం సూచీలను కిందకు లాగాయి.

## టాప్ కంపెనీల జాబితా నుంచి అదానీ స్టాక్స్ ఔట్..

**ముంబై, ఫిబ్రవరి 22:** అంచెలంచెలుగా ఎదిగిన అదానీ గ్రూప్ ఒక్క నివేదికతో అగాధంలోకి జారుకుంటోంది. అదానీ సామ్రాజ్యం ఎదగడానికి యేళ్ల సమయం పట్టినప్పటికీ, కుప్పకూలటానికి మాత్రం రోజుల సమయం మాత్రమే పట్టిందని చెప్పుకోవాలి. తాజాగా పతనం విషయంలో అదానీ గ్రూప్ కంపెనీలు మరో చెత్త రికార్డును సృష్టించాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారు. తాజాగా అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్ షేర్లు అత్యంత విలువైన జాబితా నుంచి నిష్క్రమించాయి. దీంతో అదానీ గ్రూప్ మొత్తం మార్కెట్ క్యాప్ హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు మార్కెట్




విలువ కంటే తక్కువగా పడిపోయింది. దాదాపు 10 కంపెనీలు కలిగి ఉన్న గౌతమ్ అదానీ మార్కెట్ విలువ ఏకంగా ఒక్క బ్యాంకు కంటే తక్కువ స్థాయికి చేరుకుంది. 96,657 కోట్ల మార్కెట్ విలువతో అదానీ టోటల్ గ్యాస్ 49వ స్థానంలో నిలిచింది. అదానీ ట్రాన్స్ మిషన్ రూ.92,613.78 కోట్ల విలువతో 53వ స్థానానికి, అదానీ గ్రీన్ రూ.89,917.60 కోట్ల విలువతో 54వ స్థానంలో నిలిచింది రూ.1,78,798 కోట్ల మార్కెట్ విలువతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ బిఎస్ఇలో 27వ అత్యంత విలువైన స్టాక్‌గా నిలిచింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ రూ.1,26,001కోట్లతో 37వ స్థానంలో ఉంది. దీంతో మొత్తంగా అదానీ కంపెనీల పతనం వల్ల దాదాపు 62 శాతం మార్కెట్ విలువను కోల్పోయాయి. అదానీ కంపెనీల విషయంలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి అసలు ఏం జరుగుతుందనే వాస్తవాలను దేశ ప్రజల ముందు ఉంచాలని రాజకీయ ఒత్తిళ్లు బిజెపి ప్రభుత్వంపై పెరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలో స్పీడ్ పెంచిన మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి తాజాగా అదానీ కంపెనీల రుణాలు, సెక్యూరిటీల రేటింగ్ వివరాలు అందించాలని కోరింది.

## కార్మిక శాఖకు విప్రో వ్యవహారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రముఖ ఐటి సంస్థ విప్రో ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ఐటి ఉద్యోగుల సంఘం మండిపడింది. ఒక ప్రోగ్రామ్ కింద ఆన్‌బోర్డింగ్ కోసం ఎదురు చూస్తున్న ఫ్రెషర్స్‌కు జీతాల ఆఫర్‌లను దాదాపు 50శాతం తగ్గించే విప్రో చర్య అన్యాయం, అంగీకార యోగ్యం కాదని ఐటి ఉద్యోగ సంఘం నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనెట్ పేర్కొంది. కంపెనీ తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేసింది. అంతేకాకుండా ఈ మేరకు విప్రోపై కార్మిక మంత్రిత్వ శాఖకు బుధవారం ఫిర్యాదు చేసింది. విప్రో ఫ్రెషర్ల జీతాన్ని అనైతికంగా తగ్గిస్తోంది. ఇది ఆఫర్ లెటర్ నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘన అని ఫిర్యాదు చేసింది. దీన్ని ఆమోదిస్తే ఇతర కంపెనీలు కూడా దీనిని అనుసరిస్తాయనే ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ఉద్యోగుల దోపిడీకి ఉద్యోగభద్రత లోపానికి దారి తీస్తుందని నైట్స్ ఫిర్యాదులో పేర్కొంది. కాగా విప్రో రూ.6.5 లక్షల ఆఫర్‌తో ఫ్రెషర్లను ఉద్యోగాల్లోకి తీసుకుంది. అయితే ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, కాస్ట్ కటింగ్ లాంటి సాకులతో వార్షిక వేతనం సగానికి కోత విధించేందుకు నిర్ణయించింది. 3.5లక్షలకు పనిచేస్తారా అని ఇ-మెయిల్ ద్వారా వారిని కోరడం వివాదానికి దారి తీసింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తమ వ్యాపార అవసరాలకు తగినట్లుగా నియామకాల్లో సర్దుబాట్లు చేసుకుంటున్నట్లు ఆ మెయిల్‌లో విప్రోపేర్కొంది. ఈ ఆఫర్‌కు అంగీకరించి వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించింది. అయితే దీనిపై ఐటి రంగ ఉద్యోగుల సంఘం నైట్స్ స్పందించింది. ఇది అన్యాయమని, ఆమోదించదగ్గ చర్య కాదంటూ తప్పుబట్టింది. ఆన్‌బోర్డ్ కోసం వేచి ఉన్న ఫ్రెషర్లకున్యాయం చేయాలని డిమాండ్ చేసింది. తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని, పరస్పర ప్రయోజనకరమైన పరిష్కారానికి యూనియన్‌తో అర్థవంతమైన చర్చలు జరపాలని డిమాండ్ చేసింది.

## రెండు వేల మంది మెకిన్సీ ఉద్యోగులకు షాక్




**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** కంపెనీలకు ఉద్యోగుల తొలగింపు ప్రణాళికను అందించే ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ మెకిన్సీ అండ్ కంపెనీ కూడా స్వయంగా తమ సిబ్బందిని తగ్గించుకునే యోచనలో ఉంది. దాదాపు 2వేల మందిని తొలగించేందుకు ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. తమ క్లయింట్లతో నేరుగా సంబంధం ఉందని సహాయక సిబ్బందిని తొలగించే యోచరలో మెకిన్సీ ఉందని ఈ వ్యవహారంతో సంబం ధం ఉన్న ఉన్నతోద్యోగులు తెలిపారు. గత దశాబ్దకాలంలో కంపెనీలో ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆర్థికంగా అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో సిబ్బందిని పునర్‌వ్యవస్థీకరించాలని యోచిస్తోంది. వచ్చే 2-3 వారాల్లో తొలగింపుల ప్రణాళికను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. 2012లో మెకిన్సీలో 17వేల మంది ఉద్యోగులు ఉండే వారు. ఐదేళ్ల క్రితం నాటికి ఆ సంఖ్య 28వేలకు చేరింది. ఇప్పుడు అది 45వేలుగా ఉన్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే క్లయింట్లతో నేరుగా పనిచేసే నిపుణుల నియామక ప్రక్రియ మాత్రం ఆగబోదని కంపెనీలోని ఓ ఉన్నతోద్యోగి తెలిపారు. 2021లో కంపెనీ ఆదాయం 15 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2022 ఫలితాలు ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఫైనాన్స్ నుంచి టెక్నాలజీ, రిటైల్ వరకు అన్ని రంగాల్లోని కంపెనీలు ఉద్యోగుల సంఖ్యను క్రమంగా తగ్గించుకుంటున్నాయి. ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో వ్యయ నియంత్రణలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నాయి. అయితే టెక్ రంగంలో తొలగింపులు అత్యధికంగా ఉన్నాయి.

## హాట్‌కేక్‌ల్లా లాంబోర్గిని కార్ల సేల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఇటాలియన్ సూపర్ కార్-మేకర్ లాంబోర్గిని ఇండియాలో రికార్డు సేల్స్ నమోదు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఖరీదైన కార్లను విక్రయిస్తున్న సంస్థ అద్భుతమైన వృద్ధిని సాధించింది. ఇండియాలో తమ టార్గెట్ రీచ్ అయిందని కంపెనీ ప్రకటించింది. 2023లో భారతదేశంలో 100 కార్లను విక్రయించాలనేది అసలు ప్లాన్. అయితే ఇంకా ఫిబ్రవరి కూడా పూర్తికాకుండానే వీటిలో 90 కార్లను ఇప్పటికే ఆర్డర్స్‌ను అల్ట్రాహై నెట్ వర్త వ్యక్తులు హాట్‌కేకులా కొనుగోలు చేస్తున్నారని లాంబోర్గిని ఆసియా-పసిఫిక్ డైరెక్టర్ ఫ్రాన్సిస్కో స్కార్డోని తెలిపారు. లాంబోర్గిని ఉరుస్ లగ్జరీ ఎస్‌యువి, అవెంటడోర్, హురాకాన్ వంటి లగ్జరీ కార్లను ఇండియాలో విక్రయిస్తోంది. భారతదేశంలో దాని అన్ని కార్ల ధరలు రూ.4 కోట్లకు పైమాటే. అయినప్పటికీ, సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు ఈ కార్లను ఎగరేసుకుపోవడం విశేషం. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న లాంబోర్గిని మార్కెట్‌లలో ఇండియా ఒకటి. వార్షిక ప్రాతిపదికన 30శాతం అమ్మకాలను సాధిస్తోంది. 2022లో దేశంలో 90 కార్లు విక్రయించగా, చైనాలో 1000 కార్లను విక్రయించింది. మహమ్మారి కరోనా తర్వాత డిమాండ్ లాంబోర్గిని ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగింది. గ్లోబల్ ట్రెండ్‌ల గురించి మాట్లాడుతూ 2023 యేడాదికి సంబంధించిన ఆర్డర్లు ముగిసాయి. 2024 ఆర్డర్లను తీసుకుంటున్నాం. రోజువారీ ఆర్డర్‌బుక్ ఇంత ఎక్కువగా ఉండడం ఆశ్చర్యంగా ఉందని స్కార్డోని సంతోషం వ్యక్తం చేశారు.

## అదానీ రుణాలపై సెబి కన్ను

### ఒక్కరోజే ఇన్వెస్టర్లకు మరో 51వేల కోట్ల షాక్


**ముంబై, ఫిబ్రవరి 22:** సెబి అదానీ సంస్థల రుణాల రేటింగ్‌లపై సమాచారాన్ని కోరిందన్న ఎకనామిక్ టైమ్స్ నివేదించిన నేపథ్యంలో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతింది. తీవ్ర అమ్మకాల్లో ఇన్వెస్టర్లు సంపద ఏకంగా రూ.51వేల కోట్లు నష్టపోయారు. బుధవారం నాటి నష్టాలమార్కెట్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు 9.55శాతం క్షీణించగా, అదానీపోర్ట్స్ షేరు 4.66 శాతం కుప్పకూలాయి. దాని గ్రీన్, అదానీ పవర్, అదానీ ట్రాన్స్‌మిషన్ వంటి షేర్లు ఒక్కొక్కటి 5శాతం పడిపోయాయి. రెండువారాల్లో అత్యంత దారుణ పతనాన్ని బుధవారం చవిచూశాయి. అదానీ గ్రూప్ సంస్థలు మ్యూచువల్ ఫండ్స్‌కు ముందస్తు చెల్లింపులు చేస్తున్నప్పటికీ స్టాక్ పతనం కొనసాగుతోంది. గత రెండు రోజు



లుగా కమర్షియల్ పేపర్‌లకు సంబంధించిన ఫిబ్రవరి బకాయిల కోసం ఎస్‌బిఐఎంఎఫ్, హెచ్‌డిఎఫ్‌సి ఎంఎఫ్ అండ్ ఎబిఎస్‌ఎల్ ఎంఎఫ్‌లకు ముందస్తు చెల్లింపులు జరిగాయి. ఇది మార్చి బకాయిలకు ముందస్తు చెల్లింపును కూడా ప్రకటించింది. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ బాండ్ హోల్డర్‌లకు కొన్ని వారాల్లో రుణ రీఫైనాన్సింగ్ ప్లాన్‌లను ప్రకటిస్తామని అదానీ ప్రకటించింది. పలు అదానీ కంపెనీల స్టాక్ ధరలు భారీగా పతనం కావడం వల్ల లిక్విడిటీ పొజిషన్లు, రుణాలు తీసుకున్న కంపెనీల రుణ చెల్లింపు సామర్థ్యంపై ఏమైనా ప్రభావం ఉంటుందా లేదా అని నిర్ధారించడానికి సెబి ప్రయత్నిస్తోంది.

## ఏసీ కంపెనీలకు సమ్మర్ బూస్ట్

**ముంబై, ఫిబ్రవరి 22:** రూమ్ ఎయిర్ కండీషనర్ల మార్కెట్ వేడెక్కింది. వేసవి ముందే రావడం ఇందుకు కారణం. భానుడి ప్రతాపంతో కస్టమర్లు ఏసీలు, రిఫ్రిజిరేటర్ల కోసం ఎలక్ట్రానిక్స్ షాపులకు క్యూ కడుతున్నారు. ఒకప్పుడు లగ్జరీగా భావించిన ఈ ఉపకరణాలు ఇప్పుడు తప్పనిసరి జాబితాలోకి వచ్చి చేరాయని కంపెనీలు అంటున్నాయి. అధిక ఉష్ణోగ్రత కారణంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏసీలు, రిఫ్రిజిరేటర్ల విపణి కొత్త రికార్డులు నమోదు చేయడం ఖాయమని తయారీ సంస్థలు ధీమాగా ఉన్నాయి. దేశంలో రూమ్ ఎసి మార్కెట్ విస్తృత 5-7 శాతం మాత్రమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 80లక్షల యూనిట్లు అమ్ముడవుతాయన్న అంచనాలు ఉన్నాయి. 2023 -24లో పరిశ్రమ ఏకంగా ఒక కోటి యూనిట్ల మార్కును చేరుకుంటుందని బ్లూ స్టార్ చెబుతోంది. ఇదే జరిగితే భారత రూమ్ ఏసీ మార్కెట్ ఆల్‌టైమ్ హై రికార్డులు నమోదు చేసినట్లు అవుతుంది. 2029 నాటికి పరిశ్రమ 4 కోట్ల యూనిట్ల ను తాకుతుందని డైకిన్ వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే కంపెనీలు ఈ సీజన్‌లో విక్రేతల వద్ద 25శాతం అధికంగా సరుకు నిల్వ చేశాయి. అంతేకాకుండా తయారీ సామర్థ్యమూ అమ్మకాల తగ్గట్టుగా పెంచుకున్నాయి. భారీగా డిమాండ్ ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో ప్రకటనల బడ్జెట్లనూ అధికం చేశాయని తెలి పారు. కంపెనీలు ఈ సీజన్‌లో భారీ అంచనాలతో రెడీ అవుతున్నాయి. 2023 శ్రేణి మోడళ్లతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి కసరత్తు చేస్తున్నాయి. బ్లూ స్టార్ ఏకంగా 75 మోడళ్లను రంగంలోకి దింపింది. రూమ్ ఏసీ రంగంలో విలువ పరంగా కంపెనీకి ప్రస్తుతం 13.5 శాతం వాటా ఉంది. 2025 మార్చి నాటికి దీనిని 15 శాతానికి చేర్చాలని లక్ష్యంగా చేసుకుంది. శామ్‌సంగ్ ఈ సీజన్ కోసం విండ్ ఫ్రీ సిరీస్‌తో పాటు మరో 38 మోడళ్లను ప్రవేశపెట్టింది. ఈ యేడాది వేసవి తీవ్రంగా, మరింత ఎక్కువ కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఏసీ మార్కెట్ బలమైన డిమాండ్‌తో 30శాతం వృద్ధి చెందవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.